Published from Vijayawada PRGI NO:APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




విజయవాడ Vijayawada | సంపుటి:14 | సంచిక:210 | సోమవారం | డిసెంబరు 22, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :12 | వెల: 3 రూ

Vol.No.14 | Issue No.210 | Monday | 22, December 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages:12 | Rs 3\-

published from Vijayawada, Ananthapuramu, Eluru, Kadapa, Kakinada, Tirupathi Circulated at AndhraPradesh & Telangana

# ఎంజీఎన్ఆర్ఈజీఏ శకం సమాప్తం..

# 'వీబీ-జీ ర్యామ్ జీ'కి రాష్ట్రపతి ఆమోదముద్ర



**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) బిల్లు-2025'కు రాష్ట్రపతి ఆమోదం**

న్యూఢిల్లీ:దేశ గ్రామీణ ఉపాధి వ్యవస్థలో కీలక మార్పు చోటుచేసుకుంది. రెండు దశాబ్దాలుగా అమల్లో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (MGNREGA) స్థానంలో తీసుకొచ్చిన 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) బిల్లు-2025'కు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆదివారం ఆమోదముద్ర వేశారు. 'వీబీ-జీ ర్యామ్ జీ'గా పిలిచే ఈ బిల్లు, రాష్ట్రపతి ఆమోదంతో చట్టంగా మారింది. ఈ విషయాన్ని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అధికారికంగా ప్రకటించింది.

మిగతా 2లో

**ఉపాధి హామీ చట్టం స్థానంలో కొత్త చట్టం**
**రాష్ట్రపతి ఆమోదంతో అమల్లోకి వీబీ-జీ ర్యామ్ జీ బిల్లు**
**గ్రామీణ ఉపాధి పనిదినాలు 100 నుంచి 125కి పెంపు**
**ఇకపై నిధుల భారం కేంద్రం, రాష్ట్రాలకు 60:40 నిష్పత్తిలో**
**మహాత్మా గాంధీ పేరు తొలగింపుపై విపక్షాల తీవ్ర ఆగ్రహం**
**రాష్ట్రాలపై భారం మోపడానికే ఈ చట్టమంటూ కాంగ్రెస్ విమర్శ**



## ప్రజలు, దాతల సహకారంతో 29 ఏళ్లుగా ఎన్టీఆర్ ట్రస్ట్ కార్యక్రమాలు

**తెలుగు రాష్ట్రాల్లో 16,365 హెల్త్ క్యాంపులు.. 22.64 లక్షల మందికి వైద్య సేవలు**
**గిరిజనులు ఆరోగ్యంగా ఉండాలనే ఉచిత వైద్య పరీక్షలు**
**రంపచోడవరంలో ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభ కార్యక్రమంలో నారా భువనేశ్వరి**
**ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జీఎస్ఎల్& జీఎస్ఆర్ హాస్పిటల్స్ సహకారంతో వైద్య శిబిరం**

ప్రజాభూమిప్రతినిధి,రంపచోడవరం:
సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో 29 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల్లో పేద ప్రజలకు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సేవలు అందిస్తున్నామని నారా భువనేశ్వరి తెలిపారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జీఎస్ఎల్ & జీఎస్ఆర్ హాస్పిటల్స్ సహకారంతో అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం యూత్ సెంటర్లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం ఆమె ప్రారంభించారు. ముందుగా సీతపల్లిలో శ్రీగడి బాపనమ్మ



అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి రంపచోడవరం చేరుకున్న భువనేశ్వరికి కొమ్ము నృత్యంతో ఆదివాసీలు ఘన స్వాగతం పలికారు.

మిగతా 2లో

## వైఎస్ జగన్‌కు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బర్త్ డే విషెస్



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పారు. 'వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఆయనకు సంపూర్ణ ఆరోగ్యం, సుఖ సంతోషాలు అందించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను' అని సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ లో పవన్ సందేశం ఇచ్చారు.

## కాంగ్రెస్ పార్టీపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ:రెండు రోజుల అస్సాం పర్యటనలో భాగంగా డిసెంబర్ 21న నమ్రప్‌కు చేరుకున్న ప్రధాని నరేంద్ర మోదీ, అస్సాం (Assam) వ్యాలీ ఫర్టిలైజర్ అండ్ కెమికల్ కంపెనీ లిమిటెడ్‌కు చెందిన కొత్త అమ్మోనియా–యూరియా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఇది అస్సాం సహా మొత్తం ఈశాన్య భారత అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని ఆయన అన్నారు. నమ్రప్, దిబ్రుగఢ్ ప్రాంతాలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న కల నెరవేరుతోందని పేర్కొంటూ, ఈ ప్రాజెక్ట్‌తో పారిశ్రామిక రంగంలో కొత్త అధ్యాయం



ప్రారంభమవుతుందని స్పష్టం చేశారు. రాజకీయాల నుంచి రాష్ట్రాన్ని రక్షించాల్సిన అవసరం ఉందని ఈ ఆధునిక ఎరువుల కర్మాగారం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని, వ్యవసాయ రంగానికి బలాన్ని చేకూరుస్తుందని ప్రధాని మోదీ తెలిపారు. బీజేపీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వ విధానాల వల్ల పరిశ్రమలు, కనెక్టివిటీ వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. నమ్రప్ యూనిట్ ప్రారంభం తర్వాత వేలాది ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని, ముఖ్యంగా స్థానిక యువతకు శాశ్వత ఉద్యోగాలు లభిస్తాయని వెల్లడించారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఎన్డీయే ప్రభుత్వం పని చేస్తోందని, నేరుగా రైతుల ఖాతాల్లో ఆర్థిక సహాయం అందజేస్తోందని గుర్తుచేశారు.

మిగతా 2లో



## అట్టహాసంగా మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్-4 ప్రారంభం

ప్రజాభూమిప్రతినిధి,మంగళగిరి :
మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్-4 నేడు అట్టహాసంగా ప్రారంభమైంది. ఏపీ మంత్రి నారా లోకేశ్ అర్ధాంగి నారా బ్రహ్మణి ఈ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. మంగళగిరిలోని నారా లోకేశ్ స్పోర్ట్స్ గ్రౌండ్ లో ఈ టోర్నీ నిర్వహిస్తున్నారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన బ్రహ్మణి... అనంతరం మైదానంలోకి దిగి టోర్నీ ప్రారంభించారు. బ్యాట్ చేతపట్టి షాట్లు కొట్టారు. ఓపెనింగ్ మ్యాచ్ ను కొద్దిసేపు వీక్షించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ రాజ్యసభ సభ్యుడు సానా సతీశ్ బాబు, టాలీవుడ్ యువ హీరో నిఖిల్ సిద్ధార్థ్ కూడా హాజరయ్యారు. దీనికి సంబంధించిన వీడియోను బ్రహ్మణి సోషల్ మీడియాలో పంచుకున్నారు.

## ఆర్ఎస్ఎస్ ను బీజేపీతో ముడివేయడం పెద్ద పొరపాటు: మోహన్ భగవత్



న్యూఢిల్లీ:రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది వేడుకల సందర్భంగా కోల్ కతాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ సంస్థ అధినేత మోహన్ భగవత్ మాట్లాడారు. ఆర్ఎస్ఎస్ గురించి చాలా మందిలో అపోహలు ఉన్నాయని అన్నారు. ఆర్ఎస్ఎస్ ను బీజేపీతో ముడివేయడం పెద్ద తప్పు అని స్పష్టం చేశారు. బీజేపీలో అనేకమంది నాయకులు ఆర్ఎస్ఎస్ నుంచి వెళ్లినవాళ్లే అని, అంతమాత్రాన ఆర్ఎస్ఎస్ ను బీజేపీతో కలిపి చూడడం పొరపాటు అని అభిప్రాయపడ్డారు. సంఘ్ ఎవరి పట్ల విరోధభావంతో పనిచేయదని, హిందూ సమాజ ఐక్యత, సౌహార్ద్రత కోసమే పనిచేస్తుందని మోహన్ భగవత్ స్పష్టం చేశారు. చాలామందికి ఆర్ఎస్ఎస్ అనే పేరు మాత్రమే తెలుసని, కానీ ఆర్ఎస్ఎస్ ఎలాంటి కార్యకలాపాలు నిర్వర్తిస్తుందో తెలియదని అన్నారు. సంఘ్ అభివృద్ధి చెందడం కొందరికి నచ్చని విషయం అని వ్యాఖ్యానించారు. కేవలం హిందూ సమాజ శ్రేయస్సు కోసం పాటుపడే ఆర్ఎస్ఎస్ కు ఎలాంటి రాజకీయ అజెండా లేదని భగవత్ ఉద్ఘాటించారు.



## అదుపుతప్పి భూమి దిశగా దూసుకొస్తున్న స్టార్ లింక్ శాటిలైట్

**శాటిలైట్ ప్రొపల్షన్ ట్యాంకు నుంచి గ్యాస్ లీక్**
**ఒక్కసారిగా 4 కిలోమీటర్ల కిందికి పడిపోయిన శాటిలైట్**
**మరో వారం రోజుల్లో భూవాతావరణంలోకి ప్రవేశించే అవకాశం**

ఎలాన్ మస్క్ కు చెందిన స్టార్ లింక్ ప్రాజెక్టు శాటిలైట్లలో ఒకటి అదుపుతప్పి భూమి దిశగా దూసుకొస్తోంది. ఆ శాటిలైట్ లోని ప్రొపల్షన్ ట్యాంకులో ఉన్న గ్యాస్ తీవ్ర వేగంతో బయటికొచ్చేసిందని, దాంతో ఆ శాటిలైట్ ఒక్కసారిగా 4 కిలోమీటర్ల కిందికి వచ్చేసిందని స్పేస్ ఎక్స్ సంస్థ వెల్లడించింది. డిసెంబరు 17 నాటికి భూమి నుంచి 418 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న ఈ ఉపగ్రహం... మరో వారం రోజుల్లో భూవాతావరణంలోకి ప్రవేశించి కూలిపోతుందని వివరించింది. అయితే, దీనివల్ల భూమికి ఎలాంటి ప్రమాదం లేదని, అదే సమయంలో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి కూడా ఎలాంటి ముప్పు లేదని స్పేస్ ఎక్స్ స్పష్టం చేసింది. భూవాతావరణంలోకి ప్రవేశించగానే, ఆ శాటిలైట్ కాలిపోతుందని తెలిపింది. కాగా, కూలిపోతున్న స్టార్ లింక్ శాటిలైట్ శకలాలను వరల్డ్ వ్యూ-3 అనే ఉపగ్రహం 241 కిలోమీటర్ల దూరం నుంచి ఫొటోలు తీసింది.



## రెండేళ్లు ఆగాం... ఇక ఆగేది లేదు: కేసీఆర్

**సుదీర్ఘకాలం తర్వాత కేసీఆర్ ప్రెస్ మీట్**
**ఇక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తూనే ఉంటామని హెచ్చరిక**
**భూములు అమ్మడం తప్ప ఈ ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదని విమర్శలు**

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సుదీర్ఘ కాలం తర్వాత ప్రెస్ మీట్ పెట్టారు. కాంగ్రెస్ సర్కారుపై సమరశంఖం పూరించారు. రెండేళ్లు ఆగామని, ఇక ఆగేది లేదని, ఇకపై ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తూనే ఉంటామని అన్నారు. రాష్ట్రంలో ఏం జరుగుతోంది... ఈ ప్రభుత్వం ఏం చేస్తోంది? అని ప్రశ్నించారు. భూములు అమ్మడం తప్ప ఈ ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై ఉపేక్షించేది లేదని, రాష్ట్రాన్ని రక్షించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. తెలంగాణ ప్రాజెక్టులు ఎందుకు ముందుకు వెళ్లడంలేదు, ఎవరి కుట్ర ఉంది... ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ విధానాలను ఎండగడతామని కేసీఆర్ హెచ్చరించారు. గోదావరి నీళ్ల దోపిడీపై ప్రభుత్వం స్పందించడంలేదని మండిపడ్డారు. పట్టిసీమ ద్వారా ఏపీ 80 టీఎంసీల గోదావరి నీటిని వాడుకుంటోందని అన్నారు. బచావత్ ట్రైబ్యునల్ ద్వారా ఎగువ రాష్ట్రాలకు ఆ 80 టీఎంసీలు ఇస్తామని ఏపీ చెప్పిందని తెలిపారు. కర్ణాటక, మహారాష్ట్ర చెరో 20 టీఎంసీలు వాడుకుంటున్నాయని... బచావత్ ట్రైబ్యునల్ కేటాయింపులను పట్టించుకున్న వారే లేరని విచారం వ్యక్తం చేశారు. 40 టీఎంసీలు చాలని కేంద్రానికి ఎలా లేఖ రాస్తారని కాంగ్రెస్ సర్కారుపై మండిపడ్డారు. నాడు కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు పాలమూరుకు ద్రోహం చేశాయని ఆరోపించారు. ఎంత దద్దమ్మ ప్రభుత్వం అయినా పాత ప్రాజెక్టులు కొనసాగించాలని స్పష్టం చేశారు.

మిగతా 2లో

## మంత్రి నారాయణ మాట ఇస్తే అంతే

**రాజధాని గ్రామం వడ్డమాను కు వారం రోజుల్లోనే కొత్త బీటీ రోడ్డు నిర్మాణం**
**ఈ నెల 10 న వడ్డమానులో ల్యాండ్ పూలింగ్ పై రైతులతో సమావేశం ఏర్పాటు చేసిన మంత్రి**

ప్రజాభూమిప్రతినిధి, అమరావతి
ఆ మంత్రి మాట ఇచ్చారంటే ఎలాంటి పని అయినా రోజుల వ్యవధిలో పూర్తి కావాల్సిందే..ఇక టార్గెట్ పెట్టారంటే అధికారులు ఖచ్చితంగా చేసి చూపించాల్సిందే..ఆయనే మంత్రి నారాయణ...రాజధాని అమరావతి గ్రామాల విషయంలో తన పనితీరు ఎలా ఉంటుందో మరోసారి నిరూపించుకున్నారు... అమరావతి విస్తరణలో భాగంగా పలు ప్రాజెక్టుల నిర్మాణానికి ల్యాండ్ పూలింగ్ చేయాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది.అమరావతి రైల్వే లైన్,రైల్వే స్టేషన్, ఇన్నర్ రింగ్ రోడ్డు,స్పోర్ట్స్ సిటీ ప్రాజెక్టుల కోసం 7 గ్రామాల్లో 16666 ఎకరాలు భూసమీకరణ చేయనుంది...ఈ 7 గ్రామాల్లో వడ్డమాను కూడా ఒకటి...ఈనెల 10 వ తేదీన ఈ గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ తో కలిసి మంత్రి నారాయణ రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు.ల్యాండ్ పూలింగ్ పై వారి అభిప్రాయాలు తీసుకున్నారు. ఇదే సమయంలో N17 రోడ్డు నుంచి తమ గ్రామానికి వచ్చే ప్రధాన రహదారి పూర్తిగా గుంటలు ఏర్పడి పాడైపోవడంతో కొత్త రోడ్డు నిర్మించాలని మంత్రిని కోరారు. రైతుల కోరికపై స్పందిం చిన మంత్రి వెంటనే రోడ్డు నిర్మాణానికి అంగీకరించారు.కొత్త రో డ్డు నిర్మాణం చేపట్టాలని సీఆర్డీ యే అధికారులని ఆదేశించడంతో పా టు స్వయంగా ఇంజనీర్లను తీసుకుని వెళ్లి రోడ్డు చూపించారు..



మిగతా 2లో

**తమ గ్రామంలోకి వచ్చే మెయిన్ రోడ్డు పాడైపోవడంతో కొత్త రోడ్డు వేయాలని కోరిన గ్రామస్తులు**
**ఈ నెల 14న రోడ్డు పని ప్రారంభించి 21 వ తేదీకి పూర్తి చేయించిన మంత్రి నారాయణ**
**రేపు ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ తో కలిసి బీటీ రోడ్డు ప్రారంభించనున్న మంత్రి**
**మాటల్లో కాకుండా చేతల్లో పని తీరు చూపించిన మంత్రి నారాయణ కు గ్రామస్తుల ధన్యవాదాలు**

## నక్సలిజం కారణంగానే ఛత్తీస్‌గఢ్ వెనుకబడింది: ఛత్తీస్‌గఢ్ సీఎం



ప్రజాభూమిప్రతినిధి,రాజమండ్రి:
ఆంధ్రప్రదేశ్, తమ రాష్ట్రం మధ్య మైత్రి ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నానని ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి తెలిపారు. ఈ రెండు రాష్ట్రాల మధ్య దూరం తగ్గి.. మనుషులు కలిసేలా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఆదివారం తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయ్ విగ్రహాన్ని ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయి ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం విష్ణుదేవ్ సాయి మట్లాడుతూ.. తమ రాష్ట్రంలోని గ్రామాల్లో అటల్ కూడళ్లుగా పేర్లు పెడుతున్నట్లు చెప్పారు.

మిగతా 2లో

# సంపాదకీయం

## విదేశీ చదువు.. మనోళ్ల మైండ్ సెట్ మారిందిగా



ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లటం కొత్త విషయమేం కాదు. దశాబ్దాల నుంచి ఉన్నదే. గడిచిన కొన్నేళ్లుగా విదేశాల్లో చదువుకుంటున్న మనోళ్ల సంఖ్య అంతకంతకూ పెరుగుతుంది. అయితే.. ఇటీవల కాలంలో చోటు చేసుకున్న పరిణామాలు.. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ 2.0తో వచ్చిన మార్పుల నేపథ్యంలో మనోళ్ల ఫారిన్ చదువుకు సంబంధించిన ప్లానింగ్ మారిపోయింది. గతంలో విదేశీ విద్య అన్నంతనే ఉన్న లెక్కలకు భిన్నంగా ఇప్పుడు ఆలోచనలు మారిన విషయాన్ని తాజాగా నిర్వహించిన అధ్యయనం ఒకటి స్పష్టం చేసింది.దాదాపు 30 లక్షల మందికి పైనే విద్యార్థుల నుంచి సేకరించిన అభిప్రాయాలతో ఈ రిపోర్టును రూపొందించారు. 2024-25లో విదేశీ విద్య అన్నంతనే అమెరికా మాత్రమే కాదు.. మిగిలిన దేశాలు కూడా అన్న భావన ఎక్కువైంది. ఈ క్రమంలో కొన్ని దేశాల మీద ఫోకస్ ఎంత ఎక్కువగా పెరిగిందన్న విషయం తాజా రిపోర్టు స్పష్టం చేస్తుంది. గతంలో అయితే అమెరికా లేదంటే కెనడా.. యూకే దేశాలు ముందు వరసలో ఉండేవి. ఆ మధ్యలో కొంతకాలం ఆస్ట్రేలియా బూమ్ నడిచింది.తాజా ఆధ్యయనం ప్రకారం 2024-25లో జర్మనీపై భారతీయ విద్యార్థుల ఆసక్తి వార్షికంగా 337 శాతం పెరిగింది. అంతకు ముందు ఏడాది ఇది 219శాతంగా ఉంది. న్యూజిలాండ్ మీద ఆసక్తి 6 శాతం నుంచి 2900 శాతం పెరిగితే.. మరింత ఆసక్తికరంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ పై 7 శాతం నుంచి 5400 శాతం ఆసక్తి పెరగటం గమనార్హం. చదువు పూర్తైన తర్వాత 18నెలల పాటు వర్కు వీసా లభిస్తుండటం జర్మనీకి సంబంధించిన పాజిటివ్ అంశంగా చెప్పాలి. దీనికి తోడు ప్రాశ్చాత్య దేశాల వర్సిటీలతో పోలిస్తే ఖర్చులు తక్కువగా ఉండటం.. కాస్తంత అందుబాటు దూరంలో ఉండటం యూఏఈకి పాజిటివ్ అంశంగా చెబుతున్నారు.న్యూజిలాండ్ విషయానికి వస్తే.. చదువు పూర్తైన తర్వాత మూడేళ్లు నివాసం ఉండేందుకు.. పని చేసేందుకు వర్కు వీసా ఇచ్చేందుకు ఆ దేశం ఆఫర్ చేస్తున్న ఇమ్మిగ్రేషన్ పాలసీ మన విద్యార్థులకు ఆకర్షణీయంగా మారినట్లుగా చెప్పాలి. గతానికి వర్తమానానికి మధ్య ఉన్న వ్యత్యాసం ఏమంటే.. గతంలో విద్యార్థులు తాము ఫలానా వర్సిటీలో చదివామన్న గొప్పలకు పోయేటోళ్లు. ఇప్పుడు అందుకు భిన్నంగా చదువు మీద పెడుతున్న ఖర్చును పెట్టుబడిగా చూస్తూ.. చదువు పూర్తైన తర్వాత ఉపాధి అవకాశాల్ని లెక్కలోకి తీసుకుంటున్నారు.అంతేకాదు.. ఖర్చులను వీలైనంత తక్కువగా ఉండే అవకాశాల్ని పరిశీలిస్తున్నట్లుగా తేలింది. స్పెషలైజేషన్ కు గతానికి మించి ఎక్కువ ప్రయారిటీ ఇస్తున్నట్లుగా తేలింది. 40 శాతం విద్యార్థులు ఏఐ.. మెషిన్ లెర్నింగ్.. డేటా సైన్స్ లాంటి మాస్టర్స్ ప్రోగ్రామ్స్ పై ఆసక్తిని ప్రదర్శించటం కనిపిస్తోంది. కోర్సు చేసేందుకు అయ్యే ఖర్చు.. ఇతర ఖర్చులు కూడా మనోళ్లు పరిగణలోకి తీసుకుంటున్నట్లుగా గుర్తించారు. ఇలాంటి వారు 75 శాతం మంది ఉండటం విశేషం. స్కాలర్ షిప్ కు 70 శాతం మంది.. కెరీర్ పురోగతికి 58 శాతం మంది.. మంచి జీతభత్యాలకు ఉన్న అవకాశాలకు 49 శాతం ఓట్లు వేశారు. తాము కోర్సు చేసేందుకు విద్యార్థుల టాప్ 5 ప్రయారిటీలో వర్సిటీ ర్యాంకింగ్ కు చోటు ఇవ్వకపోవటం కొత్త పరిణామంగా చెబుతున్నారు. అంతేకాదు విదేశీ విద్య కోసం వెళుతున్న అబ్బాయిలు.. అమ్మాయిల మధ్య గతంలో ఉన్న అంతరం అంతకంతకూ తగ్గుతోంది. ప్రస్తుతం అబ్బాయిలు 58 శాతం ఉంటే అమ్మాయిలు 42 శాతం ఉన్నట్లుగా అధ్యయనం తేల్చింది.

## ప్రజలు, దాతల సహకారంతో
# 29 ఏళ్లుగా ఎన్టీఆర్ ట్రస్ట్ కార్యక్రమాలు

మొదటిపేజీ తరువాయి

అనంతరం ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే శిరీషా దేవితో కలిసి ప్రారంభించారు. వైద్య పరీక్షల కోసం వచ్చిన వారి వద్దకెళ్లి అందరినీ ఆప్యాయంగా పలకరించారు. చిన్నారుల కు పోలి యో చుక్కలు వేశారు. వేదికపై ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు.

**కార్పొరేట్ ఆసుపత్రులకు సిఫారసు చేస్తాం**

ప్రజాసేవే పరమావధిగా ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఆపన్నులకు చేయూత అందిస్తున్నామని నారా భువనేశ్వరి అన్నారు. 'అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు ట్రస్ట్ ప్రారంభించారు. ప్రజలకు సేవా కార్యక్రమాలు అందించాలని ట్రస్టును ఏర్పాటు చేశారు. చంద్రబాబు అనుకున్న విధంగానే నేను కూడా ట్రస్టీగా ప్రజలకు అవసరమైన సేవలను అందిస్తున్నాను.

వైద్య సేవలు, విద్యా, మహిళా సాధికారతకు ఆలోచన చేసి అందుకు తగ్గ సాయం అందిస్తున్నాం. గిరిజన ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్య సమస్యలు పరిష్కరించేందుకు రంపచోడవరంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశాం. ఈ వైద్య శిబిరంలో పరీక్షల అనంతరం అత్యవసర సేవలు అందించాల్సి వస్తే కార్పొరేట్ ఆసుపత్రులకు, ప్రభుత్వ ఆసుపత్రులకు సిఫారసు చేస్తాం. ఈ మహత్తర కార్యక్రమంలో అనేక మంది డాక్టర్లు ముందుకొచ్చి తమవంతు సహకారం అందిస్తున్నారు' అని భువనేశ్వరి అన్నారు.

**ప్రజలు, దాతల సహకారంతో ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు విజయవంతం**

ట్రస్ట్ ఏర్పాటు చేశాక రెండు తెలుగు రాష్ట్రాల్లో 16,365 హెల్త్ క్యాంపులు నిర్వహించి 22.64 లక్షల మంది వైద్య సేవలు అందించామని భువనేశ్వరి అన్నా రు. వైద్య పరీక్షల అ నంతరం రూ.22. 97 కోట్ల విలువైన మందులను బాధితులకు పంపిణీ చేశా మన్నారు. 'మారు మూల ప్రాంతాల్లో కూడా సేవలు అం దించాలని 2,083 మొబైల్ క్యాంపులు ద్వారా వైద్య సేవలు అందించాం. అలాగే ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా అనాథ పిల్లలను కూడా చదివిస్తున్నాం. 2,113 మంది అనాథలకు విద్యను అందించడమే కాకుండా వారికి అవసరమైన అవసరాలు తీర్చుతున్నాం. పేదపిల్లలకు రూ.3.5 కోట్లు స్కాలర్ షిప్‌లతో పాటు మరో 4,297 మంది కాలేజీ విద్యార్థులకు రూ.2.70 కోట్లు ఆర్థిక సాయం అందించాం.



వైజాగ్, హైదరాబాద్, తిరుపతి, రాజమండ్రిలో 4 బ్లడ్ బ్యాంకులు ద్వారా 5 లక్షల యూనిట్లు సేకరించి 9.18 లక్షల మందికి రక్తం అందించా ము. ఇదంతా ప్రజలు సహకారం, దాతల సహకారంతోనే సాధ్యమైం ది. ట్రస్ట్ తరపున ఏ కార్యక్రమం చేపట్టినా దాతలు ముందుకొస్తున్నారు. పేదల కోసం ట్రస్ట్ ఖర్చు చేస్తున్న నిధులకు దాతలు సహకారం అందిస్తున్నారు. దాతలు మాపై ఉంచిన నమ్మకమే మా బలం' అని భువనేశ్వరి తెలిపారు.

**ఆదివాసీలకు ఎన్టీఆర్ బతుకుదెరువు చూపించారు : ఎమ్మెల్యే శిరీషాదేవి**

వెనకబడ్డ తమ ప్రాంతంలో ఇన్ని రకాల ఉచిత సేవలు అందించడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో సికెల్ సెల్ వ్యాధి ఎక్కువగా ఉందని, ఈ వ్యాధికి రక్తం ఎక్కిస్తూనే ఉండాలని తెలిపారు. ఈ నేపథ్యంలో రంపచోడవరంలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని భువనేశ్వరిని కోరగానే సానుకూలంగా స్పందించారని తెలిపారు. 'ఎన్టీఆర్ ఒకప్పుడు ఈ ప్రాంతంలోనే బస చేశారు. గిరిజనుల జీవన పరిస్థితులు చూసి జీడి మామిడి మొక్కలు అందించి ప్రోత్సహించారు. అరకులో కాఫీ పంటలు ఎలాగో ఇక్కడ జీడి ఫేమస్. ఉండటానికి ఇళ్లు, తినడానికి తండి, కట్టుకోవడానికి బట్ట అందించారు. కిలో బియ్యం రెండు రూపాయలకు పేదలను దృష్టిలో పెట్టుకుని చేసిన కార్యక్రమమే. ఆదివాసీలకు ఎన్టీఆర్ బతుకుదెరువు చూపించారు' అని ఎమ్మెల్యే మిరియాల శిరిషా అన్నారు. మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి మాట్లాడుతూ...ఏజెన్సీలో ఉచిత వైద్య క్యాంప్ ద్వారా సేవలు అందించడం సంతోషంగా ఉందన్నారు. వరదల సమయంలో భువనేశ్వరి తల్లిలా మనల్ని ఆదుకున్నారని, మెడిసిన్, దుప్పట్లు, కూరగాయలు, నిత్యావసరాలు ట్రస్ట్ తరపున అందించారని తెలిపారు.

**మెగా వైద్య శిబిరంలో ఉచితంగా 12 రకాల వైద్య సేవలు**

వైద్య శిబిరంలో 12 రకాల ఉచిత సేవలను అందించారు. జనరల్ మెడిసిన్, కార్డియాలజీ, ఫ్రాలజీ, ఆర్థోపెడిక్స్, యూరాలజీ, ఆంకాలజీ దెర్మటాలజీ, పల్మనాలజీ, కంటి, దంత చికిత్సలు, మహిళా, పిల్లల వైద్యం వంటి 12 రకాల సేవలను భువనేశ్వరి ప్రారంభించారు. జీఎస్ఆర్ న్యూరో ఆసుపత్రి డాక్టర్ల ద్వారా న్యూరాలజీ, మెదడు, వెన్నుపూస, నరాల సేవలను కూడా ప్రారంభించారు. న్యూట్రిఫిల్ ద్వారా జీవన శైలి, హైజీన్, మధుమహం, రక్తపోటు, పోషకాహార మార్గదర్శకాలు, పిల్లల వృద్ధి, బరువు, పోషకాహారం పరీక్ష వంటి వాటిపై నిపుణులైన డాక్టర్లు ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ శిబిరానికి పెద్ద ఎత్తున స్థానికులు తరలివచ్చారు.

## ఎంజీఎన్ఆర్ఈజీఏ శకం సమాప్తం.. 'వీబీ-జీ ర్యామ్ జీ'కి రాష్ట్రపతి ఆమోదముద్ర

మొదటిపేజీ తరువాయి

ఈ కొత్త చట్టం ప్రకారం గ్రామీణ కుటుంబాలకు ఏడాదికి కల్పించే కనీస పని దినాలను 100 నుంచి 125 రోజులకు పెంచారు.

**కొత్త చట్టంలో కీలక మార్పులు ఇవే..**

'వీబీ-జీ ర్యామ్ జీ' చట్టం కింద గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం అవసరం లేని పనులకు ముందుకువచ్చే ప్రతి కుటుంబానికి సంవత్సరంలో కనీసం 125 రోజుల ఉపాధి కల్పన హామీ ఉంటుంది. ఈ చట్టంలో నిధుల కేటాయింపు విధానంలో ప్రభుత్వం భారీ మార్పు లు చేసింది. ఇప్పటివరకు ఉపాధి హామీ కూలీల వేతనాల భారాన్ని పూర్తిగా కేంద్రమే భరించేది. కానీ కొత్త చట్టం ప్రకారం ఇది కేంద్ర, రాష్ట్రాల భాగస్వామ్యంతో నడిచే పథకంగా మారింది.

సాధారణ రాష్ట్రాల్లో కేంద్రం 60 శాతం నిధులు భరిస్తే, రాష్ట్రాలు 40 శాతం వాటా భరించాల్సి ఉంటుంది. ఈశాన్య, హిమాలయ రాష్ట్రాలకు ఇది 90:10 నిష్పత్తిలో ఉండగా, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 100 శాతం నిధులను కేంద్రమే సమకూరుస్తుంది. వ్యవసాయ పనులకు కూలీల కొరత లేకుండా ఉండేందుకు, నాట్లు, కోతల సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వాలు 60 రోజుల వరకు పనులను తాత్కాలికంగా నిలిపివేసే వెసులుబాటును కూడా కల్పించారు.

**విపక్షాల తీవ్ర వ్యతిరేకత**

ఈ బిల్లును పార్లమెంటులో డిసెంబర్ 18న విపక్షాల నిరసనల మధ్య ఎలాంటి చర్చ లేకుండా ఆమోదించడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షాలు ఇది ఒక నిరంకుశ చట్టం అని, గ్రామీణ పేదలకు అండగా నిలిచిన యూపీఏ హయాంలోని పథకాన్ని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆరోపించాయి. చట్టం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడంపై కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం నిధుల భారాన్ని రాష్ట్రాలపై మోపి, ఈ పథకాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ కూడా ఈ చట్టం పేదల హక్కులను కాలరాస్తుందని, అధికారాలను కేంద్రీకృతం చేస్తుందని ఆరోపించారు.

**ప్రభుత్వ వాదన ఏంటి?**

కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ మార్పులను సమర్థించారు. 'వికసిత్ భారత్ 2047' లక్ష్యాలకు అనుగుణంగా, గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత ఆస్తుల కల్పన, పారదర్శకత పెంచేందుకే ఈ కొత్త చట్టాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. బయోమెట్రిక్ హాజరు, జియో-ట్యాగింగ్ వంటి సాంకేతికతతో పర్యవేక్షణ కట్టుదిట్టం అవుతుందని ప్రభుత్వం చెబుతోంది. సహకార సమాఖ్య స్ఫూర్తితో రాష్ట్రాలను భాగస్వామ్యం చేస్తున్నామని పేర్కొంది.

## కాంగ్రెస్ పార్టీపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించిన ప్రధాని మోదీ, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అక్రమ వలసదారులను రక్షిస్తూ అస్సాం గుర్తింపును ప్రమాదంలోకి నెట్టుతోందని ఆరోపించారు. బంగ్లాదేశ్ నుంచి వచ్చిన చొరబాటుదారుల కోసమే కాంగ్రెస్ ఓటర్ల జాబితా సవరణను వ్యతిరేకిస్తోందని అన్నారు. అస్సాం సంస్కృతి, భూమి, గౌరవాన్ని కాపాడటానికి బీజేపీ ఉక్కు కవచంలా నిలుస్తుందని హామీ ఇస్తూ, బుజ్జగింపు రాజకీయాల నుంచి రాష్ట్రాన్ని రక్షించాల్సిన అవసరం ఉందని ప్రజలకు పిలుపునిచ్చారు.

## మంత్రి నారాయణ మాట ఇస్తే అంతే

మొదటిపేజీ తరువాయి

వెంటనే అంచనాలు రూపొందించి పనులు ప్రారంభించాలని సూచించారు..ఈ నెల 14 వ తేదీన పనులు ప్రారంభించి ఈ నెల 21(ఆది వారం) ఉదయానికల్లా రోడ్డు పూర్తి చేశారు. కేవలం సండే టు సండే అంటే వారం రోజుల్లోనే రోడ్డు నిర్మించి గ్రామస్తుల కు ఇచ్చిన హామీని మంత్రి నెరవేర్చారు.మొత్తం 1148 మీటర్ల పొడవు,4.5 మీటర్ల వెడల్పుతో నాలుగు లేయర్లతో రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు...ఈ రోడ్డు నిర్మాణానికి 98.7 లక్షలు సీఆర్డీయే వెచ్చించింది.. కేవలం వారం రోజుల్లోనే పూర్తయిన ఈ కొత్త రోడ్డు ను ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ తో కలిసి మంత్రి నారాయణ సోమవారం ఉదయం ప్రారంభించనున్నారు.. .అడిగిన వెంటనే రోడ్డు నిర్మించిన మంత్రి నారాయణకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలుపుతున్నారు.

## నక్సలిజం కారణంగానే ఛత్తీస్‌గఢ్ వెనుకబడింది

మొదటిపేజీ తరువాయి

వాజ్‌పేయ్ విగ్రహావిష్కరణ చేయడంతోపాటు ఈ సభలో తాను పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. డిసెంబర్ 25వ తేదీ అటల్ జీ జయంతి అని.. ఈ సందర్భంగా వర్చువల్‌గా అన్ని జిల్లాల్లో అటల్ పార్కులను ప్రారంభిస్తున్నామని ఆయన ప్రకటించారు.ఈ దేశంలో సమర్థ నాయకత్వం కారణంగా భారత్ నాలుగో స్థానానికి చేరిందని వివరించారు. ప్రధాని మోదీ ఆశీర్వాదం వల్ల ఛత్తీస్‌గఢ్ సైతం అభివృద్ధిలో పరుగులు తీస్తుందన్నారు. అయితే కొన్ని దశాబ్దాలుగా నక్సలిజం కారణంగా ఛత్తీస్‌గఢ్ అభివృద్ధిలో వెనుకపడిందని తెలిపారు. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా తీసుకున్న నిర్ణయాలు కారణంగా.. రాష్ట్రంలో నక్సలైట్లను రూపుమాపుతున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో అక్కడక్కడా నక్సలిజం ఉందన్నారు. దానిని సైతం పూర్తిగా రూపుమాపుతామని ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయి ఈ సందర్భంగా విశ్వాసం వ్యక్తం చేశారు.

## రెండేళ్లు ఆగాం... ఇక ఆగేది లేదు

మొదటిపేజీ తరువాయి

ఇక మౌనంగా ఉండేదిలేదని, బహిరంగ సభలు నిర్వహించి నీళ్ల కోసం నిలదీస్తామని స్పష్టం చేశారు. సమైక్య రాష్ట్రంలో జరిగిన మోసం నుంచి ఇప్పటికైనా బయటపడాలంటే, కొట్లాడి మన నీటి వాటా సాధించుకోవాలని అన్నారు. ఉమ్మడి రాష్ట్రానికి చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు మహబూబ్ నగర్ జిల్లాను దత్తత తీసుకున్నాడని వెల్లడించారు. కానీ అభివృద్ధి పేరిట ఇష్టానుసారం పునాదిరాళ్లు వేశారే కానీ, అభివృద్ధి మాట మరిచారని విమర్శిం చారు. ఆ పునాది రాళ్లన్నీ కలిపితే ఒక ప్రాజెక్టు పూర్తవుతుందని వ్యాఖ్యానించారు. ఆ సమయంలో ఒక్క చుక్క నీరు కూడా పొలాల్లోకి పారలేదని, దాంతో పాలమూరు నుంచి ముంబైకి వలసలు పెరిగాయని వివరించారు. ఆనాడు తాను నిలదీయబట్టే చంద్ర బాబు జూరాల ప్రాజెక్టు నిర్మించాడని కేసీఆ ర్ పేర్కొన్నారు. ఆ తర్వాత ఓ టీడీపీ ఎమ్మెల్యే బాంబులతో ఆర్డీఎస్ కాలువను పేల్చేశాడని తెలిపారు. ఆనాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటే తెలంగాణకు పెద్ద శాపంలా మారిందని, మహబూబ్ నగర్ జిల్లాకు తీవ్ర నష్టం జరిగిందని కేసీఆర్ వెల్లడించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మొదటి నుంచి తెలంగాణకు శనిలా దాపురించిందని అన్నారు.

## జగ్గయ్యపేటలో ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**జగ్గయ్యపేట ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో భారీ అన్నదాన (అన్న వితరణ) కార్యక్రమం, కేక్ కటింగ్ మరియు పలు సేవా కార్యక్రమాలు**

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

జగ్గయ్యపేట పట్టణ పార్టీ ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు.ఆదివారం పట్టణంలో పార్టీ శ్రేణులతో కలిసి నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి , బాబు జగజీవన్ రావ్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు, అనంతరం కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమాన్ని జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ (చిన్న), పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్ తదితర నేతలు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.ముందుగా నియోజకవర్గ వైఎస్ఆర్సిపి కార్యాలయం నుంచి బైక్ ర్యాలీతో ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం రంగు బజార్లలో ఉన్న వృద్ధాశ్రమం నందు వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంచిపెట్టారు. పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, నియోజకవర్గ, మండల, గ్రామ వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అన్నవరంలో 53 కేజీల కేక్ కటింగ్గగ్గయ్యపేట మండలం అన్నవరం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని 53 కేజీల భారీ కేకును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు కేకును కట్ చేశారు. రాష్ట్ర ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం పొందిన జననేత జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి చిన్న ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నదానం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ ( చిన్న) ఆధ్వర్యంలో పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో అన్న సమారాధన నిర్వహించారు. ఈ అన్న సమారాధన కార్యక్రమాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.







## రెండు చిన్న చుక్కలతో ఆరోగ్య భవిత

### - పల్స్ పోలియో కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమిప్రతినిధి, ఎన్‌టీఆర్ జిల్లా

రెండు చిన్న పోలియో చుక్కలు ఆరోగ్యకరమైన భవితకు బాటలు వేస్తాయని.. సుసంపన్న, ఆరోగ్య, ఆనందకర ఆంధ్రా లక్ష్యాల సాదనకు రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు అమలుచేస్తోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ లక్ష్మీశ ఆదివారం నగరంలోని చుండూరు వెంకటరెడ్డి నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల వద్ద పోలియో బూత్‌ను సందర్శించారు. చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. రోటరీ నగర్, హెచ్ బీ కాలనీ తదితర ప్రాంతాల్లో కూడా పర్యటించి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకునే క్రమంలో ఆరోగ్య ఆంధ్ర సాకారానికి సమష్టి కృషి జరుగుతోందని.. పోలియోను అంతమొందించినప్పటికీ అప్రమత్తంగా ఉంటూ అయిదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరుగుతోందన్నారు. తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకుండా తప్పకుండా చిన్నారులకు పోలియో డ్రాప్స్ వేయించాలని తెలిపారు. ఈ నెల 22, 23వ తేదీల్లో ఇంటింటి సర్వే ద్వారా కూడా మిగిలిపోయిన చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. వైద్య ఆరోగ్యం, రెవెన్యూ, పంచాయతీరాజ్, మునిసిపల్ తదితర శాఖల భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరుగుతోందన్నారు. బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్, ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలు తదితర చోట్ల కూడా పాయింట్లు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతోపాటు డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డీఐవో డా.శరత్‌బాబు, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి కూడా పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమ విజయవంతానికి అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు.

## సైక్లింగ్తో ఇంధన పొదుపు, కాలుష్య నియంత్రణ

### దోర్నాల ఎస్ఐ వెంకట రమణయ్య

పెద్ద దోర్నాల ప్రజాభూమి

సండే సైక్లింగ్తో ఇంధన పొదుపు,కాలుష్య నియంత్రణ సాధ్యమని దోర్నాల ఎస్ఐ, వెంకట రమణయ్యఅన్నారు.సండే సైక్లింగ్ కార్యక్రమంలో భాగంగా సైకిల్ ర్యాలీని స్థానిక పోలీస్ స్టేషన్ నుండి నటరాజ్ కూడలి వరకు ర్యాలీని ఆదివారం ఎస్ఐ వెంకట రమణయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా దోర్నాల ఎస్ఐ వెంకటరమణయ్య మాట్లాడుతూ నిత్యం బైక్ ఇతర వాహనాలపై ప్రయాణం చేయడం ద్వారా ఇంధన నిల్వలు నానాటికీ తగ్గిపోతున్నాయన్నారు. ఆదివారం చిన్న చిన్న దూరాలకు ప్రతి ఒక్కరూ సైకిల్ పై ప్రయాణానికి చొరవ చూపాలన్నారు.తద్వారా ఇంధనం పొదుపు,కాలుష్య నియంత్రణ సాధ్యపడుతుందని హితవు పలికారు. భావితరాలు ఎంతో మేలు చేకూర్చినట్లేనన్నారు. ఈ కార్యక్రమంలోరైటర్ దాసరి మోహన్,సిబ్బంది నాగేశ్వరరావు,నాగ శ్రీను, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

పెద్ద దోర్నాల ప్రజాభూమి



యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు దోర్నాలలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను వైయస్సార్సీపి మం డల అధ్యక్షులు గంటా రమణారెడ్డి ఆధ్వర్యంలో నాయ కులు కార్యకర్తలు అభిమా నులు ప్రజలు ఘనంగా ఆదివారం నిర్వహించారు.దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.భారీ కేక్ కట్ చేసి స్వీట్లు, పంపిణీ చేశారు.స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బ్రెడ్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లోదోర్నాల మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు గంటా. వెంకటరమణారెడ్డి ఒంటె రు.నాగేశ్వరరావు గుండారెడ్డి రమణారెడ్డి జి లాల్ నాయక్ యక్కటి. కృష్ణారెడ్డి చిట్యాల యోగి రెడ్డి సేఫ్టీ డైవర్స్



యూనియన్ అసోసియే షన్ అధ్యక్షులు షేక్. షేక్షావలి, ఎన్న కాశిరెడ్డి అల్లు రాంభూపాల్ రెడ్డి సాదం. పిచ్చయ్య గోల మారి శేఖర్ రెడ్డి రావి క్రింది.సుబ్బారావు ముల్లం గి శంకర్ రెడ్డి ఎం. వెంకటేశ్వర్లు దర్శనం నాగయ్య చల్ల వెంకటడ్డి, డి.రసూల్ జంకె. సుబ్బా రెడ్డి కాసిం, రాజు వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## దోర్నాల ఎస్ఐ.ఎస్. వెంకట రమణయ్య ను ఘనంగా సత్కరించిన వైసిపి నాయకులు



పెద్ద దోర్నాల ప్రజాభూమి

పెద్ద దోర్నాల మండలం పెద్ద దోర్నాల ఎస్సై ఎస్. వెంకటరమణయ్యను మర్యాద పూర్వకముగా కలిసిన వై చెర్లోపల్లి వైసిపి నాయకులు అల్లు. రాంభూపాల్ రెడ్డి కొత్తకోట బాలరాజు సర్పంచి నాగుల కొండమ్మ భర్త నాగుల బాదురయ్య లు పూలమాలతో శాలువలతో ఘనంగా ఆదివారం సత్కరించారు.

ఈ కార్యక్రమంలోవైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 22న ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ..

### జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమిప్రతినిధి, ఎన్‌టీఆర్ జిల్లా

సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం ... పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చుని .. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చున్నారు.

ప్రకాశంజిల్లా స్థాయి గణిత క్విజ్ పోటీలలో

## ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్న పెద్దదోర్నాల విద్యార్థుల బృందం



పెద్ద దోర్నాల ప్రజా భూమి

త్రీ ఫ్రెండ్స్ సంస్థ ఆధ్వర్యంలో కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన ప్రకాశం జిల్లా స్థాయి గణిత క్విజ్ పోటీలలో పెద్ద దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల బృందం బహుమతిగా ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది.ద్వితీయ స్థానం కొరకు సమానమార్కులతోపోటీ రావడం జరిగినది.ద్వితీయ స్థానం నగదు బహుమతి రూ10000/, తృతీయ స్థానం నగదు బహుమతి రూ 5000/ సమాన మార్కులు సాధించడం వల్ల సరాసరిన రూ 7500/లనగదు బహుమతిని కమిటీ అందజేశారు.జ్ఞాపిక, ప్రశంసా పత్రాలను విద్యార్థుల కు అందజేశారు.జిల్లా స్థాయిలోజరిగినఈ క్విజ్ పోటీలలో50 టీములు పాల్గొనగాపెద్ద దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి బృందం ద్వితీయ స్థానం సాధించిన సందర్భముగా విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు పి.శ్యామ్ ప్రసన్నతాంజలి అభినందనలు తెలియజేశారు.విద్యార్థుల10వ తరగతి నాగెళ్ల నిషాంత్,9వ తరగతి వడ్లమాని నాగ వంశీ మాధవ్,8వ తరగతి షేక్ మహమ్మద్ రీహాన్,7వ తరగతి గాదె వంశీ 9వ తరగతి నాగ వంశీ మాధవ్ దోర్నాల ప్రభుత్వ ఉన్నతపాఠశాలలోభౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు గా పనిచేస్తున్న వి. నాగమూర్తికి కుమారుడు కావడం గమనార్హం.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు టి. వెంకట శివ, కె.మీటే నాయక్,పి వెంకట సుబ్బారెడ్డి,హెచ్.రామా నాయక్,పి రామానాయక్, కె.కిరణ్ కుమార్,ఎస్ అనసూయదేవి,డి పోలయ్య,షేక్.రహమత్, షేక్ అబ్దుల్ సలాం తదితరులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పల్స్ పోలియో కేంద్రాలను పరిశీలించిన డాక్టర్ లక్ష్మి నారాయణ

పెద్ద దోర్నాల ప్రజాభూమి



ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం లోని నల్లమల అడవి ప్రాంతంలోఉన్న వై చెర్లోపల్లి మల్లికార్జునపురం( మొ ట్లు) కొత్తూరు గంటవాని పల్లె గ్రామాలలోని పల్స్ పోలియో కేంద్రాలను కొర్రపోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ, సి హెచ్ ఓ గౌస్ మొహిద్దిన్ దోర్నాల మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ కందుల. ఇజ్రాయేల్ లు ఆదివారం పర్యవేక్షించి టాలీ సిట్ పరిశీలించి,వ్యాక్షన్ క్యారియర్సు పరిశీలించారు.ఈ సందర్భంగా కొర్రపోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఐదు సంవత్సరంలోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయిద్దాం నిండు జీవితానికి రెండు చుక్కలు ఆరోగ్యకరమైన భావితరాన్ని నిర్మూలిద్దాం అన్నారు.పిల్లల భవిష్యత్తు తరాల ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వము చేపట్టిన పల్స్ పోలియో చుక్కలు తమ పిల్లలకు వేయించాలని తల్లిదండ్రులను కోరారు. ఈకార్యక్రమంలోడాక్టర్ లక్ష్మీనారాయణ సి హెచ్ ఓ గౌస్ మొహిద్దిన్ దోర్నాల మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ కందుల. ఇజ్రాయేల్ అంగనవాడి కార్యకర్తలు ఆశలు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారులకు పల్స్ పోలీయో చుక్కలు వేసి నిండు జీవితాన్ని కాపాడుదాం

### - టిడిపి కన్వీనర్ షేక్. మాబు



పెద్ద దోర్నాల ప్రజాభూమి

పెద్ద దోర్నాల మండలం, దోర్నాల్లో చిన్నారులకు పల్స్పోలి యో చుక్కల వేసి కార్యక్రమాన్ని దోర్నాల మండల తెలుగు దేశం పార్టీ కన్వీనర్ షేక్ మాబు ఆదివారం ప్రారంభిం చారు.ఈసందర్భంగా టిడిపిమండల కన్వీనర్ షేక్ మాబు మాట్లాడుతూ ఐదు సంవత్సరంలో పిల్లలకు పోలియో చుక్కలు వేయించి నిండు జీవితానికి రెండు చుక్కలు ఆరోగ్యకరమైన భావి భారతాన్ని నిర్మూలిద్దమన్నారు. చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ చూపి,ప్రతి ఒక్కరు తమ చిన్నారు లకు పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. భవిష్యత్తు తరాల ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు.పల్స్ పోలియో చుక్కలు100% సురక్షితము అన్నారు. ఎటువంటి అపోహ లు లేకుండా తల్లిదండ్రులు తమ పిల్లలకు పల్స్ పోయే చుక్కలు వేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలోవైద్య అధికారులు టిడిపి నాయకులు వైద్య సిబ్బంది అంగన్వాడి ఉద్యోగులు,ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## బలుసు పాడు గురు ధామ్ ధర్మక్షేత్రంలో వైభవంగా సద్గురు శివానందమూర్తి జయంతి వేడుకలు

### శ్రీ గురు ధర్మక్షేత్రం ఉభయ తెలుగు రాష్ట్రాలకు ఆదర్శం తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి గుర్తించినసేవను సమాజానికి తెలియజేయడమే సత్కారం: శివశ్రీగెంటేల వెంకటరమణ





జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

గుర్తించిన సేవను సమాజానికి తెలియజేయడమే సత్కారమని బలుసు పాడు గురుధాం వ్యవస్థాపకులు శివశ్రీ గెంటల వెంకటరమణ అనుగ్రహ భాషన చేశారు. బలుసు పాడు గురుద్దాం ధర్మక్షేత్రం ఉభయ తెలుగు రాష్ట్రాలకు ఆదర్శమని తెలంగాణ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి అన్నారు.సద్గురు శివానందమూర్తి భగవానుల జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జగ్గయ్య పేట మండలం బలుసుపాడు శ్రీ గురుధాం ధర్మక్షే త్రంలో ఆదివారం శ్రీ శివానంద ఎమనెంట్ సిటిజన్ అవార్డు పురస్కారాల మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. శివశ్రీ గెంటేల వెంకటరమణ వసంతలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి చెందిన ప్రముఖ ఆంకాలజిస్ట్ డాక్టర్ సికె నాయుడు, విజయవాడ ఆర్కే ఆసుపత్రికి చెందిన డాక్టర్ ఆర్.ఈశ్వర్, జగ్గయ్యపేట శ్రీరామ హాస్పిటల్ కి చెందిన డాక్టర్ బి యోగిరాం లకు జరిగిన సేవా పురస్కార కార్యక్రమంలో తెలంగాణ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ తాతయ్య, మాజీ ప్రభుత్వ విప్ జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తనకు చిరకాలంగా పరిచయం ఉన్న శ్రీగురుధామ్ ధర్మక్షేత్రంలో జరిగే సేవా కార్యక్రమాలు ఉభయ తెలుగు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. గురుధాం వ్యవస్థాపకులు శివశ్రీ గెంటేల వెంకట రమణ మాట్లాడుతూ దేశసేవాహితంగా జరుగుతున్న మంచిని గుర్తించి సమాజానికి గుర్తు చేయడానికి సత్కార కార్యక్రమాలు నిర్వహిస్తారు అన్నారు. ఏ ఫలాపేక్ష లేకుండా సమాజం కోసం కృషి చేసే వారిని గుర్తించి గుర్తు పెట్టుకోవడం



సమాజం బాధ్యత అన్నారు. మాజీ ప్రభుత్వ విప్ ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను మాట్లాడుతూఒక్క గురుధాం లోనే అందరం రాజకీయాలకతీతంగా ఒక తల్లి పిల్లలుగా కలిసి పోతామని అన్నారు. జగ్గయ్య పేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ గురుధాం నిర్వహించే సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరం అనుసరించ దగినవని తప్పక వాటిని విస్తరింప చేయాలని అన్నారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ ఉన్నతమైన ఉద్దేశంతో జరిగే ఈ సత్కార్య కార్యక్రమాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నా రు. భీమిలి నుండి విచ్చేసిన సద్గురు శ్రీ శివానంద మూర్తి అను యయులు రాఘవేంద్రన్ మాట్లాడుతూ ఆధ్యాత్మికతను కూడా సేవలో విడుదల చేయడం మనకు శ్రీ గురుధాం లోనే స్పష్టంగా తెలుస్తుంది అన్నారు. కార్యక్రమంలో వారితోపాటు భీమిలి నుంచి విచ్చేసిన రాధాకుమారి, విజయవాడ వైద్యులు వివిఎస్ఎన్ రావు, డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు, ఢిల్లీ నుండి వచ్చిన డాక్టర్ వెంకటేశ్వరరావు లకు ఆత్మీయ సత్కారాలను చేశారు.సిరివెన్నెల కవితా గానం సిడి ఆవిష్కరణ దివంగత పాటలు రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి రచించిన కవితలను గానంగా స్వరపరిచిన సిడి ని జన్మదినోత్సవ సభలో ఆవిష్కరించారు. సిరివెన్నెల తనయుడు యోగేశ్వర్ స్వయం గా స్వరపరిచి గానం చేసిన ఈ సి డి ఆవిష్కరణలో సిరివెన్నెల సతీమణి పద్మావతి పురస్కారాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించి పలు ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో సద్గురు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాభూమి ,వేముల



మండలంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది..గ్రామీణ ఉపాధి పథకం మీద కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న ద్వంద వైఖరికి నిరసనగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల కొరకు ఉద్యమాలు చేసైనా ప్రజలకు మంచి జరిగేలా చేయాలని తీర్మానించడం జరిగింది...ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డి , జడ్పిటిసి కోటం బయప్ప రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం వైఎస్ జగన్ పుట్టిన రోజు సందర్భంగా అనాథ వృద్ధులకు అన్నదాన కార్యక్రమం

- అరకటవేముల కొండయ్య

ప్రజాభూమి, వేంపల్లె



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను స్థానిక పట్టణంలో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు.అరకటవేముల కొండయ్య ఆధ్వర్యంలో స్థానిక పాత గండిరోడ్డు నందు



గల మదర్ థెరిస్సా అనాథ ఆశ్రమంలో వృద్ధుల మధ్య వైసీపీ మండల కన్వీనర్. చంద్రఓబుల్ రెడ్డి కేక్ కట్ చేశారు. ఒకరినొకరు స్వీట్లు తినిపించుకుని జగన్ మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం అనాథ వృద్ధులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అరకటవేముల కొండయ్య ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జగన్ పుట్టిన రోజున అనాథవృద్ధులకు అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషం గా ఉండాలని అభిమానులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు అరకటవేముల మణిదీప్, మునీర్, దర్బార్, వాసు, శ్రీను, శివ శంకర్ రెడ్డి, సురేంద్ర, మోహన్, సురేష్, ఖాదర్ వలీ, ప్రసాద్, మహేష్, తేజ, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ జగన్ జన్మదినోత్సవం సందర్భంగా క్యాలెండర్ల ఆవిష్కరణ

ప్రజా భూమి తొండూరు :



ప్రజల హృదయాల్లో నిలిచిన నాయకుడు, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని జిల్లా ఉపాధ్యక్షుడు డివి శశికాంత్ రెడ్డి, క్యాలెండర్లను కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం కేవలం ఒక వేడుకగానే కాకుండా, ప్రజాసేవ పట్ల అంకితభావానికి ప్రతీకగా నిలిచింది.వైఎస్ జగన్ జీవితం ఎన్నో కష్టాలను ఎదుర్కొని, ప్రజల కోసం నిలబడి పోరాడిన ఒక స్ఫూర్తిదాయక ప్రయాణం. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన జన్మదిన శుభాకాంక్షలు అని ఎంపీ అవినాష్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. డివి శశికాంత్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.ప్రజల కోసం పని చేయడమే అసలైన నాయకత్వం అనే సందేశాన్ని ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ప్రతి కార్యకర్తకు గుర్తుచేసింది. వైఎస్ జగన్ చూపిన మార్గంలో నడుస్తూ, సమాజ హితానికి కృషి చేయాలనే సంకల్పాన్ని ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు వ్యక్తం చేశారు.

## నిరుపేదల పాలిట ఆశాకిరణం జగన్...

ప్రజా భూమి తొండూరు :



ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మది నాన్ని పురస్కరించుకొని ఉడవగండ్ల గ్రామం లో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం వైఎస్ఆర్సీపీ జిల్లా ఉపాధ్యక్షు డు డివి శశికాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉత్సాహంగా సాగింది.గ్రామంలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి, గ్రామ ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను మరింత శోభాయమానం చేశారు.ఈ సందర్భంగా డివి శశికాంత్ రెడ్డి మాట్లాడుతూ... వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిరుపేద సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగించారని అన్నారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి, రాష్ట్రంలో సామాజిక సమానత్వానికి బాటలు వేశారని కొనియాడారు.అమ్మఒడి, రైతు భరోసా, ఆరోగ్యశ్రీ, విద్యా దీవెన, వసతి దీవెన వంటి పథకాల ద్వారా కోట్లాది కుటుంబాలకు భరోసా కల్పించారని తెలిపారు. సంక్షేమ పాలనతో పాటు, పరిపాలనలో పారదర్శకత, ప్రజలకు నేరుగా లబ్ధి చేకూరే విధంగా పాలనను అమలు చేసిన నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు.గ్రామస్థులు కూడా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పట్ల తమ అభిమానాన్ని వ్యక్తం చేస్తూ, ఆయన ఆయురారోగ్యాలతో ఇంకా మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగ సభ్యులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నిశ్చల్ నాగిరెడ్డి

ప్రజాభూమి బ్యూరో అన్నమయ్య జిల్లా



లక్కిరెడ్డిపల్లి మండలంలో నాల్గవ రోజు జ పల్లెబాట కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ తో కలిసి రాయచోటి తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మంత్రి కుమారు డు మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి గ కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు త్వరగా అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. తెలుగుదేశం పార్టీతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజా సమస్యల కోసం కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు.పాలెం గొల్లపల్లి గ్రామం,చిన్నపోలువాండ్ల పల్లె, నడింపల్లి, ఎగువపల్లి,బురుజుపల్లి, హరిజ నవాడ, మామిడిగారిపల్లి లో విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకొని వారికి కావాల్సినటువంటి మౌలిక వసతుల త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. కొన్ని సమస్యలు ఫోన్ లో అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించారు.మామూలు గ్రామాల్లో నటువంటిని సెల్ టవర్ నిర్మించి ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరారు.ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండలాధ్యక్షుడు యనమల మదన్మోహన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్ఎండి షఫీ నాయక్,క్లస్టర్ ఇంచార్జ్ శంకరయ్య జయరాం, కోసంపేట సర్పంచ్ లక్ష్మినా రాయణ,దప్పేపల్లి సర్పంచ్ కేశవులు, సింగల్ విండో అధ్యక్షులు దేవానంద్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాజా పాపయ్య,మండ్ల రామాంజనేయులు,గన్నెప్ రాజు, బాబుల్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, ఉమా,ధర్మరాజు, బోనాలధన, మల్లీ, శంకర్, సాయి, రవిశంకర్ రాయల్, డీలర్ అన్వర్, సయ్యద్ మసూద్, పకీరయ్య, దళిత వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడుఓబులేసు, ప్రసాద్, కావాలి ఆంజనేయులు, కాల్వ ఆనంద్,మాజీ ఎంపీటీసీ గంగయ్య,హేమంత్, యోగాంజుల్ రెడ్డి, బీడిగాని రమణయ్య, గంగయ్య నాగసుబ్బయ్య నాయుడు, కదిరప్ప నాయుడు, పైడికాలవ ఓబులేసు, గురుస్వామి వెంకటేశ్వర్లు, తెలుగు యువత ధర్మారెడ్డి, బాలే పెద్ద రెడ్డయ్య యాదవ్, ఐ టి డి పి అధ్యక్షుడు రౌతు శివ శంకర్,సుబ్బారెడ్డి, కాజా, సిద్ధిక వెంకటాచలపతి, జనార్ధన్ రెడ్డి,చింతకుంటపల్లె బాబు, రామచంద్ర, కావలి కిరణ్, వెంకటనారా యణ, డీలర్ అన్వర్ భాష, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నగరిగుట్టలో ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు

### కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న వైకాపా నాయకులు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని నగిరిగుట్టలో 26వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీ ప్రసన్న, వైకాపా నాయకుడు పద్మనాభరెడ్డి ఆధ్వర్యంలో జగన్ జన్మదిన కేకును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునిసిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, మాజీ చైర్మన్లు చిన్నప్ప, రసూల్, చంద్రమౌళి లు పాల్గొని వారు ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవరత్నాలతో పేదల తలరాతను మార్చడమే కాకుండా, రాష్ట్రం లో ప్రజలు ఎవరు ఇబ్బందులు పడకుండా ఇంటి వద్దకే రేషన్ బియ్యాన్ని ఆటోల ద్వారా పంపిణీ చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి అన్నారు. వృద్ధుల కు వాలంటీర్ల ద్వారా పెన్షన్ల పంపిణీ చేసిన ఘనత కూడా జగన్ దే అన్నారు. ఈ కార్యక్ర మంలో గంగిరెడ్డి, కనక, శ్రీరాములు, నాగరాజు, తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ రథసారధి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి

### లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి నివాసంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య జిల్లా

రక్తదానం మరొకరికి ప్రాణదా నమని, సంక్షేమ రథసారధి మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ఇంత పెద్ద ఎత్తున యువత పాల్గొని విజయవంతం చేయడం ఆనందదాయకమని లక్కిరెడ్డిపల్లె మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిభిరంకు ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి నివాసంలో ఆదివారం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 53వ పుట్టినరోజు సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, మాజీ ఎంపీటీసీలు , మాజీ సర్పంచులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. యువత పెద్ద ఎత్తున పాల్గొని రక్త దానం చేయడంతో పాటు జగన్కు జేజేలు పలికారు. వెయ్యి మందికి పైబడి మాంసాహారం తో కూడిన అన్నదాన కార్యక్రమాన్ని ఎంపీపీ సుదర్శన్ రెడ్డి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి, ఎంపీపీ సుదర్శన్ రెడ్డి,మాజీ ఎంపీపీ రెడ్డయ్యలకు వైయస్సార్ సిపి నాయకులు దుశ్యాలు వాళ్లతో సత్కరించి గజమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి మీడియా తో మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా పేద ప్రజల కోసం అనునిత్యం పరి తపిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసిన ప్రియతమ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ప్రజలు నేటికీ తమ గుండెల్లో పెట్టుకుని తన తండ్రి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కి సమానంగా స్థిరస్థాయిగా నిలిచిపోయారు అన్నారు. దేశంలోనే అందరి మన్ననలు పొందుతూ చిన్న వయసులోనే గొప్ప పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మరెన్నో పుట్టిన రోజులు జరుపుకొని మరో మారు ఈ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రిగా రావాలని వారు ఆకాంక్షించారు. అనంతరం ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తాము తలపెట్టిన రక్తదాన శిబిరానికి ఇంత పెద్ద విశేష స్పందన లభించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సుబ్బారాయుడు, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఎంపీటీసీ సభ్యులు దస్తగిరి, లక్ష్మీనారాయణ, జగన్మోహన్ రెడ్డి, శంకర్ నాయుడు, సర్పంచులు వెంకటనారాయణ రెడ్డి, రెడ్డయ్య, జనార్దన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,వెంకటరమణ, రమణయ్య, మహేంద్ర బాబు, వలి, చెంద్రాయుడు, బిసి యువ నాయకులు లల్లు యాదవ్, గంగమ్మ ఆలయ మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ షాజహాన్, ఫారుక్,మాజీ సర్పంచులు భువనేశ్వర్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి, రామకృష్ణయ్య, సుబ్బరాజు, నాగేంద్ర, దుర్గయ్య, వెంకటాద్రి నాయుడు, ఉప సర్పంచ్లు రాజారెడ్డి, రాజబాబు, చిన్నప్ప, రఫీ, నరేష్, వైయస్సార్సీపి మైనార్టీ నాయకులు చాన్ బాషా,నబి, జాకీర్, బాబ్జాన్, మన్సూర్, ఇర్షాద్, సద్దాం, అల్తాఫ్, హర్షద్, షేక్షావలి, సెల్వరాజ్ , తోటం శెట్టి వరుణ్ కుమార్, రఘునాథ, వైయస్సార్ సిపి నాయకులు దిన్నపాటి గజేంద్రారెడ్డి, దప్పేపల్లి సిద్ధారెడ్డి, అన్నమయ్య జిల్లా పబ్లిక్ సిటీ వింగ్ కార్యదర్శి తోపురెడ్డి మల్రెడ్డి,, వైయస్సార్సీపి యూత్ వింగ్ అధ్యక్షుడు జగన్నాథ నాయుడు, వైయస్సార్ సిపి నాయకులు జై చంద్ర రెడ్డి, వెంకట్రాం రెడ్డి, డప్పేపల్లి రవి రెడ్డి, శంకర్ రెడ్డి, మల్ రెడ్డి, శివ మళ్ల ప్ప నాయుడు, గంగయ్య, పురుషోత్తం, శివమల్లప్ప నాయుడు, మల్లేష్ నాయుడు, ప్రభాకర్, కొండా ఓబుల్ రెడ్డి, హరినాథ, మాజీ డీలర్ రాంబసిరెడ్డి, బాలకృష్ణారెడ్డి, మాజీ డీలర్ రాజారెడ్డి, సిద్దయ్య, సురేంద్ర రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, రెడ్డయ్య రాజు, చంద్రమోహన్, భార్గవ రాజు, ఎంపీ వెంకట్రామరాజు, సుబ్బరాజ, మన్సూర్, రామయ్య, సౌకత్ అలీ, రాఘవ, ఖలీల్, ఫయాజ్ అహ్మద్, నాగేంద్రబాబు, కృష్ణారెడ్డి, ధర్మా రెడ్డి, రవి రెడ్డి, పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు , అంధులకు,అన్నదానం

ప్రజాభూమి పులివెందుల



లింగాల మండలం ఇప్పట్ల గ్రామ సమీపంలో ఉన్న లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 54వ జన్మదిన వేడుకలను రాష్ట్ర సోషల్ మీడియా జాయింట్ సెక్రెటరీ కొంగనపల్లె విజయ్ కుమార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని, కేక్ కట్ చేసే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్ హాజరై విజయ్ కుమార్ ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి వృద్ధులకు పంపిణీ చేశారు. అనంతరం వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాజశేఖర్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు. అంధులకు అన్నదానం పులివెందుల పట్టణంలోని శ్రీనివాస థియేటర్ సమీపంలో ఉన్న వీరనారాయణ అంధుల ఆశ్రమం లో స్టేట్ సోషల్ మీడియా జాయింట్ సెక్రటరీ కొంగనపల్లి విజయకుమార్, కలందర్ ల ఆధ్వర్యం లో శనివారం వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి హాజరై విజయకుమార్, కలందర్ లు ఏర్పాటుచేసిన కేక్ ను కట్ చేసి అంధులకు పంపిణీ చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ జగన్ జన్మదినాన్ని పురస్కరించుకొని వృద్ధులకు ,అంధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నా రు. జగన్మోహన్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని దేవుని ప్రార్థించినట్టు వారు తెలిపారు.

## ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు ..మహిళలకు చీరలు పంపిణీ

ప్రజాభూమి, పులివెందుల




వైయస్ జగన్ మోహన్ రెడ్డిని సీఎం చేసేందుకు ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని లింగాల మండల కన్వీనర్ అంబకపల్లె బాబు రెడ్డి,మండల రైతు అధ్యక్షులు సారెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి లు అన్నారు ఆదివారం మండలం లోని గుణకన పల్లె గ్రామంలో ఉప సర్పంచ్ సూర్యనారాయణ రెడ్డి,సుబ్బారెడ్డి, విశ్వనాథ రెడ్డి ల ఆధర్వంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కన్వీనర్ బాబు రెడ్డి,మండల రైతు అధ్యక్షులు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలు హాజరై చిన్నారులు, నాయకులతో కలిసి జన్మదిన కేకును కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు అనంతరం వారు ఏర్పాటు చేసిన చీరలను మహిళలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ వైకా పా పాలనలో దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ప్రజలకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, అభివృద్ధి




ప్రదాతగా వైయస్ జగన్మో హన్ రెడ్డి నిలిచారని, ప్రజలకు సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్రంలో ఒకేసారి 17 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టిన ఒకే ఒక్క నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. అలాగే వాటర్ గ్రిడ్ పనులకు దాదాపు 480 కోట్లు నిధులతో మంచి నీటి పథకాన్ని ప్రవేశ పెట్టిన జలధాత జగన్ మోహ న్ రెడ్డి అన్నారు. అలాంటి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరల సీఎం చేసేందుకు ఇప్పటికే ప్రజలు సంసిద్ధం అయ్యారని వారు తెలిపారు. అనంతరం గ్రామంలో కోర్ కమిటీ సమావేశాన్ని నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ షఫీ, కొండా రెడ్డి, మునిరెడ్డి, అబ్జర్వర్ జగన్ రెడ్డి, అంబకపల్లి గంగి రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, కేతిరెడ్డి ప్రసాద్ రెడ్డి వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు

-పేర్ల పార్థసాదిరెడ్డి

ప్రజాభూమి ,వేముల



పోలియో చుక్కలు పుట్టిన బిడ్డనుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లలు ప్రతి ఒక్కరు వేయించుకోవాలి, మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా పిల్లలకు పోలియో చుక్కలు వేసినా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారధి రెడ్డి మాట్లాడుతూ పోలియో వైరస్ వల్ల వచ్చే అంటూ వ్యాధి అని ఈ వ్యాధి వల్ల వచ్చే అంటూ వ్యాధులన్నీ పోలియో రహిత సమాజం కోసం ప్రతి బిడ్డ నిండు జీవితానికి రెండు చుక్కల పోలియో వ్యాక్సినేషన్.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాభూమి, వేంపల్లి

మండలంలోని అలిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకళ్ళుకేక్ కట్ చేసి వైఎస్ జగన్మోహన్ రెడ్డి , కి జన్మదిన



శుభాకాంక్షలు తెలిపిన గ్రామ , నాయకులు పుట్టినరోజు సందర్భంగా అలిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ వేంపల్లి, చంద్రశేఖర్ రెడ్డి , మాజీ ఎంపిటిసి వేంపల్లి వెంకటనారాయణ రెడ్డి వి రామకృష్ణారెడ్డి ఎంపీటీసీ ప్రదీప్ కుమార్ రెడ్డి , మాజీ ఎంపిటిసి గంగయ్య వి, గంగాధర నాగేంద్ర జెడి వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు గ్రామ ప్రజలు ఈ పుట్టినరోజు జరుపుకోవడం జరిగినది.

## మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా గండి క్షేత్రంలో ప్రత్యేక పూజలు

ప్రజాభూమి, చక్రాయపేట




మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గండి క్షేత్రంలోని ప్రసిద్ధ శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో దేవస్థాన కమిటీ సభ్యులు మధు, సాగర్, శ్రీనివాసులు రెడ్డి ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మధు, సాగర్, శ్రీనివాసుల రెడ్డి ల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో చేపట్టారు. స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పుష్పాలంకరణలు నిర్వహించి, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు, ప్రజా సేవలో మరింత బలంగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేసిన నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. భవిష్యత్తులోనూ ఆయన ప్రజల కోసం పోరాటంలో ముందుండాలని స్వామివారి ఆశీస్సులు ఉండాలని వారు ఆకాంక్షించారు.

## సామాజిక బాధ్యతగా పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

ప్రజాభూమి బ్యూరో అన్నమయ్య జిల్లా



సామాజికత బాధ్యతగాపోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ పేర్కొన్నారు ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు డాక్టర్లు ఎస్. నజియా మెహతాబ్, సుమలత లతో కలసి పిల్లలకు పోలియో చుక్కలు వేశారుఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రేమ గా పెంచుకుంటున్న మన చిన్నారుల భవిష్యత్తు బంగారుమయం కావాలంటే వారి ఆరోగ్యం పదిలంగా ఉండాలంటే కచ్చితంగా పుట్టిన ప్రతి బిడ్డ నుండి 5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేపించుకోవాలనీ అన్నారుఈ కార్యక్రమం లో కో కన్వీనర్ అహ్మద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

### - జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె



పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని, అందుకు ప్రతి ఒక్కరూ పాటు పడాల్సిన అవసరం ఉందని జనసేన పార్టీ నేత డా.దాసరి రవిశంకర్ అన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలు వేయిద్దామని, భావితరాన్ని నిలబెడుదామన్నారు. పిల్లల ఆరోగ్య రక్షణకు, అంగ వైకల్య నిర్మూలనకు పోలియో చుక్కలు అవసరమన్నారు. అలాగే పోలియో చుక్కలు వేయించలేక పోతే ఈనెల 22,23 తేదిల్లో వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయనున్నట్లు రవిశంకర్ తెలిపారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు

ప్రజాభూమి,పులివెందుల



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం లో భాగంగా పులివెందుల పట్టణం నగరిగుట్ట లోని శ్రీనివాస అభ్యుదయ పాఠశాలలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు చిన్నారులకు ఆదివారం పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమం లో ఏ ఎన్ ఎం లు చిలకమ్మ, సునీత, ఆశా కార్యకర్తలు రమీజా, రమణమ్మ, అంగన్వాడీ కార్యకర్త మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి

పోలియో రెండు చుక్కలు నిండు జీవితానికి భరోసా

ప్రజాభూమి,పులివెందుల



పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పిలుపుని చ్చారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా కౌన్సిలర్ రాజశేఖరరెడ్డి ఎంపీ నివాసానికి చేరుకొని తన కుమారుడికి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి చేతులు మీదుగా పోలియో చుక్కలు వేయించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ 5 సం.ల లోపు చిన్నారులకు అంద రూ బాధ్యతగా పోలియో చుక్కలను వేయించాలని ఆయన కోరారు. చిన్నా రు లకు పోలియో చుక్కలు వేయించి పోలియో మహమ్మారి నుండి చిన్నారు లను కాపాడుకుందాం అని, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి,చైర్మన్ వరప్రసాద్, పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ నాగేంద్ర ప్రసాద్, వైకాపా నాయకులు ప్రతాప్ రెడ్డి, శివరామ కృష్ణారెడ్డి,కనక పాల్గొన్నారు.

## పెరవలి సభను విజయవంతం చేసిన అందరికీ కృతజ్ఞతలు



**మంత్రి కందుల దుర్గేష్**

**నిడదవోలు ప్రజా భూమి ప్రతినిధి**

నిడదవోలు నియోజకవర్గం పెరవలిలో జరిగిన అమరజీవి జలధార వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అతి తక్కువ సమయంలో అహర్నిశలు పనిచేసి పెద్ద ఎత్తున విజయవంతం చేసిన ప్రభుత్వ యంత్రాంగానికి, పోలీస్ సిబ్బందికి, స్థానిక ప్రజా ప్రతినిధులకు, కూటమి నాయకులు కార్యకర్తలకు, జన సైనికులు, వీర మహిళలకు, మీడియా ప్రతినిధులు, సిబ్బందికి .. మరి ముఖ్యంగా ప్రజానీకానికి మంత్రి కందుల దుర్గేష్ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అందరి ఉత్సాహం, కేరింతలు, ఈలలతో సభకు నిండుదనం వచ్చిందన్నారు.. కార్యక్రమం ఆద్యంతం అద్భుతంగా జరిగిందని తెలిపారు. అందరి ప్రోత్సాహం కూటమి ప్రభుత్వంపై ఎల్లవేళలా ఇలాగే ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏదైనా అసౌకర్యం కలిగితే మన్నిస్తారని ఆశిస్తున్నానన్నారు. ప్రజలందరూ తనకు ఎప్పటికీ ముఖ్యమే.. మీ అభిమానం అండతోనే గెలిచాను.. ఆ గెలుపే తనను ఎమ్మెల్యేగా, మంత్రిగా ప్రజాక్షేత్రంలో నిలబెట్టాయన్నారు. ఆ గెలుపే దార్శనికుడైన సీఎం చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో సభ్యుడుగా ఉండడానికి కారణమైంది.. ఆ గెలుపే ఈరోజు పెరవలి లో బహిరంగ సభ ఏర్పాటు కావడానికి, డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ సభకు రావడానికి కారణాలయ్యాయన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు రానున్న రోజుల్లో కూడా ఇలాంటి కార్యక్రమాల్లో మరింత ఉత్సాహవంతంగా పాల్గొంటారని కోరుకుంటున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజాసేవకుడిలాగా పని చేస్తానని మరొకసారి హామీ ఇచ్చారు.. తనపై విశ్వాసం ఉంచి కోరిన వెంటనే ఇంత పెద్ద ప్రాజెక్టుకు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమాన్ని నిడదవోలు నియోజకవర్గం పెరవలి గ్రామంలో ఏర్పాటు చేసినందుకు, మీ విలువైన సమయాన్ని ఉభయ గోదావరి జిల్లాల ప్రజల కోసం కేటాయించినందుకు డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ కు మంత్రి దుర్గేష్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.. ఉభయ గోదావరి జిల్లాల దశాబ్దాల కలను నెరవేర్చిన డిప్యూటీ సీఎం తమకు దైవంతో సమానమన్నారు.. తమరు ఇచ్చిన ధైర్యం, స్ఫూర్తితో నూతన ఉత్సాహంతో ముందుకు వెళ్తామని తెలియజేస్తున్నానని వెల్లడించారు. ఈ క్రమంలో నిడదవోలు నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తానని ప్రజలందరికీ భరోసా ఇచ్చారు... ఎక్కడెక్కడ నుండో సభకు తరలివచ్చిన ప్రజానీకానికి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభిమానులకు సభలో మీరంతా చూపించిన మహోన్నత అభిమానానికి మరొకసారి కృతజ్ఞతలు అని మంత్రి దుర్గేష్ ఆనందం వ్యక్తం చేశారు.

## జర్నలిజంలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పేందుకు సీఆర్ మీడియా అకాడమీ కృషి.




**అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్.**

**ముగిసిన పునశ్చరణ తరగతులు.**

**హాజరై వారికి సిఆర్ అకాడమీ ద్వారా సర్టిఫికెట్ ప్రధానం.**

**రామచంద్రపురం,ప్రజాభూమి ప్రతినిధి.**

జర్నలిజంలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పేందుకు సి.ఆర్ మీడియా అకాడమీ ద్వారా ప్రయత్నాలు




చేస్తున్నామని అకాడమి ఛైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ అన్నారు. ఈమేరకు ఆదివారం రామచంద్రపురం వి. ఎస్.ఎం ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో రెండోరోజు జరిగిన పునశ్చరణ తరగతులు కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ప్రముఖులు, సీనియర్ జర్నలిస్టులు ద్వారా నిర్వహించే పునశ్చరణ తరగతుల అంశాలను అవగాహన చేసుకోవడానికి ప్రయత్నించాలని ఆయన కోరారు. నేర్చుకోవాలనే తపన కలిగివుండడమే జర్నలిస్టుగా మనల్ని నిలబెడుతుందని ఆయన అన్నారు."క్రైమ్ రిపోర్టింగ్ లో మెలకువలు" అంశంపై శ్రీశైలం రమేష్ మాట్లాడుతూ సమాజం రెండో పార్శ్వాన్ని ఎత్తి చూపేవి "క్రైమ్ వార్తలు" అని అన్నారు. వీటివల్ల సమాజానికి పరోక్షంగా మేలు జరుగుతుందని అన్నారు. మంచి పదాలతో ఆసక్తికరంగా రాస్తే పాఠకులు చదువుతారని అన్నారు. వార్తలు వ్రాసేటప్పుడు కచ్చితత్వాన్ని అలవరుచుకోవాలి సూచించారు. సమాజానికి రెండో కోణంలో క్రైమ్ వార్తలను చూపించాలని,మైనర్ల నేరవార్తలు రాసేటప్పుడు వారి పేర్లను రాయవద్దని ఆయన సూచించారు. డెవలప్మెంట్ జర్నలిజం అంశం పై మాట్లాడిన డా. జి కొండలరావు అభివృద్ధిని వివరించడం కూడా జర్నలిజంలో భాగమేనన్నారు. ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా మనదేశానికి ప్రపంచంలో గుర్తింపు వుందన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం వంటిరంగాల్లో చోటు చేసుకున్న అభివృద్ధిని ఎప్పటికప్పుడు రేడియో, దూరదర్శన్ లు ప్రజలకు వివరించాయన్నారు.

**"ఫీచర్ రైటింగ్"** :వార్తా కథనాలురాసే విధానాన్ని సీనియర్ పాత్రికేయులు అన్నవరపు బ్రహ్మయ్య వివరించారు. ప్రతీ విషయాన్ని దృశ్యంగా వివరించడమే కథ అని అన్నారు. మనవల్ల యేమవుతుందిలే అనే భావన వదిలిస్తే, మనలో సృజనాత్మకత పెరుగుతుందని ఆయన అన్నారు. అధ్యయనాన్ని పెంచుకోవడం వల్ల సబ్జెక్ట్ లపై అవగాహన పెరుగుతుందని అన్నారు. ఇందుకోసం ప్రతి ప్రజారచయితలకు (విలేకరులు) శోధనతో సాధన సాధ్యమవుతుందని అది అందరికీ అవసరమని గ్రామీణ ప్రాంతాల్లో తిరిగి అధ్యయనం చేసిన నాడు మంచి వార్తాకథనాలు వ్రాయవచ్చునని అన్నారు.జర్నలిస్టులు, డెస్కు మధ్య సమన్వయం చాలా అవసరమని డెస్కుతో సమన్వయం రూరల్ రిపోర్టింగ్ లో మెలకువలు అంశం పై మాట్లాడిన డెస్క ఇన్చార్జి దేవగళ్ళ రామకృష్ణ పేర్కొన్నారు. కరోనా అనంతరం పేజీల సంఖ్య తగ్గడం వల్ల వార్తల సంఖ్య తగ్గిందని ఆయన తెలిపారు. జర్నలిస్టులు రాసే ప్రత్యేక కథనాలు వారి శైలిని ప్రభావితం చేస్తాయని ఆయన పేర్కొన్నారు.పునశ్చరణ తరగతుల ముగింపు సందర్భంగా జర్నలిస్టులకు సి.ఆర్. మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్, సీనియర్ పాత్రికేయులు ఎం. శ్రీరామమూర్తి ఇక్కడ పునశ్చరణ తరగతులకు హాజరైన వారందరికీ సి ఆర్ మీడియా అకాడమీ ద్వారా సర్టిఫికెట్ లు అందజేశారు.

## హసన్ బాధ లో సర్పంచ్ సతీష్ రావు చేతుల మీదుగా పోలియో చుక్కలు.



**రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.**

ఆదివారం అంతర్జాతీయ పోలియో దినం సందర్భంగా ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ భారత ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం చేపట్టిన పోలోయో చుక్కలు వేసే కార్యక్రమంలో రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామ సర్పంచ్ సతీష్ రావు చేతుల మీదుగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసారు. సచివాలయంలో ఆరోగ్య సిబ్బంది,ఏ.ఎన్.ఎం. వెంకటరమణ ఆధ్వర్యంలో "ప్రతీసారి రెండు చుక్కలు పోలియో పై నిరంతరంగా విజయం"కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, చింతపల్లి వీరభద్రరావు విచ్చేసి అప్పుడే పుట్టిన పిల్లలు నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. గ్రామంలో 149 మంది పిల్లలకు గాను 135 పిల్లకు పోలియో చుక్కలు వేసినట్లు ఏ.ఎన్.ఎం వెంకటరమణ తెలిపారు.ఈ కార్యక్రమంలో వి.ఆర్.ఓ.నరహరశెట్టి సత్తిబాబు, ఆరోగ్య, అంగన్వాడీ,రెవిన్యూ సిబ్బంది,వార్డు సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు యధావిధిగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**కలెక్టర్:ఆర్. మహేష్ కుమార్**

**అమలాపురం, ప్రజాభూమి ప్రతినిధి.**



ప్రజలకు అత్యంత చేరువుగా సుపరిపాలన అందించే దిశగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, డివిజనల్, మున్సిపల్ జిల్లా స్థాయిలలో నిర్వ హించడం జరుగుతో%శీ%దని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 22 వ తేదీ సోమవారం యధావిధిగా స్థానిక కలెక్టరేట్ గోదావరి భవన్ నందు జిల్లాస్థాయిలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జిల్లాస్థాయి అధికారులు ఉదయం 10 గంటలనుండి 1 గంట వరకు నిర్వహించడం జరుగుతుం దన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజల దృష్టికి మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా సత్వర సేవలను అందిస్తోందన్నారు. సోమవారం యధాప్రకారం అన్ని స్థాయిల్లో కూడా ప్రజా ఫిర్యాదుల వేదిక కార్య క్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.దీని ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల కార్యాలయాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించ వచ్చునని అలాగే, ఇంటి నుంచే ఆన్లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం%ఎవవఎశీయిఎ. ఖజా.స్త్రశీజ.ఱఅ% ను అందు బాటులో ఉంచిందని అదేవిధంగా ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే, 1100 టోల్ ఫ్రీ సంబర్కు కాల్ చేయవచ్చునన్నారు. ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, నమయానుకూలంగా పరి ష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని అర్జీదారులు గుర్తించి పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకొలను విఆర్ పురం మండలం రేకపల్లి వైఎస్సార్ విగ్రహం వద్ద మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు పుట్టినరోజు కేకును కట్ చేసి అందరికి పంచారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆర్టిఐ విభాగం జిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ మాట్లాడుతూ మన ప్రియతమ నాయకులు జగన్మోహన్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని, మరల ఆయనను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా మనమందరం చూడాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రతి కార్యకర్త కూడా పట్టుదలతో పనిచేసి 2029 వ సంవత్సరంలో జరగబోవు అసెంబ్లీ ఎన్నికలలో మరల మన జగనన్నను ముఖ్యమంత్రి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు పిట్ట రామారావు, బంధం విజయలక్ష్మి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నియోజకవర్గ ఐటిఐ విభాగం అధ్యక్షులు ముత్యాలు, గౌతమ్ ప్రభాకర్ సీమల కాంతారావు, మోడం నరేష్, సుమన్, బొర్రా రామారావు, ముత్యాల జయరాజ్, పలివెల పవన సాయి, చీమల భవాని శంకర్, చింటూ, మడకం. కన్నయ్య, రేఖపల్లి ఎస్సీ కాలనీ యూత్ చొక్కనపల్లి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కలు వేయిద్దాం భావి తరాన్ని నిలబెడదాం.

**ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.**



మీరు మీ పిల్లలకు వేయించే రెండు పోలియో చుక్కలు మీ పిల్లల సంపూర్ణ ఆరోగ్యానికి వెలుగు దివ్వెలు అని, పోలియో చుక్కలు వేయిద్దాం భావి తరాన్ని నిలబెడదాం అని జడ్పీటీసీ వాళ్ల రంగారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్, ఏ ఎస్ డి ఎస్ సంస్థ అధినేత వి గాంధీ బాబు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ములకాల సాయికృష్ణ అన్నారు. ఆదివారం మండల వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్స్ పోలియో చుక్కల మందు కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల వద్ద, ఐసిడిఎస్ అంగన్వాడీ కేంద్రాల వద్ద, వివిధ ప్రధాన కూడలి వద్ద, పాపికొండల టూరిజం బోట్ పాయింట్ వద్ద పల్స్ పోలియో చుక్కల మందు కార్యక్రమాన్ని ఆరోగ్య శాఖ వారి ఆద్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పోలియో చుక్కల మందు పిల్లలకు వేయించుకుండా నిర్లక్ష్యం చేస్తే! భవిష్యత్ లో పిల్లలు అంగవైకల్యం బారినపడి నరకం అనుభవిస్తారని, పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.

## చిన్నారులకు పోలియో చుక్కలు వేయించండి

**యు.కొత్తపల్లి ప్రజా భూమి**



చిన్నారులు తప్పకుండా పోలియో చుక్కలు వేయించుకోవాలని కూటమి నాయకులు తెలిపారు. ఆదివారం వాకతిప్ప గ్రామంలో నిర్వహిస్తున్న పోలియో చుక్కల కార్యక్రమాన్ని పరిశీలించారు. తొలిత టిడిపి నాయకులు గుండ అప్పారావు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పేనుబోతుల వీరబాబు, మామిడి మల్లిబాబు, పిల్లి సత్యనారాయణ, గుబ్బల కాశి, జ్యోతుల శివ, మేడిశెట్టి దుర్గా, రాజేష్, పిల్లి శ్రీను, ప్రసాద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు

## పేదలకు దుప్పట్లు పంపిణీ

**యు. కొత్తపల్లి ప్రజా భూమి**



వైసీపీ నాయకులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జయంతి సందర్భంగా ఆదివారం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. వాకతిప్ప గ్రామంలో వైసీపీ పార్టీ కార్యాలయంలో కేకులు కట్ చేసి పుట్టినరోజు వేడుకలను మండల వైసీపీ అధ్యక్షుడు ఆనాల సుదర్శన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైసీపీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్ రావు చిన్నారావు మాట్లాడుతు రాష్ట్రమంతా వైసిపి రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజు వేడుకలు రాష్ట్రంలో పల్లె పల్లె లో ఘనంగా నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాలని దొరబాబు, ఎంపీటీసీ రాయుడు విష్ణు, కుక్కల వెంకట్ రమణ, రాపర్తి శ్రీనివాస్, శాఖ నాని, గుండారపు అప్పాజీ, కొప్పిశెట్టి నాగేశ్వరరావు, కొండమూరి నాగేశ్వరరావు, బైరెడ్డి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## పోలియో మహమ్మారిని తరిమికొడదాం

**మన పిల్లలకు అండగా నిలుద్దాం.**

**మండల జనసేన అధ్యక్షులు బొండా వెంకన్న.**

**కాజులూరు,ప్రజాభూమి ప్రతినిధి.**



ఆరోగ్యవంతమైన సమాజం కోసం పోలియో మహమ్మరిని తమిరికొడదామని జనసేన పార్టీ అధ్యక్షులు బొండాడ వెంకన్న కోరారు . ఆదివారం పల్స్ పోలియో దినోత్సవం సందర్బంగా కోలంక గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన పాల్గొని గ్రామానికి చెందిన తొమ్మిది నెలల బొండా తాన్వి సీతా శృతి అనే చిన్నారికి పోలియో సుక్కలు వేశారు . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల నిండు జీవితానికి మరచిపోకుండా రెండు పోలియో చుక్కలు వేయించాలని కోరారు .ఈ కార్యక్రమంలో దూడల రామగంగాధరరావు, ఎంఎన్ఎమ్ పి.శిరీష, సిహెచ్ఓ పి.విజయశ్రీ, ఆశావర్కర్లు బి.నాగలక్ష్మి, కె.వీరవేణి తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించిన డా. కె. బాలరాజు

**మామిడికుదురు, ప్రజాభూమి ప్రతినిధి.**



మామిడికుదురు మండలం నగరం ప్రైమరీ హెల్త్ సెంటర్ వద్ద డాక్టర్. కె. బాలరాజు ఆధ్వర్యంలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. పలు గ్రామాల ప్రజలు చంటి పిల్లలను ఉదయాన్నే ప్రైమరీ హెల్త్ సెంటర్ కు తీసుకుని రావడం జరిగింది. చంటి పిల్లలను ఎంతో జాగ్రత్తగా డాక్టర్ కే. బాలరాజు మరియు ఏ.ఎన్.ఎం. కె. చంద్ర కుమారి పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్ మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్



**జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఆదేశాల మేరకు**

**జిల్లాలోని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్**

**అమలాపురం, ప్రజాభూమి ప్రతినిధి.**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) రాహుల్ మీనా ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీ షీటర్లను స్టేషన్లకు పిలిపించి వారికి ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా నిరోధించి రౌడీ షీటర్లు పాత నేర చరిత్రను విడిచిపెట్టి, మంచి జీవనం గడిపేలా వారికి మార్గనిర్దేశం చేసారు.చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే, కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టంగా హెచ్చరించారు.నేరాలకు దూరంగా ఉంటూ గౌరవప్రదమైన జీవనోపాధిని ఎంచుకోవాలని వారికి సూచించడం జరిగింది.ఎస్పీ రాహుల్ మీనా మాట్లాడుతూ, "జిల్లాలో ఎలాంటి అసాంఘీక శక్తులు, రౌడీయిజం, గూండాయిజంలకు తావు లేకుండా చూస్తాము. నేరాలకు పాల్పడే వారిపై, పాత నేరాలను పునరావృతం చేసే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని ఈ కౌన్సిలింగ్ ద్వారా వారు తమ ప్రవర్తనను మార్చుకుంటారని ఆశిస్తున్నామని తెలిపారు.

## చిన్నారులకు రక్షణ కవచంగా పోలియో చుక్కల మందు

**అమలాపురం, ప్రజాభూమి ప్రతినిధి.**



నవజాత శిశుఆరోగ్యభద్రత, ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు రక్షణ కవచంగా పోలియో చుక్కల మందు వేయించాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పట్టణ పరిధిలోని ఈ. డ బ్ల్యూ. ఎస్ కాలనీ నందు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు చిన్నారులకు పోలియో చుక్కల మందు వేసే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు చిన్నా రులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాల్సిందిగా రాష్ట్ర ప్రభు త్వం పోలియో కొరకు ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తల్లిదండ్రుల ను ఆయన కోరారు. ఈ వైరస్ ముఖ్యంగా నాడీ వ్యవస్థపై దాడి చేస్తుందని. దీనివల్ల శాశ్వత పక్షవాతం వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఒక్కోసారి ఈ వైరస్ శ్వాస కోశ కండరాలపై ప్రభావం చూపి ప్రాణాపాయానికి కూడ దారితీయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ దివాకర్ ఆరోగ్య కేంద్రం వైద్యులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి 2025 జాతీయ వినియోగదారుల దినోత్సవ వేడుకలు

**అమలాపురం, ప్రజాభూమి ప్రతినిధి.**



జాతీయ వినియోగదారుల దినోత్సవం-2025 వేడుకలు నేటి నుండి స్థానిక మండల పరిధిలోని సమనస గ్రామంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నందు మధ్యాహ్నం రెండు గంటల నుండి నిర్వహించనున్నట్లు జిల్లా పౌరసరఫరాల అధికారి అడపా ఉదయ భాస్కర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి. హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన హృదయపూర్వకంగా ఆహ్వాని స్తున్నట్లు తెలిపారు.ఈ దినోత్సవాన్ని సముచిత రీతిలో జరుపుకోవడానికి మరియు వినియోగదారుల హక్కులు మరియు బాధ్యతల గురించి ప్రజల్లో అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం వివరాలుమధ్యాహ్నం 2 గంటలకు జిల్లా వినియోగదారుల వ్యవహారాలు పౌర సరఫరాల అధికారి స్వాగత ప్రసంగం,మధ్యాహ్నం 2.15 నుండి 2.40 వరకు విని యోగదారుల స్వచ్ఛంద సంస్థలచే అవగాహన ప్రసంగాలు,మధ్యాహ్నం 2.40 నుండి 2.45 వరకుఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రిన్సి పాల్ ప్రసంగం మధ్యాహ్నం 2.45 నుండి 3.15 వరకు వినియోగదారుల స్వచ్ఛంద సంస్థలు లేవనెత్తిన సమ స్యలకు లైన్ డిపార్ట్మెంట్ జిల్లా అధికారుల ప్రతిస్పందన సమాధానాలు మధ్యా హ్నం 3.15 నుండి 3.25 వరకు జిల్లా పౌర సరఫరాల అధికారి కీలక ప్రసంగం,మధ్యాహ్నం 3.25 నుండి 3.35 వరకు జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రసంగం 3. 35 నుండి 3. 45 వరకు సన్మాన మధ్యాహ్నం 3.45 నుండి 4.00 వరకుజిల్లా స్థాయి విజేతలకు బహుమతుల పంపిణీ 4.00 గంటలకు ధన్యవాదాల తీర్మానం ఉంటుందన్నారు.తూనికలు కొలతలు విభాగం, ఆహార భద్రత విభాగం, ఔషధాల విభాగం, ఔషధ నియంత్రణ విభాగం మరియు కాలుష్య నియంత్రణ బోర్డులచే అవగాహన ప్రదర్శన.అవగాహన ఫ్లెక్సీలు: రవాణా శాఖ, %ఝూూ=ఆజ%, మున్సిపల్ కమిషనర్, అమలాపురం, రవాణా శాఖ, సోలార్ ఎనర్జీ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరే షన్, డిపిఓ ద్వారా స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర. కార్యక్రమాలు ఉంటాయని ఆయన ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా కొత్తపేట పంచాయతీ 87వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట.**

కొత్తపేట - కొత్తపేట పంచాయతీ ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. 1939 డిసెంబర్ 21న ఏర్పాటైన కొత్తపేట పంచాయతీ 86 వసంతాలు పూర్తి చేసుకుని 87వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఆదివారం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు.




ఈ సందర్భంగా కొత్తపేట పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ బూసి జయలక్ష్మి భాస్కరరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. గ్రామాభివృద్ధికి పంచాయతీ చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాసరావు, ముత్యాల బాబ్జి, మిద్దె ఆదినారాయణ, గనిశెట్టి వీరేష్, కడలి భీమేశ్వరరావు, చిక్కం హనుమంతు, కాశి ధనరాజు, తమ్మన సాయి ప్రసాద్, శీలం సూర్య చంద్రరావు, సీతారామరాజు, ముద్రగడ ఫణి, కుడుపూడి సత్తిబాబు, బూసి విష్ణుమూర్తి, అన్యం మునేస్ రావు, జోగి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

ఏలూరు,పశ్చిమగోదావరి 6

సోమవారం 22 ,డిసెంబర్ 2025


## నేడు జరిగే అటల్-మోదీ సుపరిపాలన యాత్రను జయప్రదం చేయండి

**ప్రజా భూమి ప్రతినిధి, వేలేరుపాడు**



భారతరత్న మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 22, వ తేదీన ఏలూరులోని జిల్లా కేంద్రంలో జరగనున్న భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్. మాధవ్ పర్యటనను విజయవంతం చేయాలని వెలేరుపాడు మండల బీజేపీ అధ్యక్షులు ఓలేటి, బాలకృష్ణ పిలుపు నిచ్చారు,ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఒలేటి. బాలకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి సారె. బాబ్జి మాట్లాడుతూశతజయంతోత్సవాలలో భాగంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహావిష్కరణ కార్యక్రమం ఏలూరు ఆశ్రం ఆసుపత్రి సమీపంలోని నేషనల్ హైవే ని ఆనుకొని ఉన్న ప్రాంతంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ తో పాటు తమిళనాడు రాష్ట్ర మాజీ అధ్యక్షులు అన్నామలై ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని, విగ్రహావిష్కరణ అనంతరం ఆటోనగర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణంలో బహిరంగ సభ ఉంటుందని,22వ తేదీన జనసేన టిడిపి కూటమి ఆధ్వర్యంలో అత్యధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు, అభిమానులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు, ఈ యొక్క కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సారే, బాబ్జి, తపన ప్రతినిధి బద్దుల, శివరామ్ ప్రసాద్, మాజీ మండల అధ్యక్షులు ములకలపల్లి, నరసింహారావు, ఆర్ ఎం పి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## 20 29లో వైయస్ఆర్ ప్రభుత్వమే

**నేటి నుండి కష్టపడాలి**

**నియోజకవర్గ కన్వీనర్- విజయరాజు**

**ప్రజా భూమి ప్రతినిధి, కామవరపుకోట**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను కామవరపుకోట మండల అధ్యక్షులు రాయంకుల సత్య నారాయణ ఆధ్వర్యంలో, నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కామవరపుకోట బస్ స్టాండ్ వద్ద వై యస్ ఆర్ గారి విగ్రహం దగ్గర కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమానికి చింతలపూడి నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ కంభం విజయరాజు ముఖ్య అతిథిగా పాల్గొని నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కటింగ్ చేసారు. అనంతరం మాట్లాడుతూ 2029 ఎలక్షన్ దృష్టిలో పెట్టుకుని అందరం సమిష్టిగా కలిసి పనిచేసి జగన్ ని మళ్ళీ రాష్ట్ర ముఖ్యమంత్రిని చేయాలని అందుకు అందరూ సంసిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ టౌన్ అధ్యక్షులు సత్యనారాయణ, పాతూరు ఎంపీటీసీ ఉపాధ్యక్షురాలు తమ్మిశెట్టి గిరిజ సుబ్రహ్మణ్యం, మేడంకి చిన్న, ఎంపీటీసీ కన్నబాబు, సుబ్రమణ్యం, నానాది సాగరు, ప్రసాదు, ఆధ్వర్యంలో వందలాది మంది కార్యకర్తలు పాల్గొని జై జగన్ నినాదాలతో బస్టాండ్ ప్రాంతంలో దద్దరిల్లిపోయింది. ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలు మాలలు వేసి నివాళులర్పించారు.

## సనాతన హైందవ ధర్మ సంస్కృతిని పరిరక్షించుకోవాలి

**శ్రీ దత్త సాయి పీఠాధిపతి శ్రీ శ్రీ అనఘనంద స్వామి పిలుపు**

**ప్రజా భూమి ప్రతినిధి, జీలుగుమిల్లి**



సనాతన హైందవ ధర్మ సంస్కృతిని పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత నేడు ఎంతైనా ఉందని, గడప లోపల కులం,గడప దాటితే మనందరం హిందువులం, అనే హిందూ భావన బలపడాలని మన మునులు ఇచ్చిన వేద విజ్ఞానాన్ని ప్రతి ఒక్కరు అందుపుచ్చుకొని మన ఇతిహాసాలు రామాయణం, భారతం, భగవద్గీత.. లను.. ప్రతి ఒక్కరూ చదివి,అవగాహన చేసుకుని,.. భావితరాలను తీర్చిదిద్దుటకు.. హిందూ సంఘటన కోసం.. దేశం, ధర్మం కోసం... హిందువులందరూ ముందుకు రావాలని... కామయ్యపాలెం శ్రీ దత్త సాయి పీఠాధిపతి శ్రీ శ్రీ అనఘా నంద స్వామీజీ పిలుపునిచ్చారు. నేడు జీలుగుమిల్లి మండలం దర్భ గూడెంలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జిల్లా సంఘ్ చాలక్ గద్ద మణుగు సత్యనారాయణ అధ్యక్షతన, “హిందూ ధర్మ సమ్మేళనం” కార్యక్రమానికి ముఖ్య వక్త గా విచ్చేసి స్వామీజీ మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా వక్త శ్రీమతి శారద మాట్లాడుతూ స్వధర్మం ఆచరణలో మాతృమూర్తులు ముందుకు రావాలని తమ పిల్లలకు,సంస్కృతి, సంప్రదాయాలు నేర్పించాలని సత్సంగల ద్వారా ధార్మిక చైతన్యాన్ని నింపాలని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ ప్రతినిధి సిహెచ్ పివి మూర్తి మాట్లాడుతూ, ఆర్ఎస్ఎస్ శతాబ్ది సందర్భంగా..” పంచ్ పరివర్తన “ అనే ఐదు సూత్రాల కార్యక్రమాలతో సంఘ్ ప్రజల్లోకి వెళుతోందని, హిందూ సంఘటనయే ఆర్ఎస్ఎస్ యొక్క లక్ష్యమని నిరంతరం దేశభక్తి, క్రమశిక్షణ, జాతీయత, నైతికత, చాలా తప్పరు తనకు శ్రమిస్తున్న ఆర్ఎస్ఎస్ కు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. సభా ప్రాయంలో వివిధ కార్యక్రమాలు నిర్వహింప చేశారు.

## పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతం

**ప్రజా భూమి ప్రతినిధి ఆగిరిపల్లి**



ఆగిరిపల్లి మండల పరిధిలోని ఆగిరిపల్లి, ఈదర, సగ్గూరు గ్రామాల ప్రాథమిక వైద్యశాలల పరిధిలో నిర్వహించిన పోలియో డ్రాప్స్ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహన్‌రావు, డాక్టర్ సునందకుమారి, డాక్టర్ మంజులాదేవి మాట్లాడుతూ, తమ వైద్యశాలల పరిధిలో ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలియో బూతులను గ్రామ సర్పంచ్‌లు, కూటమి నాయకులు కలిసి ప్రారంభించారని పేర్కొన్నారు. ఆదివారం పోలియో చుక్కలు వేయించుకోలేని పిల్లల కోసం సోమవారం, మంగళవారం రోజుల్లో మండల వ్యాప్తంగా డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించి చుక్కలు వేస్తామని తెలిపారు.ఆగిరిపల్లిలో బస్టాండ్ సెంటర్ వద్ద, రామమందిరం వద్ద నిర్వహించిన పోలియో డ్రాప్స్ కార్యక్రమాన్ని సర్పంచి లక్ష్మీ విక్టర్ బాబు, మడుపల్లి గోపాల్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, పోలియో రహిత సమాజమే లక్ష్యమని, ఐదు సంవత్సరాల లోపు చిన్నారులందరికీ తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. చిన్నారుల ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, హెల్త్ అసిస్టెంట్లు, హెల్త్ సూపర్వైజర్లు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా వర్కర్లు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా సత్య దేవుని వ్రతాలు

**3వేల కళాశాలతో వ్రతాలలో పాల్గొన్న భక్తులు**

**ప్రజా భూమి ప్రతి నిధి పాలకొల్లు**



పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో ఉభయగోదావరి జిల్లాల గోవింద మాల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సామూహిక సత్యనారాయణ వ్రతాలు కన్నుల పండుగగా జరిగింది. 3000 మంది భక్తులు పాల్గొని వ్రతాలు చేశారు. అన్నవరం నుంచి వచ్చిన అర్చక స్వాములు వ్రతాలను చేయించారు. వ్రతాలు కు అత్యంత అద్భుత




స్పందన లభించింది. ఈ కార్యక్రమాలకు మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, తదితరులు హాజరయ్యారు. కార్యక్రమాలు ఉభయ గోదావరి జిల్లాల గోవింద మాల కమిటీ అధ్యక్షులు కెవిఆర్ కృష్ణ వర్మ, మేడికొండ శ్రీనివాస్,కటారీ నాగేంద్ర కుమార్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ స్వామి ప్రసాద వితరణ,అఖండ అన్న సమారాధన నిర్వహించారు.

## పోలియో చుక్కలు వేయించడం తల్లిదండ్రులు బాధ్యతగా తీసుకోవాలి

**బిజెపి మండల కార్యదర్శి - లక్ష్మణ్**

**ప్రజా భూమి ప్రతినిధి, జీలుగుమిల్లి**



పోలియో చుక్కలు వేయించడం పిల్లల తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ అన్నారు. స్వర్ణ వారి గూడెం పంచాయతీలోని పాములు వారి గూడెం లోని ఐటీడీఏ ప్రాథమిక పాఠశాలలో పోలియో చుక్కలు వేసే కార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్ నూప వెంకటేశ్వరరావు సమక్షంలో పాల్గొన్నారు. ప్రాణాంతకమైన వ్యాధుల నుండి బయటపడాలి అంటే ప్రాథమిక దశలోని సరి అయిన సమయంలో పోలియో చుక్కలు వేయించాలని ఆయన అన్నారు. ప్రభుత్వ భాగస్వామ్యంలో పిల్లల తల్లిదండ్రులు కూడా విధిగా పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 39 మంది పిల్లలను గుర్తించామని వారందరికీ పోలియో వేయించినట్లు చెప్పారు. అంగన్వాడి టీచర్ గుజ్జు సరస్వతి, ఆశా వర్కర్ ను పా వరలక్ష్మి, ఆయమ్మ సోయం వెంకటలక్ష్మి, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కోట టిడిపి అధ్యక్షులుగా కోనేరు మోహన్

**ప్రజా భూమి ప్రతినిధి, కామవరపుకోట**



కామవరపుకోట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా కోనేరు గార్డెన్స్ అధినేత కోనేరు మోహన్ కృష్ణా చేత ఈరోజు చింతలపూడి శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ ప్రమాణం స్వీకారం చేపించారు. ఆయనతో పాటు పట్టణ ప్రధాన కార్యదర్శిగా బిరుదుగడ్డ రాజేష్, మండల ప్రధాన కార్యదర్శిగా గోరీక సతీష్, మండల ఉపాధ్యక్షులుగా నూతి రాటాలు ప్రమాణ స్వీకారం చేసిన వారిలో ఉన్నారు.మోహన్ కృష్ణా మాట్లాడుతూ పార్టీ బలోపేతనికి పార్టీ సీనియర్స్ సలహాలు తీసుకుని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కామవరపుకోటలోని పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ల గెలుపుకోసం కృషి చేస్తాను అని తెలిపారు.

## చిన్నారులకు పోలియో చుక్కలు వేయిద్దాం, పోలియో రహిత సమాజం నిర్మిద్దాం

**మాజీ ఎమ్మెల్సీ అంగర**

**ప్రజాభూమి ప్రతి నిధి,పాలకొల్లు**




పాలకొల్లు మున్సిపల్ కార్యాలయం వద్ద, దేశాలమ్మ గుడి వద్ద రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలోపల్స్ పోలియో కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ పాలకొల్లు పట్టణ టిడిపి అధ్యక్షులు గండేటి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలని అన్నారు. గండేటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పోలియో చుక్కలు 5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ వేయించుటవలన అంగవైకల్యాన్ని తరిమికొటొచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి పి నరేష్ కుమార్. డాక్టర్ చంద్రశేఖర్. డాక్టర్ మణి త్యాగి. ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు. మున్సిపల్ సిబ్బంది డి ఈ కే రాజశేఖర్. ఆర్ ఐ బద్రీనాథ్. సానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్.హెల్త్ ఎడ్యుకేటర్ సీతామాలక్ష్మి. సూపర్వైజర్ కడలి సత్తిబాబు. పెచ్చెట్టి బాబు. బిరుదు కోట సోమశేఖర్. పొట్నూరి శ్రీను.తులా రామలింగేశ్వర రావు.బేరం సత్యనారాయణ. మజ్జి వెంకటరమణ. ధనాని సూర్య ప్రకాష్. సిడగం సూరిబాబు. కొల్లి కొండ ప్రసాదు. రోటరీ అధ్యక్షులు కోసూరి ఆనంద రామకృష్ణంరాజు, కార్యదర్శి పోతబత్తుల సత్యనారాయణ, కోశాధికారి గన్నాబత్తుల శ్రీనివాసరావు, ముచ్చర్ల సంజయ్. షేక్ పీర్ సాహెబ్. చందక రాము. కావలి నగేష్. రావాడసతీష్. ఆరుమెల్లి సురేష్. జవ్వాజి కళ్యాణ్. కిరణ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**ప్రజాభూమి ప్రతి నిధి,పాలకొల్లు**




పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు లోలో మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు స్థానిక వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేకును కోసి అందరికి పంపిణీ చేశారు. రక్త దాన శిభిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గున్నం నాగబాబు, చెల్లెం ఆనంద్ ప్రకాష్, ఎడ్ల తాతాజీ, దత్తాత్రేయ వర్మ, డీటీడీసీ బాబు, ఖండవల్లి వాసు ,చెగొండి సూర్య ప్రకాష్,ఎన్ గోవింద్ రాజుల నాయుడు, మద్దా చంద్ర కళ,కోరాడా శ్రీనివాస్, పి పెద్ది రాజు,చెన్ను విజయ్,తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితులకు సంపూర్ణ న్యాయం జరగాలి.

**సిద్దు మాదిగ.**

**ప్రజాభూమి, వేలేరుపాడు**



పోలవరం ప్రాజెక్టు కారణంగా సర్వం కోల్పోయే ప్రతి ఒక్కరికి సంపూర్ణ న్యాయం జరగాలని ఎమ్మార్పీఎస్ పోలవరం నియోజకవర్గం ఇన్చార్జి విస్సంపల్లి సిద్దు మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారంమండలం లోని ఎర్ర బోరు గ్రామం లో ఎమ్మార్పీఎస్ ముంపు మండలాల కన్వీనర్ గాడిద ఉమామహేశ్వరరావు మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎమ్మార్పీఎస్ %ఏ% ఎంఎస్పి రాష్ట్ర నేత, పోలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ విసంపల్లి సిద్దు మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన పోలవరం ప్రాజెక్ట్ లో నిర్వాసితులైన ఎస్సీ ఎస్టీ బీసీ అర్హులైన అందరికీ ఆర్ అండ్ ప్యాకేజీ వర్తింపచేయాలని, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తరపున సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నామన్నార, ఇదే సందర్భంలో ఎమ్మార్పీఎస్ వెలేరు పాడు మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులుగా తుంగ శ్రీనివాస మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిద్దు మాదిగ తెలిపారు.మరియు మాదిగ మహిళా సమాఖ్య ఏలూరుపాడు మండల అధ్యక్షురాలుగా కోవాలా శ్రావణి మాదిగను, ఉపాధ్యక్షురాలుగా తుంగ నాగమణి మాదిగను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి నరసాపురం ఎమ్మార్పీఎస్ మండల నాయకులు పరసా అశోక్ మాదిగ, శివకాశి పురం ప్రొద్దుటూరు రమేష్ మాదిగ, ఎర్ర బోరు నుండి సాయికిరణ్ మాదిగ, పెంటా రావు మాదిగ, కొవ్వాల నరసింహారావు మాదిగ, ప్రశాంత్ మాదిగ, కాకాని వెంకటేశ్వర్లు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ జగన్ జన్మదిన వేడుకలు

**ప్రజా భూమి ప్రతినిధి ఆగిరిపల్లి**



ఏలూరు జిల్లా ఆగిరిపల్లి బస్టాండ్ సెంటర్లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలు వైయస్సార్సీపీ మండల నాయకులు పామర్తి నరసింహారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో తిరిగి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమే రానుందని, ఇందుకు పార్టీ శ్రేణులంతా సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో కూడా వైయస్సార్సీపీ శ్రేణులు జన్మదిన వేడుకలు నిర్వహించారు.

## ఓణీల ఫంక్షన్ లో పాల్గొన్న శాసనసభ్యులు బాలరాజు

**ప్రజాభూమి ప్రతినిధి, జీలుగుమిల్లి**



జీలుగుమిల్లి మండలం తాటి ఆకుల గూడెం గ్రామంలో తొంట వెంకటేశ్వరరావు కుమార్తెల ఓణీల ఫంక్షన్‌కు హాజరై ఆశీర్వదించిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను ఆత్మీయంగా అభినందించి, నూతన జీవన ప్రయాణం సుఖసంతోషాలతో సాగాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పసుపులేటి రాము, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి

**శాసనసభ్యులు - బాలరాజు**

**ప్రజా భూమి ప్రతినిధి, జీలుగుమిల్లి**



ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని జీలుగుమిల్లి మండలం కామయ్యపాలెం గ్రామంలో శ్రీ రామచంద్ర మిషన్ వారి ఆధ్వర్యంలో హార్ట్‌ఫుల్‌నెస్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ధ్యానం మనసుకు ప్రశాంతతను అందించడమే కాకుండా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని, నేటి ఒత్తిడితో కూడిన జీవనశైలిలో ప్రతి ఒక్కరూ ధ్యానాన్ని అలవాటు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ధ్యానం ద్వారా వ్యక్తిగత జీవితం మాత్రమే కాక సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, గ్రామ అధ్యక్షులు బండారు అనిల్ కుమార్, జీలుగుమిల్లి సొసైటీ అధ్యక్షులు సరిపెల్లి సత్యనారాయణ రాజు, అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, కూటమి నాయకులు గూడెల్లి లక్ష్మీనారాయణ, గూడపాటి అరుణ్ కుమార్, బండారు ధనబాబు, టీడీపీ మండల అధ్యక్షులు పానుగంటి శ్రీనివాస్,తోట బాలు,
వెల్నెస్ సెంటర్ కోఆర్డినేటర్ బద్దె ముత్యాలరావు, జోనల్ ఇంచార్జ్ అప్పారావు, వాలంటీర్లు రావుల సత్యనారాయణ, బద్దె వెంకటేశ్వరరావు,రావుల సర్వేశ్వరరావు, పేరం ఐతమ్మ రాజు, కుసినే రవి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రానున్నది వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమే

**చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ జయరాజు**

**ప్రజా భూమి ప్రతినిధి, కామవరపుకోట**



రానున్నది వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమే అని వైఎస్ఆర్సిపి చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ కంభం విజయరాజు అన్నారు.వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన పురస్కరించుకుని అనేక కార్యక్రమాలు చేపట్టారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను జంగారెడ్డిగూడెం మండల/టౌన్ అధ్యక్షులు నాగేంద్ర , గుప్తా ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో వై యస్ ఆర్ విగ్రహం దగ్గర కేక్ కటింగ్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి చింతలపూడి నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ కంభం విజయరాజు , రాష్ట్ర కార్యదర్శి జెట్టి గురునాదరావు మరియు మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన నాగ లక్ష్మి ముఖ్య అతిదులుగా పాల్గున్నారు.నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కటింగ్ చేసిన అనంతరం మాట్లాడుతూ 2029 ఎలక్షన్ దృష్టిలో పెట్టుకుని అందరం సమిష్టిగా కలిసి పనిచేసి జగన్ ని మళ్ళీ రాష్ట్ర ముఖ్యమంత్రిని చేయాలని అందుకు అందరూ సంసిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా జంగారెడ్డిగూడెం పట్టణంలో మెగా రక్తదాన శిబిరమును ఏర్పాటు చేశారు.ఈ మెగా రక్తదాన మెగా శిబిరమును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన చింతలపూడి నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ కంభం విజయరాజు మరియు రాష్ట్ర కార్యదర్శి జెట్టి గురునాదరావు , అనంతరం పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు రక్త దానం చేశారు.రక్తదానం చేసిన నాయకులు, కార్యకర్తలు అభిమాను లను పార్టీ ఇంచార్జ్ కంభం విజయరాజు అభి నందించారు. మండలం నలుమూలల నుండి వేలాదిమంది పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## జగనన్న మరెన్నో పుట్టినరోజులు చేసుకోవాలి



**ప్రజా భూమి ప్రతినిధి, జీలుగుమిల్లి**

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని జీలుగుమిల్లి పంచాయితీ ప్రెసిడెంట్ సిరి జగదాంబ ఆశాభావం వ్యక్తం చేశారు. జీలుగుమిల్లి సెంటర్లో జగనన్న పుట్టినరోజు వేడుకలలో పాల్గొని ఆమె మాట్లాడారు. జీలుగుమిల్లి గ్రామ కమిటీ అద్వర్యంలోపంచాయతీ ప్రెసెడెంట్ చిర్రి జగదాంబ ఉప సర్పంచ్ కుసుమ వెంకట్ , టౌన్ ప్రెసిడెంట్ చిట్టిబొమ్మ శ్రీనివాస్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ కుమ్మరి నాగేంద్ర, మాజీ ఉపసర్పంచ్ కొప్పుల సత్యన్నారాయణ, రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ సెక్రటరీ ప్రేమ్ కుమార్, రాష్ట్ర ఆర్ టి ఏ సెక్రటరీ తగరం రాంబాబు, జిల్లా యువజన కార్యదర్శి కొప్పుల ప్రసాద్, మండల ఆర్టిఏ అధ్యక్షులు గుమ్మల్ల దుర్గారావు,జీలుగుమిల్లి సోషల్ మీడియా కన్వినర్ బొంతు రవీంద్ర (జేమ్స్), మండల ప్రధాన కార్యదర్శి గంగుల రమేష్, గ్రామ కమిటీ సభ్యులుపోలుకొండ నరసింహ, సునీల్, వంశీ, కనకరాజు, సత్యం , సీతయ్య, సునీల్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని జగన్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.

## పోలియో రహిత సమాజమే లక్ష్యం

**పోలియో దినం సందర్భంగా పిల్లలకు పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**

**ప్రజా భూమి ప్రతినిధి, జీలుగుమిల్లి**




జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు గ్రామంలో పోలియో దినం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, “పోలియో వంటి ప్రాణాంతక వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి తల్లి-తండ్రి బాధ్యతగా పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి. ఆరోగ్యవంతమైన భవిష్యత్ కోసం ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి” అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోజనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము,అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీనివాస్,తోట బాలు,డిప్యూటీ డీఎంహెచ్‌ఓ సురేష్,జిల్లా మలేరియా అధికారి, కురం ప్రసాదు,ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాభూమి
అనంతపురం,శ్రీసత్యసాయి 7
సోమవారం 22 ,డిసెంబర్ 2025

## జననేత జన్మదినం..జగమంతా సంబరం..

ప్రజాభూమి, పుట్లూరు.



రాష్ట్ర ముఖ్యమంత్రి వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి 53వ పుట్టినరోజు సందర్భంగా శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త మాజీ మంత్రి డాక్టర్ శైలజానాథ్ ఆధ్వర్యంలో స్థానిక దుగుమర్రి రోడ్డులోని గంగమ్మ గుడి సమీపంలో ఉన్నటువంటి ఎస్వీ ఫంక్షన్ హాల్ లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. నిర్వాహకులు సైతం ఊహించని విధంగా ఆదివారం ఉదయం నుండే నియోజకవర్గ వ్యాప్తంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలిరావడంతో రక్తదాన శిబిరం ప్రాంతం మొత్తం కార్యకర్తలతో కిక్కిరిసిపోయింది. జగనన్న పుట్టినరోజు సందర్భంగా మండలాల్లో రక్తదాన శిబిరం 570 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి, శింగనమల సమన్వయకర్త,సాకే శైలజానాథ్ పాల్గొనారు.ఈ సందర్భంగా వారు మట్లాడుతూ జగనన్న పుట్టినరోజును కేక్ కట్ చేసి జరుపుకోవడం కంటే, ప్రాణాలను కాపాడే సేవా కార్యక్రమాలతో జరుపుకోవడమే నిజమైన గౌరవం అని పేర్కొన్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్ల అందజేయడం జరిగింది. సేవాభావం కలిగిన వారికి ప్రోత్సాహం కావడంతో పాటు, సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని ఆయన తెలిపారు. అధికారంలో ఉన్నా లేకపోయినా జనం వైయస్ జగన్ వెంటే ప్రజలకు మేలు చేసేది జగన్ ఒక్కడే. కోట్లాది మంది జగన్‌పై ఆ నమ్మకం పెట్టుకున్నారు. అందుకే తన ఐదేళ్ల పాలనలో అందరికీ మేలు చేశారు. ఎంతవరకు మేలు చేయాలో అంతవరకు చేశారు. రాజకీయాల్లో ఐదేళ్లు అనేది ఎక్కువేం కాదు. ఏదో ఆశించి వైయస్ జగన్ సహాయం చేయరు. తన వలన ఎంత మేరకు మేలు చేయాలా అనే నిత్యం ఆలోచిస్తూ ఉంటారు.జగనన్న పాలనలో సేవ, మానవత్వం, ప్రజల పట్ల బాధ్యతే ప్రధాన లక్ష్యమని, అదే భావంతో ఈ రక్తదాన శిబిరం నిర్వహించామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజవర్గంలోని 6 మండల కన్వీనర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొనారు

## క్రీడల్లో గెలుపు, ఓటమిలు సహజం

**నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.**

ప్రజాభూమి, ధర్మవరం



క్రీడల్లో గెలుపు ఓటేములు సహజమని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం ప్రకారం శ్రీ సత్యసాయి జిల్లాస్థాయి ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల క్రీడా పోటీలు ధర్మవరం మండల విద్యాశాఖ అధికారులు గోపాల్ నాయక్, రాజేశ్వరి దేవి ఆధ్వర్యంలో సత్య కుమార్ యాదవ్ ప్రతినిధి అయిన హరీష్ బాబు గారు ఆర్డిటి గ్రౌండ్ ధర్మవరంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ హరీష్ బాబు గారు మాట్లాడుతూ గెలుపు ఓటమిలో సహజంగా ప్లేయర్స్ తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా మంత్రి తరపున అందరికి శు భాకాంక్షలు తెలియజేస్తూ రాష్ట్రస్థాయిలో పోవు టీం కి శుభాకాంక్షలు తెలియజేశారు.శ్రీ సత్య కుమార్ యాదవ్ తరపున మీకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు . అనంతరం ఎంఈఓ గోపాల్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులందరూ విద్యలో భాగంగా ఆటలు కూడా ఉండాలని విద్యార్థులు ఆటను స్పోర్ట్స్ గా ఆడి విద్యార్థులకు నేర్పించాలని, ఉపాధ్యాయులను కూడా మానసిక ఆనందాన్ని కలిగించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్జీఎఫ్ లక్ష్మీనారాయణ, ధర్మవరం మండల కోఆర్డినేటర్ స్వరూప, రమేష్, నాగరాజు పాల్గొన్నారు. ముఖ్యంగా శ్రీ సత్యసాయి జిల్లాలోని పెనుగొండ కదిరి పుట్టపర్తి ధర్మవరం డివిజన్ నుండి నాలుగు టీంలు పాల్గొన్నాయి. 4 టీం లో ధర్మవరం కదిరి టీం ఫైనల్ కి చేరుకున్నాయి అని తెలిపారు. వీరిలో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ధర్మారం టీం నుండి వెంకటేష్ నాయక్, కదిరి టీం నుండి ఆనంద నాయక్ గెలుచుకున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకరించిన అందరికీ కూడా ఎంఈఓ గోపాల్ నాయక్ జిల్లా విద్యాశాఖ అధికారి తరపు న ధన్యవాదాలు తెలియజేశారు.

## నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు.

**పుట్లూరు సర్పంచ్ రామిగాళ్ల ఓబులేసు.**

ప్రజాభూమి, పుట్లూరు.



మండల కేంద్రంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు ఎంతో మేలు అనిపుట్లూరు సర్పంచ్ రామిగాళ్ల ఓబులేసు అన్నారు .ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో రహిత సమాజాన్ని నిర్మించవచ్చని, నిండు జీవితానికి ఈ రెండు చుక్కలు అత్యవసరమని పేర్కొన్నారు. పల్స్ పోలియో కార్యక్రమాల్లో భాగంగా 5 ఏళ్ల లోపు ప్రతి బిడ్డకు వ్యాక్సిన్ వేయించి, దేశాన్ని పోలియో రహితంగా మార్చడంలో భాగస్వాములు కావాలని కోరారు. ఐదు సంవత్సరాలలోపు చిన్నారులు తప్పకుండా పోలియో చుక్కలు వేసుకోవాలని కోరారు. రెండు చుక్కల పోలియో చిన్నారుల జీవితాన్ని మారుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టివేత

ప్రజాభూమి, పుట్లూరు.



పుట్లూరు మండలంలోని నారాయణరెడ్డి పల్లి వద్ద ఆదివారం అక్రమంగా తరలిస్తున్న పిడిఎఫ్ బియ్యాన్ని తరలిస్తున్న బొలెరో వాహనాన్ని సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే నార్పలకు చెందిన రాగే ఆంజనేయులు మరియు డ్రైవర్ మహేంద్ర గత వారం రోజుల నుంచి పుట్లూరు మండలంలోని చుట్టుపక్కల గ్రామాలలోని జనాలు వద్దకు వెళ్లి పిడిఎస్ బియ్యాన్నితక్కువ ధరకు తీసుకొని వాటిని ముదిగుబ్బ కు తరలిస్తుండగా అందులో ఉన్న 26 బస్తాల బియ్యమును సీజ్ చేసి కేసు నమోదు చేయడమైనది

## అయ్యప్ప మాలధారులకు అన్నదానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని బెంగళూరు రోడ్డులో వెలసిన అయ్యప్ప స్వామి సన్నిధానంలో ఆదివారం వైకాపా నేత గుడ్డంపల్లి వేణు రెడ్డి, కట్లభాష ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధారులకు అన్నదానం నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని తొలుత అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత దేవాలయంలో విరాట్ ను వివిధ రకాల పుష్పాలతో, ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం వేణు రెడ్డి, కట్ల భాష అన్నదానాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్పిపి సీనియర్ నాయకులు నక్కలపల్లి శ్రీరామ్ రెడ్డి, జిల్లా యూత్ విభాగం అధ్యక్షులు లోకేష్ల వార్డ్ ఇన్చార్జ్లు అంబేద్కర్ నగర్ నవీన్, ఎరుకల శంకరయ్య, నాయకులు మనోజ్, చిరు తదితర ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత శిబిరానికి యన్.యస్.పి.ఆర్ విద్యార్థిని

ప్రజాభూమి, హిందూపురం టౌన్



స్థానిక ఎస్.ఎస్.పి.ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బిఏ ప్రథమ సంవత్సరం చదువుతున్న జీ. ఫరీదా జాతీయ సమైక్యతా శిబిరానికి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రగతి పేర్కొన్నారు. సోమవారం నుండి ఈ నెల 28 వరకు తెలంగాణ రాష్ట్రం, మల్కాజ్ గిరి జిల్లాలోని యమ్. యల్. ఆర్. ఇంజనీరింగ్ కళాశాలలో వారం రోజులు పాటు జరిగే ఈ జాతీయ సమైక్యతా శిబిరంలో యస్. కే. యూనివర్సిటీ యన్.యస్.యస్ విభాగం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరుపున పాల్గొని రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలపై చర్చా గోష్టి లు,సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థిని వివరిస్తారన్నారు. కళాశాలలో జరిగే అనేక ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో చాలా కాలంగా యన్ యస్ యస్ వాలంటీర్ గా చురుకుగా పాల్గొంటున్నందున ఎస్ కే యూ ఎం ఎస్ ఎస్ విభాగం ఫరీదాను ఎంపిక చేశారన్నారు. కళాశాల యన్ యస్ యస్ వాలంటీర్ గా, జాతీయ సమైక్యతా శిబిరానికి ఎంపికైన విద్యార్థినిని ఐ క్యూ ఏ సీ కోఆర్డినేటర్ డా. శ్రీలక్ష్మి, అధ్యాపకులు డా. రవినాయక్, యన్ యస్ యస్ పి. ఓ. రంగనాయకులు, సీనియర్ అసిస్టెంట్ బి. నరసింహులు, కళాశాల సిబ్బంది, విద్యార్థిని సంరక్షకులు, పట్టణ ప్రజలు, సహచర విద్యార్థులు అభినందించారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి

**. గుర్రం శ్రీనివాసులు రెడ్డి**

**ధర్మవరంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు.**

ప్రజాభూమి, ధర్మవరంటీ



మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా నాయకులు, కార్యకర్తలు నిర్వహిస్తున్నారు. ధర్మవరం పట్టణంలోని పాండురంగస్వామి సర్కిల్ లొ ఉన్న వై యస్ ఆర్ విగ్రహం వద్ద వైసిపి పార్టీ యస్.సి – యస్.టి సెల్ నాయకుల ఆధ్వర్యంలో “కేక్ కట్ చేసి” ఆనందంగా సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ సెల్ నాయకులు చౌడప్ప దేవరకొండ రమేష్ మాట్లాడుతూ.. 2029 లొ వై యస్–జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ధర్మవరానికి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామనీ తెలిపారు. అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కునుతూరు గొపాల్, గుజ్జల బొమ్మన్న,సాకే వెంకటేష్, వెంకటరమణ స్వామి, బాలు, బాబయ్య, గుర్రం శ్రీనివాసరెడ్డి, గడ్డం కుళ్లాయప్ప, చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయి, చాంద్ బాషా, అమర్నాథ్ రెడ్డి, గోరకాటి పురుషోత్తంరెడ్డి, కత్తె పెద్దన్న, చెలిమి పెద్దన్న, యల్లయ్య,బుశెట్టి రామకృష్ణ, బాలం గోపాల్, షేక్ సుభాన్ బాష, సాదిక్ వలి, రామలింగ, సుబ్రమణ్యం, వెంకటరమణ,భార్గవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఐఈఎస్ లో ఆల్ ఇండియా 22వ ర్యాంక్ సాధించిన తాల్లూరి హరికృష్ణ

**హరికృష్ణను సన్మానించిన ధర్మవరం తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్**

**మరింత ఉన్నత స్థానానికి చేరి మంచి పేరు తేవాలని సూచన**

ప్రజా భూమి, ధర్మవరం



రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలం సిద్దరాంపురం గ్రామానికి చెందిన తాల్లూరు హరికృష్ణ ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీసెస్ లో ఆల్ ఇండియా లెవెల్ 22వ ర్యాంక్ సాధించారు. ఆత్మకూరు మాజీ జడ్పీటీసీ హనుమంతప్ప చౌదరి మనవడైన హరికృష్ణ అత్యుత్తమ ర్యాంక్ సాధించడంపై ధర్మవరం తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ హర్షం వ్యక్తం చేశారు. హరికృష్ణ 1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు అనంతపురంలోని శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో చదివారు. 8వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విజయవాడ శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో చదివారు. ఐఐటీ పరీక్షలో ఆల్ ఇండియాలో 1365వ ర్యాంకు సాధించారు. ఐఐటీ ఢిల్లీలో సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన అనంతరం కాలేజీ ప్లేస్మెంట్ లో మల్టీ నేషనల్ కంపెనీలో ఉద్యోగం సాధించారు. 2022 వరకు పుణె సిటీలో సివిల్ ఇంజనీర్ గా పని చేశారు. 2022 నుండి శాఖలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా కుప్పంలో విధులు నిర్వహిస్తూ, ఇంజనీరింగ్ సర్వీసెస్ ఎగ్జామ్ కోసం కష్టపడడారు. తాజాగా ఐఈఎస్ లో 22వ ర్యాంక్ సాధించారు. ఆల్ ఇండియా లెవెల్ ర్యాంక్ సాధించి సిద్దరాంపురం గ్రామం పేరును జాతీయ స్థాయిలో వినిపించేలా చేశారని గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. హరికృష్ణ తన తండ్రి వెంకటేశ్ ప్రసాద్, ఇతర కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులతో పాటు అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో పరిటాల శ్రీరామ్ ను కలిశారు. ఉత్తమ ర్యాంక్ సాధించిన హరికృష్ణను పరిటాల శ్రీరామ్ సన్మానించారు. రాప్తాడు నియోజకవర్గ పేరును జాతీయ స్థాయికి తీసుకెళ్లినందుకు అభినందించారు. భవిష్యత్ లో మరింత ఉన్నత శిఖరాలకు వెళ్లి జిల్లాకే మంచి పేరు తీసుకురావాలని శ్రీరామ్ సూచించారు.

## కంచుకోటను బద్దలు కొడదాం

**–జగనన్న జన్మదిన వేడుకల్లో దీపికా వేణురెడ్డి**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో హిందూపురం నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగరవేసి కంచుకోటలు బద్దలు కొడదామని నాయకులు కార్యకర్తలకు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త దీపిక, వైసీపీ నేత వేణు రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు వైసిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయ వద్ద జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త దీపిక, వేణు రెడ్డిలు నాయకులు కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి రక్తదానం చేశారు. అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని వైసిపి నాయకులు కట్ల భాష ఆధ్వర్యంలో నిర్వహించారు. అదేవిధంగా నాయకులు కార్యకర్తలు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో వేణు రెడ్డి మాట్లాడుతూ, గత 40 సంవత్సరాలుగా హిందూపురం ప్రాంత ప్రజలు టిడిపిని ఆదరిస్తున్నారని, హ్యాట్రిక్ సాధించిన నందమూరి బాలకృష్ణ ఈ ప్రాంత అభివృద్ధి ని ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. అభివృద్ధి సంక్షేమాన్ని బాలకృష్ణ పూర్తిగా విస్మరించి సినిమాలకే పరిమితమయ్యారని ఆరోపించారు. పాలనను పీఏల చేతిలోకి పెట్టి, ఓట్లు వేసి గెలిపించిన ప్రజల బాగోగులను బాలకృష్ణ గాలికి వదిలేశారని ఎద్దేవా చేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో హిందూపురం నియోజకవర్గంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా విజయం సాధించి మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని అధికార పార్టీ నాయకులు ఎన్ని అక్రమ కేసులు బనాయించిన ఏ ఒక్కరు కూడా అధైర్య పడకూడదని అందరికీ తమతో పాటు జగన్ మోహన్ రెడ్డి అండగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకురాలు మధుమతి రెడ్డి, కౌన్సిల్ వివక్ష నేత ఆసిఫుల్లా, చిలమత్తూరు ఎంపీపీ పురుషోత్తం రెడ్డి, పలువురు కౌన్సిలర్లు, సర్పంచులు, నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



స్వచ్ఛంద సంస్థలు చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని వైకాపా నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డి సూచించారు. ఆదివారం పట్టణంలోని సాయిరాం ఫంక్షన్ హాలు లో ఏ.హెచ్.ఓ. స్వచ్ఛంద సేవా సంస్థ తొలి వార్షికోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్వచ్ఛంద సేవ సంస్థలు తమ సేవా కార్యక్రమాలు సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. ముఖ్యంగా పేద వర్గాలను ఆదుకునేందుకు సహకరించాలన్నారు. మానవసేవయే మాధవసేవ అన్న నానుడికి అనుగుణంగా సేవా సంస్థలు పని చేయాలని సూచించారు. ఇందులో భాగంగా ఏ.హెచ్.ఓ సంస్థ చేస్తున్న సేవలను అభినందించారు. అనంతరం చిన్నపిల్లల పోటీలను వీక్షించి విజేతలకు బహుమతులంద చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకరయ్య, సేవా సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బీటీపీ ప్రాజెక్టు రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేసిన ఎంపీ అంబిక, విప్ కాలువ

ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి



బీటీపీ ప్రాజెక్టు పరిధిలోని రైతుల సాగు అవసరాల దృష్ట్యా, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ, ప్రభుత్వ విప్ రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు తో కలిసి ఆదివారం బీటీపీ ప్రాజెక్టు రిజర్వాయర్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి కుడి, ఎడమ కాలువలకు నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. ఎంపీ అంబిక మాట్లాడుతూ ఈ నీటి విడుదలతో బీటీపీ ఆయకట్టు కింద ఉన్న మొత్తం 12 వేల ఎకరాలలో ప్రస్తుతం 5 వేల ఎకరాలకు సాగునీరు అందుబాటులోకి వచ్చిందన్నారు. రబీ సీజన్‌లో రైతులు పంటలు సాగు చేసుకునేందుకు ఇది ఎంతో ఉపయోగకరమైనదిగా నిలవనుందన్నారు. కర్ణాటకలో కురిసిన భారీ వర్షాల కారణంగా భైరవాణి తిప్ప ప్రాజెక్టుకు సుమారు 5 టీఎంసీల నీరు చేరగా, బీటీపీ ప్రాజెక్టు సామర్థ్యం 2 టీఎంసీలు మాత్రమే కావడంతో మిగిలిన నీటిని కిందికి వదలాల్సి వచ్చిందన్నారు. భైరవాణి తిప్ప %–% బీటీపీ ప్రాజెక్టుల కుడి, ఎడమ కాలువల కింద పంటలు సాగు చేసే రైతులు నీటిని పొదుపుగా వినియోగించి అధిక దిగుబడి సాధించాలని ఈ సందర్భంగా రైతులకు విజ్ఞప్తి చేశాము. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజం నిర్మిద్దాం

**ఎంపీ అంబికా, కలెక్టర్ ఆనంద్**

ప్రజా భూమి, అనంతపురము ప్రతినిధి



రాష్ట్ర వ్యాప్తంగా నేడు ఆదివారం పల్స్ పోలియో దినం నిర్వహణలో భాగంగా అనంతపురం నగరంలోని కోర్టు రోడ్డులో ఉన్న నెహ్రూ పురపాలక ప్రాథమికోన్నత పాఠశాల నందు పలువురు 0– 5 సం.ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పోలియో రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించబడుతోందన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో, అంగన్వాడి కేంద్రాల్లో అందరూ 0–5 సం. లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో, ట్రాన్సిట్ ప్రాంతాల్లో పోలియో చుక్కలు వేసే కార్యక్రమం చేపట్టాం తల్లిదండ్రులు అందరూ ఈ రోజు సాయంత్రం లోపు వారి 0–5 సం.లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజం నిర్మిద్దాం అన్నారు. ఏదేని కారణం చేతనైనా పోలియా చుక్కలు వేసుకోకుండా మిగిలిపోయిన వారికి 22, 23 తేదీలలో వైద్య శాఖ సిబ్బంది గృహ సందర్శన చేసి పోలియో చుక్కలు వేసేలా చర్యలు తీసుకున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఈ.బీ దేవి, మునిసిపల్ కమిషనర్ బాలస్వామి, జిల్లా పల్స్ పోలియో ప్రోగ్రాం రాష్ట్ర పరిశీలకులు హేమంత్ కుమార్, డి ఐ ఓ శశిభూషణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు దుప్పట్ల పంపిణీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మానవ సంఘీభావ దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేశారు. సిద్ధ సమాధి యోగ, ఎస్కే యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం ప్రొఫెసర్ సదాశివరెడ్డి తదితరుల ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్, బస్టాండ్ తదితర ప్రాంతాల్లో నిరాశ్రయులుగా ఉన్న వారందరికీ దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశం అభివృద్ధి చెందుతున్నప్పటికీ నేటికీ ఎంతోమంది దురదృష్టవంతులు కూటికి, గూడుకు దూరంగా బహిరంగ ప్రదేశాలలో తలదాచుకుంటున్నారని పేర్కొన్నారు. సూగూరు ఆంజనేయ స్వామి దేవాలయం, వాల్మీకి సర్కిల్, చిన్న మార్కెట్, పరిగి బస్టాండ్, ప్రభుత్వ వైద్యశాల, చర్చి, ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాలను సందర్శించి చలికి వణికి పోతూ కునుకుకు దూరంగా ఉన్నటువంటి నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. మానవసేవయే మాధవసేవ అన్న నినాదానికి స్ఫూర్తి చెంది “నేడు మానవ సంఘీభవ దినోత్సవ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు నిర్వాహకులు తెలియజేశారు. హిందూపురం పట్టణానికి చెందిన దాదాపు 15 మంది కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని సుమారు 75 దుప్పట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవకులు, మాండలిక కవి, సడ్లపల్లి చిదంబ రెడ్డి, ఉపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, రచయిత సిద్ధగిరి శ్రీనివాస్, అధ్యాపకులు ఏటిగడ్డ అశ్వర్థ నారాయణ, రామాంజనేయులు, న్యాయవాది లక్ష్మి నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం ఏరియా ఆసుపత్రిలో హరీష్ బాబు చేతుల మీదుగా పోలియో చుక్కలు.

ప్రజాభూమి, ధర్మవరం



పోలియో నిర్మూలనే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పోలియో ఆదివారం కార్యక్రమం ఆదివారం ఉదయం ధర్మవరం పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు పాల్గొని, ఆసుపత్రికి వచ్చిన జననం నుండి 5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు పోలియో చుక్కలు స్వయంగా వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిల్లల భవిష్యత్తు ఆరోగ్యంగా ఉండాలంటే పోలియో వంటి ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షణ ఎంతో అవసరమని తెలిపారు. ప్రతి తల్లి%–%తండ్రి తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. పోలియో నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొంటూ, ఒక్క పిల్లవాడు కూడా పోలియో చుక్కలు మిస్ కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. జననం నుండి ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి రెండు చుక్కల పోలియో ఔషధం అందించడం ద్వారా దేశాన్ని పోలియో రహితంగా నిలిపే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని హరీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ధర్మవరం 14వ వార్డ్ కే. పీ. ఎన్. స్కూలులో పల్స్ పోలియో

ప్రజాభూమి, ధర్మవరం



శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని 14వ వార్డ్ లో ఉన్న కే. పీ. ఎన్. స్కూలులో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్స్ పోలియో సూపర్వైజర్ జి.రవీంద్ర మాట్లాడుతూ.. తమ తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పల్స్ పోలియో సూపర్వైజర్ జి. రవీంద్ర, 14వ వార్డ్ ఇంచార్జ్ ముత్యాలు, ఎ.ఎన్.ఎమ్. సంధ్యారాణి, ఆషా వర్కర్ లక్ష్మీదేవి, అంగన్వాడీ టీచర్ నిరోషా మరియు టీమ్ లీడర్లు భాగ్యలక్ష్మి, అభినయశ్రీ పాల్గొన్నారు.

## చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలు



ప్రజాభూమిప్రతినిధి - నగరి

ఐదేళ్లలోపు పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేసే కార్యక్రమం నగరి మున్సిపల్, మండల పరిధిలో నిర్వహించారు. వార్డు, గ్రామ సచివాలయాల వద్ద వైద్య సిబ్బంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మున్సిపల్ పరిధి చింతలపట్టెడలో మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం ఈ కార్యమంలో భాగంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మండలంలోని బుగ్గ అగ్రహారం సచివాలయం వద్ద సర్పంచ్ రవికుమార్ కార్యక్రమాన్ని ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఐదేళ్లలోపు పిల్లలందరినీ గుర్తించి పోలియో చుక్కలు వేయాలని వైద్యసిబ్బందికి సూచించారు.

## పోలియో మహమ్మారిని తరిమి కొడతాం

**- పల్స్ పోలియో కార్యక్రమంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపు**

**- నారాయణవనంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే**



ప్రజాభూమి ప్రతినిధి నారాయణ వనం

పోలియో మహమ్మారిని సమిష్టి గా తరిమి కొడతామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపునిచ్చారు.ఆదివారం నారాయణవనం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే ఆదిమూలం చేరుకొని చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం వైద్యులు ద్వారా ఎమ్మెల్యే బ్లడ్ ప్రెషర్ చెక్ చేసుకున్నారు. తదుపరి ఆసుపత్రి తో పాటు అంబులెన్స్ ను ఎమ్మెల్యే తనిఖీ చేశారు. అంబులెన్స్ కు కొత్త పెయింటింగ్ చేయించాలని ఎమ్మెల్యే స్థానిక వైద్య అధికారులకు సూచించారు. సత్యవేడు నియోజకవర్గంలో నేటి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, సిబ్బంది, అధికారులు, ప్రజాప్రతినిధులు కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్ లు, అభిమానులు పాల్గొన్నారు.



## రెండు చుక్కలతో జీవితాంతం రక్షణ

**పల్స్ పోలియో కార్యక్రమంలో నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్**



ప్రజాభూమిప్రతినిధి - నగరి

రెండు పోలియో చుక్కలతో పిల్లలకు జీవితాంతం రక్షణ కలుగుతుందని పల్స్ పోలియో కార్యక్రమంలో నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ అన్నారు.ఆదివారం పుత్తూరు ప్రభుత్వం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ప్రారంభించి, చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవిష్యత్ తరాల ఆరోగ్య రక్ష కోసం ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని తల్లిదండ్రులందరూ వినియోగించుకోవాలని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పిలుపునిచ్చారు.నియోజకవర్గ వ్యాప్తంగా 5 ఏళ్ల లోపు చిన్నారులకు చుక్కలు వేయడమే లక్ష్యమని తెలిపారు. పోలియో చుక్కలు వందశాతం సురక్షితమని, ఎటువంటి అపోహలు లేకుండా తల్లిదండ్రులు తమ పిల్లలకు వేయించాలని సూచించారు. పనులు ఉన్నా అశ్రద్ధ చేయకుండా, రెండు చుక్కలు, జీవితాంతం రక్షణఅని గుర్తించి, దగ్గర్లోని పల్స్ పోలియో కేంద్రాలకు వెళ్లి పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## వెల్డింగ్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



ప్రజాభూమిప్రతినిధి - నగరి

పనిచేయు వెల్డింగ్ కార్మికుల సమావేశం సీపీఐ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. వెల్డింగ్ వర్కర్స్ నాయకులు దాము అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. యూనియన్ అధ్యక్షులుగా వినోద్, కార్యదర్శిగా సురేష్, కోశాధికారిగా విజయ్. ఉపాధ్యక్షులుగా మస్తాన్, అరుణగిరి, రాజా, సహాయ కార్యదర్శులుగా ధనపాల్ యూసఫ్, కమిటీ సభ్యులుగా దాము, ఆనంద్, క్రాంతి, రాఘవ నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్, ఎఐటియుసి నాయకులు భాషా, ధనుష్ వెల్డింగ్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పల్స్ పోలియో విజవంతం:డాక్టర్ సుమంత్



ప్రజాభూమి:యర్రావారిపాలెం.

యర్రావారిపాలెం మండలం నెరబైలు పి హెచ్ సి పరిధి లో డాక్టర్ సుమంత్ పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాట్లాడుతూ చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలను వేసే కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తోంది అన్నారు. అదేవిధంగా పోలియో వంటి ప్రాణాంతక వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే పల్స్ పోలియో కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు తప్పనిసరిగా ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించుకునేలా చూడాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రజలందరూ భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలప్రధాన కార్యదర్శి మహేష్ నాయుడు, కేశవులునాయుడు, మురళిమోహన్,గోపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఊరూ..వాడా.. మోగిన జగన్నినాధం

- **అట్టహాసంగా జగనన్న జన్మదిన వేడుక**
- **జన్మదినవేడుకే చంద్రబాబు ప్రభుత్వానికి హెచ్చరిక -జిల్లాపార్టీ అధ్యక్షులు కరుణాకర్‌రెడ్డి**
- **జగనన్నను ముఖ్యమంత్రి చేసేంతవరకు నిద్రపోము - మాజీ మంత్రి ఆర్కేరోజా**
- **సంబరాలు చేసుకున్న పార్టీ శ్రేణులు**

ప్రజాభూమిప్రతినిధి - నగరి

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జగన్మదిన వేడులు ఆదివారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. నాయకులు విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపట్టారు. నగరి పట్టణంలో అత్యంత వైభవోపేతంగా మాజీ మంత్రి ఆర్కేరోజా జగనన్న జన్మదిన వేడుకలు వైభవోపేతంగా నిర్వహించారు. జిల్లా పార్టీ అద్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుగ ఓంశక్తి ఆలయం సమీపం బైపాస్ సర్కిల్ వద్ద గల మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులర్పించారు. అనంతరం టవర్‌క్లాక్ సెంటర్ వరకు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ఆద్యంతం జగన్నినాధంతో మారుమోగింది. హ్యాపీ బర్త్‌డే జగనన్న అంటూ మాజీ మంత్రి నినాధాలు చేయడం దానికి జనం స్పందించడం ప్రత్యేకతను సంతరించుకుంది. టవర్‌క్లాక్ సెంటర్‌కు చేరుకున్న వారు మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులర్పించారు. బర్త్‌డే కేక్‌ను కట్‌చేసి నాయకులు, కార్యకర్తలకు పంచారు. సుమారు 1500 మంది పేద ప్రజలకు భారీగా అన్నదానం చేశారు. ఏరియా ఆస్పత్రిలో జిల్లా క్రియాశీలక కార్యదర్శి లీలారామ్ బాలింతలకు, రోగులకు పండ్లు, బ్రెడ్లు, బిస్కట్లు సిద్దం చేయగా వాటిని మాజీమంత్రి అందరికీ పంపిణీ చేశారు.

**జన్మదినవేడుకే చంద్రబాబు ప్రభుత్వానికి హెచ్చరిక**

జగనన్న జన్మదిన వేడుక జరిగిన తీరే చంద్రబాబు ప్రభుత్వానికి హెచ్చరికని జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. చంద్రబాబు ప్రభుత్వంపై విరక్తికి,, జగనన్నపై అభిమానానికి నిదర్శనమే



ఈ వైభవోపేత వేడుకన్నారు. కూటమిపాలన అత్యంత ఘోరంగా జరుగుతోందన్నారు. పాలనలో చంద్రబాబు ప్రభుత్వం విఫలమైందన్నారు. జగన్‌మోహన్ రెడ్డి చేసిన సంక్షేమంలో 5 శాతం కూడా ఈ ప్రభుత్వం చేయలేదన్నారు. మంచి ప్రభుత్వాన్ని కోల్పోయినందుకు ఉన్న బాధ ప్రజల్లో కొట్టొచ్చిన్నట్లు కనబడుతోందన్నారు. ఎవరికీ జరగని విధంగా ఆయన జన్మదిన వేడుకలు జరుగుతున్నాయన్నారు. జగనన్న ముఖ్యమంత్రి ఆయిననాటి వేడుకలను నేడు జరిగిన జన్మదిన వేడుకలు మించిపోయిందన్నారు. ఈ వేడుకలు జగనన్నపైన ఉన్న అభిమానానికి, కూటమిపైన ఉన్న ద్వేషానికి నిదర్శనమన్నారు. ఈ వేడుక చంద్రబాబు ప్రభుత్వానికి ఒక హెచ్చరిక అన్నారు. గతంలో పాలన కోల్పోయిన చంద్రబాబు బయటకు రావడానికి మూడేళ్ల సమయం పడితే నేడు 18 నెలల పాలనకే వైఎస్సార్‌సీపీ రెట్టింపు ఉత్సాహంతో బయటకు విచ్చేసిందన్నారు. జనని నాథంతో నేడు జగనన్న జన్మదిన వేడుకలు జరుగుతోందన్నారు.

**జగనన్నను ముఖ్యమంత్రి చేసేంతవరకు నిద్రపోము - మాజీమంత్రి ఆర్కేరోజా**

జగనన్నను ముఖ్యమంత్రిని చేసేంతవరకు తాము నిద్రపోమని మాజీ మంత్రి ఆర్కేరోజా అన్నారు. జగనన్న పార్టీలు చూడకుండా, కులమతాలు చూడకుండా మంచి పాలన అందించారన్నారు. ఈవీఎంలు మ్యానిపులేట్ చేసి కూటమి గెలిచింది గానీ ప్రజలు మోసం చేయలేదన్నారు. పేద ప్రజలకు, పార్టీ శ్రేణులకు ఆయనే గుండెధైర్యమన్నారు. సీఎంగా పనిచేసిన సమయంలో విలువలకు కట్టుబడి 95 శాతం హామీలను నెరవేర్చిన ఘనత ఆయనకు మాత్రమే దక్కుతుందన్నారు. నేడు గల్లీ నుంచి ఢిల్లీ వరకు జగనన్న అభిమాని ఎక్కడ ఉన్నా వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు. రెండుసార్లు ఆయన చలవతోనే గెలిచానని, ఒక సారి మంత్రిగా విధులు నిర్వహించానన్నారు. జీవితాంతం జగనన్నకు అండగా నిలబడతానని, మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రి చేసేంతవరకు నిద్రపోనని పార్టీ శ్రేణులతో కలిసి ప్రతిజ్ఞ చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు రాహుల్‌రాజారెడ్డి, మున్సిపల్ చైర్మన్లు పీజీ నీలమేఘం, హరి, ఎంపీపీలు భార్గవి, మునివేలు, స్టేట్‌ఎస్సీ సెల్ కార్యదర్శి శ్యామ్‌లాల్, వైస్‌చైర్మన్లు, వైస్‌ఎంపీపీలు, పార్టీ మండల, మున్సిపల్ కన్వీనర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కోఆప్షన్ సభ్యులు, పార్టీ కమిటీలు, అనుబంధ కమిటీల సభ్యులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## సెమీ క్రిస్మస్ వేడుకల సందర్భంగా క్రైస్తవులకు వస్త్రాల పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీ పురం



కేవీబీ పురం మండలం, కలతూరు గ్రామం, సత్యవేడు నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలు ఎంతో భక్తి భావంతో మరియు సామాజిక సేవా స్ఫూర్తితో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సమాజంలోని పేద మరియు అవసరమైన వారికి 70 మందికి పైగా లబ్ధిదారులకు బట్టలు మరియు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సేవా కార్యక్రమంలో పుత్తూరు హెచ్ పి గ్యాస్ ప్రొప్రైటర్ మరియు టీడీపీ సీనియర్ నాయకులయిన గౌరవనీయులు డా. పచ్చికపాలెం రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు.



అలాగే ఎస్ ఏ ఎల్ సి పాస్టర్ రెవ్. పాల్ మహేంద్ర పుత్తూరు, దీపక్ ఎస్ ఏ ఎల్ సి మెడికల్ బోర్డ్ చైర్మన్ సత్యవేడు నియోజకవర్గానికి చెందిన చర్చి పాస్టర్లు ఈ కార్యక్రమానికి హాజరై తమ ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా గౌరవనీయులు డా. పచ్చికపాలెం రవికుమార్ మాట్లాడుతూ, పేదల సేవే నిజమైన క్రిస్మస్ సందేశం అని పేర్కొంటూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్రిస్మస్ కేక్ కట్టింగ్ కార్యక్రమం కూడా నిర్వహించగా, అనంతరం హాజరైన ప్రతి ఒక్కరికీ భోజన ఏర్పాట్లు చేసి అందరికీ వడ్డించారు. ఈ వేడుకలు మరింత సంతోష భరితంగా, ఆత్మీయంగా సాగాయి. వస్త్రాల పంపిణీ కార్యక్రమం సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ యొక్క అసలు ఉద్దేశం ప్రేమ, దయ పంచుకోవడం అని, అలాంటి విలువలను ఆచరణలో పెట్టడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. పేదల ముఖాల్లో చిరునవ్వులు పూయించేలా జరిగిన ఈ సేవా కార్యక్రమం స్థానిక ప్రజల ప్రశంసలు అందుకుంటూ, సెమీ క్రిస్మస్ వేడుకలకు మరింత అర్థవంతమైన రూపం తీసుకొచ్చిందని తెలిపారు.



## చంద్రగిరి నియోజకవర్గంలో పండుగలా జగనన్న జన్మదిన వేడుకలు

- **ప్రతి పల్లెలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న జగనన్న అభిమానులు**
- **ఎర్రావారిపాళెం, చిన్నగొట్టిగల్లు, రామచంద్రాపురం మండలాల్లో జన్మదిన వేడుకలకు హాజరైన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి**

ప్రజాభూమిప్రతినిధి - చిన్నగొట్టిగల్లు



ఎర్రావారిపాళెం మండల కేంద్రంలో జరిగిన వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకల్లో రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పాల్గన్నారు. పార్టీ నేతలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసారు. అనంతరం చిన్నగొట్టిగల్లు మండలం దీన్ దార్ల పల్లిలో ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఆ వేడుకల్లో కూడా పాల్గన్న చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఆ తరువాత పార్టీ నేతలు అందరితో కలిసి అన్నదానం నిర్వహించారు. వీటితోపాటు తిరుపతి రూరల్ మండలం తుమ్మల గుంట గ్రామంలో పెద్ద ఎత్తున జగనన్న జన్మదిన వేడుకలు జరిగాయి. తెలుగు తల్లి విగ్రహం వద్ద జరిగిన జగనన్న జన్మదిన వేడుకల్లోను చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పాల్గన్నారు. మండల పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులతో కలిసి కేక్ కట్ చేసి హ్యాపీ బర్తడే జగనన్నా అంటూ వైఎస్ జగన్ కు జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. రామచంద్రాపురం మండలం సి.రామాపురంలో పెద్ద ఎత్తున జగనన్న జన్మదిన వేడుకలు నిర్వహించారు. స్థానిక నేతలతో కలసి కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించారు. జన్మదిన వేడుకలకు భారీగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు తరలి వచ్చారు. ఇలా వివిధ మండలాలలో జరిగిన జన్మదిన వేడుకలలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పాల్గని వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.



## ఏపీ సర్వే ఉద్యోగుల సంఘం జిల్లా యూనిట్‌లో మునిశేఖర్ యాదవ్‌కు బాధ్యత

**తిరుపతి జిల్లా యూనిట్ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నిక**



ప్రజాభూమి ప్రతినిధి - పిచ్చాటూరు :

ఆంధ్రప్రదేశ్ సర్వే ఉద్యోగుల సంఘం తిరుపతి జిల్లా యూనిట్‌కు ఇటీవల నిర్వహించిన ఎన్నికల్లో పిచ్చాటూరు విఎస్‌కు చెందిన జీ.మునిశేఖర్ యాదవ్ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు. తిరుపతి లో ఆదివారం నిర్వహించిన ఈ ఎన్నికల్లో జిల్లా యూనిట్‌కు సంబంధించిన వివిధ పదవులకు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా మునిశేఖర్ యాదవ్‌ను ఎగ్జిక్యూటివ్ మెంబర్ 5గా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు అధికారికంగా ప్రకటించారు. సర్వే ఉద్యోగుల సమస్యల పరిష్కారం, ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంఘ బలోపేతం దిశగా కొత్తగా ఏర్పడిన జిల్లా యూనిట్ కార్యవర్గం పనిచేస్తుందని ఎన్నికల ఫలితాల ప్రకటనలో పేర్కొన్నారు. కార్యవర్గ సభ్యుడిగా బాధ్యతలు స్వీకరించిన మునిశేఖర్ యాదవ్‌కు సర్వే ఉద్యోగులు, పిచ్చాటూరు మండల అధికారులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు....

## పల్స్ పోలియో విజయవంతం



ప్రజాభూమిప్రతినిధి విజయపురం

- విజయపురంనినిమండలంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైనట్టునివైద్యాధికారి వనజ తెలిపారు. మండలంలో 0-5 సంవత్సరలోపు పిల్లలు 3575 మందికి గాను 33 మందికి పోలియో చుక్కలునివేసినట్టు తెలిపారు. పోలియో చుక్కలు వేసుకోని పిల్లలకు నేడు ప్రత్యేక సిబ్బంది ద్వారా సోమవారం ఇంటి వద్దకు వెళ్లి వేస్తున్ననిట్టు తెలిపారు. కార్యక్రమంలో పలువురు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## ఆరూరు పంచాయతీ లో పల్స్ పోలియో

**టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు నెలమల్లి ముత్తురాజా చేతుల మీదుగా ప్రారంభం.**



ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు

ఆరూరు గ్రామం లో చిన్నారుల ఆరోగ్య భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పల్స్ పోలియో కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు చేతుల మీదుగా ప్రారంభించారు. ఐదేళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా నెలమల్లి ముత్తురాజా మాట్లాడుతూ, పోలియో వంటి ప్రాణాంతక వ్యాధిని పూర్తిగా నిర్మూలించడంలో పల్స్ పోలియో కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో ఆరోగ్య శాఖ సిబ్బంది హైమావతి , ఆశా కార్యకర్తలు సక్కు భాయ్, అంగన్‌వాడీ టీచర్ సుమతమ్మ , టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి, ఒక్క చిన్నారుడు కూడా మిస్ కాకుండా పోలియో చుక్కలు అందించేలా చర్యలు చేపట్టారు.ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి సహకరించడంతో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.ఈ కార్యక్రమం లో ఆరూరు ప్రధాన కార్యదర్శి ఉక్కు దయ పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 9

సోమవారం 22 డిసెంబర్ 2025

# బాధితులను ఆదుకోవడంలో ముందుంటాంనిని- సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

## - 12 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ రూ. 11,83,290 పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి -సత్యవేడు



నిబాధితులను ఆదుకోవడంలో తాము, తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. ఆదివారం ఉదయం 10 గంటలకు నారాయణవనం ఎమ్మెల్యే కార్యాలయంలో వివిధ మండలాలకు చెందిన 12 మంది బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మొత్తం రూ. 11,83,290 విలువైన చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు.కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచే ప్రభుత్వమే అవసరమని, ఆ దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజలకు నేరుగా ఉపయోగపడుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.నినిమండలాల వారీగా మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ వివరాలు.నినినారాయణవనం మండలం :గిరిబాబు (కాశ్మిట్ట) రూ. 30,786నిఉష (కాశ్మిట్ట) రూ. 45,700నికుమార్ (నారాయణవనం టౌన్) రూ 1,14,940 శ్రీనివాసులు (నారాయణవనం టౌన్) రూ. 43,184 తల్లవేడు సుబ్రహ్మణ్యం రూ. 21,986నిపిచ్చాటూరు మండలం :ఎన్. శివయ్య (గోవర్ధనగిరి) రూ. 4,70,000 సుశీల (ముడియూరు) రూ. 1,25,000 పీ. నాగేశ్వరరావు (వెంగళ్తూరు) రూ. 59,986 అరుణ్ కుమార్ (రామగిరి) రూ. 1,18,450నికె.వి.బి. పురం మండలం :భరతి రూ. 41,112నినాగలాపురం మండలం:గుమ్మా శరవణ (సురుటుపల్లి) రూ. 78,814నివరదయ్యపాలెం మండలం:అరవింద్ తేరువ రూ 33,332 అందజేశారు.నిఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వం వేగంగా స్పందిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.తాము సిఫార్సు చేసిన 12 కుటుంబాలకు వెంటనే సాయం మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నారాయణవనం, పిచ్చాటూరు, కె.వి.బి.పురం, వరదయ్యపాలెం మండలాలకు చెందిన బాధిత కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం జగనన్న జన్మదిన వేడుకలు

### పిచ్చాటూరు మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల్లో పాల్గన్న సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్.

ప్రజాభూమి ప్రతినిధి - పిచ్చాటూరు :





వైఎస్ఆర్సీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినాన్ని పిచ్చాటూరు లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు కె.వి. చలపతి రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో, సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ ముఖ్యఅతిథిగా పాల్గన్నారు. ఈ సందర్భంగా ముందుగా దివంగత నేత డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లు అర్పించారు. అనంతరం జగనన్న జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కత్తిరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ, సంక్షేమమే లక్ష్యంగా ప్రజల నమ్మకాన్ని బలంగా మలిచిన నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి మేలు చేశాయని గుర్తు చేశారు. అందుకే జగన్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు జన్మదిన వేడుకల సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గని నినాదాలతో పరిసరాలను మారుమోగించారు. జగనన్నకు మద్దతుగా తమ సంఘీభావాన్ని ప్రకటిస్తూ, పార్టీని మరింత బలోపేతం చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కె.వి. భాస్కర్ నాయుడు, సత్యవేడు నియోజకవర్గ వాలంటీర్ విభాగం అధ్యక్షుడు డి. రమేష్ రాజు, వైఎస్ఆర్సిపి నాయకులు బీరేంద్ర వర్మ , తోపయ్య కిరణ్ కుమార్ నాయుడు తదితరులు నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గన్నారు

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును పంపిణీ చేసిన నినినగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్

ప్రజా భూమి ప్రతినిధి - నగరి



ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు ఆర్థిక సాయం చేయడం సంతోషంగా ఉందనిని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ అన్నారు. ఆదివారంనిముఖ్యమంత్రి సహాయ నిధిని నింద్ర మండలం నుండి పలువురు అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందిన బిల్ ని నగరి నియోజకవర్గ శాసన సభ్యులు గాలి భాను ప్రకాష్ రిఫరెన్స్ లెటర్ ద్వారా ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపించారు. దీంతో ఆయన లెటర్ ను పరిశీలించిన ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కు రూపంలో నింద్ర మండలం నెట్టేరి కు చెందిన పి. సుబ్రమణ్యం కు రు.20,524,ఎలకాటూరుకు చెందిన ఆర్. చంద్రబాబు కు రు. 1,11,269,ఆరూరుకు చెందిన ఏ. దేవిక కు రు. 1,50,764,కావనూరుకు చెందిన గిరిబాబు కు రు. 1,16,822,అగరం కు చెందిన వెంకటేశులుకు రు. 20,541రూపాయలను పంపిణీ చేశారు.మంజూరు అయిన మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే చెక్కుల రూపంలో అందజేశారు.

# ముస్లిం మైనారిటీల ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్

### ముఖ్యఅతిథిగా పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి

ప్రజభూమి ప్రతినిధి, వాకాడు



వాకాడులో వాడ వాడల ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు తిరుపతి జిల్లా వాకాడు మండలంలో మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదినాన్ని పురస్కరించుకుని వాకాడు పట్టణంలో ముస్లిం మైనారిటీల ఆధ్వర్యం లో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా భారీ ఎత్తున కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాకాడు ఉపసర్పంచ్ పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి హాజరై జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఆయన మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాలకు సమాన న్యాయం,సంక్షేమ పథకాల అమలు జరిగిందని పేర్కొన్నారు.మైనారిటీల సంక్షేమానికి వైయస్సార్సీపీ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని అన్నారు. కార్యక్రమంలో గూడూరు వెంకటేశ్వర్ రెడ్డి,ముస్లిం మైనారిటీ నాయకులు, వైయస్సార్సీపీ శ్రేణులు,అభిమానులు పెద్ద సంఖ్యలోపాల్గొని వేడుకలను మరింత ఉత్సాహంగా నిర్వహించారు.చివరగా ముస్లిం నాయకులు జగన్మోహన్ రెడ్డి దీర్ఘాయుష్షుతో ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రార్థనలు చేశారు.

# రంగంపేటలో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పులివర్తి నాని..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



ఆదివారం రంగంపేటలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ్యులు పులివర్తి నాని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా చిన్నపిల్లలకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చంద్రగిరి మండల పరిధిలోని 5 సంవత్సరాల లోపు



వయస్సు ఉన్న పిల్లలు 5914 మంది పిల్లల ఉన్నారు.ఇందులో 5825 మందికి ఆదివారం పోలియో వ్యాక్సిన్ వేయడం జరిగింది. వైద్య ఆరోగ్య శాఖ కృషి: చంద్రగిరి మరియు కొటాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు డాక్టర్ బి. కుసుమ, డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఈశ్వరయ్య, చింతామణి, వాసుదేవ రెడ్డి ,మండల వ్యాప్తంగా పర్యవేక్షించి పిల్లలందరికీ వ్యాక్సిన్ వేయించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పులివర్తి నాని తో పాటు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు గౌస్ భాష, బాలకృష్ణమూర్తి, ఇతర ముఖ్య నేతలు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పక్షవాతం లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. వైద్య సిబ్బంది చేస్తున్న సేవలను ఆయన అభినందించారు.

## నింద్ర లో 98 శాతం పల్స్ పోలియో కార్యక్రమం

ప్రజాభూమిప్రతినిధి - నగరి

ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమంలో 98 శాతం పిల్లలకు పోలియో చుక్కలు వేసామని మండల వైద్యాధికారి డాక్టర్ సుమలత తెలిపారు.కోప్పేడు లో ఎంపిపి భాస్కర్ రెడ్డి ఆదివారం చిన్న పిల్లలకు పోలియో చుక్కల వేశారు.ఈ సందర్భంగా డాక్టర్ సుమలత మాట్లాడతూ మండలంలో 0 నుంచి 5 ఏళ్ల లోపు పిల్లలు 3119 మంది వున్నారని, వారిలో 3056 మందికి పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు.మిగిలిన పిల్లలకు సోమవారం, మంగళవారం వారి ఇళ్ల వద్దకు వెళ్లి పోలియో చుక్కలు వేస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది గోపి,శ్రీదేవీ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వే ఎంప్లాయిస్ జిల్లా ఉపాధ్యక్షులుగా సూర్యనారాయణ

ప్రజాభూమిప్రతినిధి - నాయుడుపేట



మండల రెవెన్యూ కార్యాలయంలో కానూరు విలేజ్ సర్వేయర్ గా విధులు నిర్వహిస్తున్న నిరూపాక సూర్యనారాయణ ఆంధ్రప్రదేశ్ సర్వే ఎంప్లాయిస్ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు.ఆదివారం తిరుపతి లో జరిగిన ఎన్నికలలో ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆంధ్రప్రదేశ్ సర్వే ఉద్యోగుల సంఘం తిరుపతి జిల్లా కార్యవర్గం ఎన్నికలు జరిగాయి ఈ ఎన్నికలలో పెళ్లకూరు మండల సర్వేరు ని జిల్లా ఉపాధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. సందర్భంగా అసోసియేషన్ సభ్యులు తో పాటు పలువురు ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తూ సూర్యనారాయణకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్నిక కాబడిన సూర్య నారాయణ మాట్లాడుతూ సర్వే ఉద్యోగుల సంఘం కోసం అభివృద్ధి కోసం శ్రమించి కృషి చేస్తానని తెలిపారు.సంఘ శ్రేయస్సు కోసం సమస్యల పరిష్కార దిశ గా పని చేస్తా అని తెలియజేశారు.

# రెండు చుక్కలతో జీవితాంతం రక్షణ -డాక్టర్ తేజస్విని

### పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న మేకల తిరుమలరెడ్డి

ప్రజాభూమిప్రతినిధి , రామచంద్రపురం



రెండు పోలియో చుక్కలతో పిల్లలకు జీవితాంతం రక్షణ కలుగుతుందని డాక్టర్ తేజస్విని అన్నారు. రామచంద్రాపురం మండల టిడిపి అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి మండలంలోని కుప్పం బాదురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు. చిన్నారులకు వైద్యులతో



కలిసి స్వయంగా పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ తరాల ఆరోగ్య రక్ష కోసం ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని తల్లిదండ్రులందరూ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. మండలం వ్యాప్తంగా 5 ఏళ్ల లోపు చిన్నారులకు చుక్కలు వేయడమే లక్ష్యమని తెలిపారు.పోలియో చుక్కలు వందశాతం సురక్షితమని, ఎటువంటి అపోహలు లేకుండా తల్లిదండ్రులు తమ పిల్లలకు వేయించాలని సూచించారు.పనులు ఉన్నా అశ్రద్ధ చేయకుండా, రెండు చుక్కలు, జీవితాంతం రక్షణఅని గుర్తించి, దగ్గర్లోని పల్స్ పోలియో కేంద్రాలకు వెళ్లి పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పూర్ణిమ, వైద్య సిబ్బంది, కూటమి నాయకులు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# వాకాడులో ఘనంగా వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలు

ప్రజభూమి ప్రతినిధి,వాకాడు



వాకాడు మండలంలో వైయస్సార్సీపి రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలను అశోక్ పిల్లర్ సెంటర్ వద్ద దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం నందు వైసిపి నాయకులు ఘనంగా జరుపుకున్నారు.మండల వైసీపీ నాయకులు,రాష్ట్ర వైయస్సార్సీపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ కొడవలూరు భక్తవత్సల రెడ్డి ఆధ్వర్యంలో,యువ నాయకుడు, వాకాడు ఉపసర్పంచ్, అందరివాడు పాపా రెడ్డి రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన భారీ కేక్ ను కట్ చేసి కార్యకర్తల నడుమ తమ అభిమానాన్ని ఆనందమయంగా చాటి చెప్పారు.వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల సంబరాల కార్యక్రమములో వైసిపి నాయకులు మారం రెడ్డి. కిరణ్కుమార్ రెడ్డి,అనిల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,పెంచల్ రెడ్డి,కోటిరెడ్డి,వాకాటి.రవి కుమార్, విజయ్ రెడ్డి,రవి రెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా తెలుగుయువతఅధ్యక్షులు నిరంజన్ జన్మదిన వేడుకలు



ప్రజాభూమి:యర్రావారిపాలెం.

యర్రావారిపాలెం మండల తెలుగుదేశంపార్టి తెలుగుయువత అధ్యక్షులు నిరంజన్ జన్మదినవేడుకలు కూటమిపార్టి నాయకులమధ్య ఘనంగా నిర్వహించారు. యర్రావారిపాలెం మండలం బోడేవాండ్లపల్లి శివాలయం దగ్గర కూటమి నాయకులతో కలసి పూజకార్యక్రమం నిర్వహించారు. మండలప్రజలు సంతోషం గా ఉండేలా దేవుడి ఆశీస్సులు ఉండాలని దేవుణ్ణి ప్రార్థించానని నిరంజన్ తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఎమ్మెల్యే పులివర్తినానిగారి ఆశీస్సులు తో ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజలకు ప్రభుత్వానికి వారధి లా పనిచేస్తాం అని జన్మదినం సందర్భంగా నిరంజన్ తెలిపారు.

# ఆరూరు పంచాయతీ లో పల్స్ పోలియో.

### టిడిపి గ్రామ పార్టీ సెక్రటరీ కంటేపల్లి సుమన్ చేతుల మీదుగా ప్రారంభం

ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు





ఆరూరు మిట్ట హరిజనవాడ లో చిన్నారుల ఆరోగ్య భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పల్స్ పోలియో కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని టిడిపి గ్రామ పార్టీ సెక్రటరీ చేతుల మీదుగా ప్రారంభించారు. ఐదేళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కంటేపల్లి సుమన్ మాట్లాడుతూ, పోలియో వంటి ప్రాణాంతక వ్యాధిని పూర్తిగా నిర్మూలించడంలో పల్స్ పోలియో కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ప్రతి తల్లిదండ్రుడు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో ఆరోగ్య శాఖ సిబ్బంది హైమావతి , ఆశా కార్యకర్తలు సక్కు భాయ్ , అంగన్వాడీ టీచర్ కల్పన , టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి, ఒక్క చిన్నారుడు కూడా మిస్ కాకుండా పోలియో చుక్కలు అందించేలా చర్యలు చేపట్టారు.ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి సహకరించడంతో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది.ఈ కార్యక్రమం లో మైలారి మనోహర్,కంటేపల్లి రాఘవేంద్ర, కంటేపల్లి వెంకటేష్, గంగిపంగి వెంకటేష్,పాల్గొన్నారు.

# ఓబిలి నారాయణరెడ్డి మృతి

### స్థానిక నాయకులతో కలిసి నారాయణరెడ్డి గారి పార్థివదేహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజాభూమి:యర్రవారిపాలెం



యర్రవారిపాలెం మండలం కమలయ్యగారిపల్లి పంచాయతీ కొత్తపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి తండ్రి ఓబిలి నారాయణరెడ్డి మృతి చెందిన విషయం స్థానిక నాయకులు ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని వారితో కలిసి ఓబిలి నారాయణరెడ్డి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళు లు అర్పించారు. అనంతరం ఓబిలి నారాయణరెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్న నేతలు ఆరోగ్య సిబ్బంది

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీ పురం



పిల్లల భవిష్యత్తును కాపాడే దిశగా నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ రైతు అధ్యక్షులు, కె. వి. బి పురం మండల క్లస్టర్ ఫోర్ ఇంచార్జ్ కనపర్తి గోపినాథ్ రెడ్డి కే.వి.బి.పురం మండల జనసేన పార్టీ అధ్యక్షులు థామస్ కె. వి బి పురం పి హెచ్ సి డాక్టర్ రాంనాయక్ సక్రియంగా పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. ఈ సందర్భంగా కనపర్తి గోపినాథ్ రెడ్డి మాట్లాడుతూ, పోలియో రహిత భారతదేశం లక్ష్యంగా ప్రతి తల్లిదండ్రు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బందులు పాల్గొన్నారు.

## పెద్ద పట్టేడలో ఉచిత వైద్య శిభిరం ప్రారంభించిన ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్

ప్రజాభూమిప్రతినిధి - నగరి



నింద్ర మండలంలోని శ్రీరామ పురం పంచాయితీలోని పెద్ద పట్టేడలో గ్రేస్ క్యాన్సర్ పౌండేషన్యాక్స్ మస్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరం ప్రారంభించిన ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు క్యాన్సర్ వ్యాధి నిర్ధారణకు ఉచితంగా పరీక్షలు చేయడం అభినందనీయమని నిర్వాహకులను అభినందించ్చారు. 270 మంది వివిధ రకాల వైద్య పరీక్షలు చేసుకుని ఉచితంగా మందులు తీసుకున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ శిభిరాన్ని ఏర్పాటు చేసిన నవోదయ విద్యాలయ జాయింట్ కమిషనర్ గోపాలకఅష్ణను చిన బాబు అభినందించ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీ శైలం ట్రస్ట్ బోర్డు సభ్యులు రెడ్డివారి చక్రపాణి రెడ్డి,ఎంపిపి భాస్కర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ వెంకటేశ్వరరావు,సర్పంచ్ జయమ్మ, నాయకులు బాబు నాయుడు,విజయ్ కుమార్ నాయుడు, శివయ్య, గాలి రమేష్ నాయుడు,ఆనంద్ నాయుడు, జగన్,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# వాట్సాప్ వినియోగదారులకు తిరుపతి జిల్లా పోలీసుల హెచ్చరిక

## - ఘోస్ట్ 'పేయిరింగ్' సైబర్ స్కామ్‌కు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి - తిరుపతి



తిరుపతి జిల్లా ఎస్పి ఎల్. సుబ్బరాయుడు సూచనల మేరకు, తిరుపతి జిల్లా ప్రజలకు, ముఖ్యంగా వాట్సాప్ వినియోగదారులకు, ఇటీవల సైబర్ మోసాలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో తిరుపతి జిల్లా పోలీస్ శాఖ కీలక హెచ్చరిక జారీ చేసింది. వాట్సాప్‌లో హాయ్ మీ ఫోటో చూశారా? ఇది నువ్వేనా? అంటూ వచ్చే ఏవైనా సందేశాలు అవి మనకు తెలిసిన వ్యక్తుల పేరు, ఫోటో డి.పి.తో వచ్చినప్పటికీ, ఏ పరిస్థితుల్లోనూ లింక్‌పై క్లిక్ చేయరాదని పోలీస్ శాఖ స్పష్టం చేసింది. సాధారణంగా పరిచయం ఉన్న వారి పేరు, ప్రొఫైల్ ఫోటో కనిపించడంతో నమ్మేసే మనస్తత్వాన్ని సైబర్ నేరగాళ్ళు దుర్వినియోగం చేస్తున్నారని జిల్లా ఎస్పి తెలిపారు. ఈ తరహా సందేశాల్లో ఉన్న లింకులు ఘోస్ట్ పేయిరింగ్ సైబర్ స్కామ్‌కు సంబంధించినవని హెచ్చరించారు. ఈ సైబర్ మోసం ఎలా జరుగుతుంది? లింక్‌పై క్లిక్ చేస్తే నకిలీ వాట్సాప్ వెబ్ లాగిన్ పేజీ ఓపెన్ అవుతుంది. అందులో వివరాలు ఎంటర్ చేస్తే వాట్సాప్ అకౌంట్ పూర్తిగా హ్యాకర్ల నియంత్రణలోకి వెళ్లిపోతుంది. అనంతరం హ్యాకర్లు బాధితుడి పేరుతో ఇతరులకు మెసేజ్‌లు పంపుతూ డబ్బు డిమాండ్ చేయడం, మోసాలకు పాల్పడడం జరుగుతుంది. జిల్లా ఎస్పీ కీలక సూచనలు తెలియని లేదా అనుమానాస్పద లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయవద్దు. తెలిసిన వ్యక్తుల పేరుతో వచ్చినా ముందుగా ఫోన్ చేసి లేదా ప్రత్యక్షంగా వెరిఫికేషన్ చేసుకోవాలి. అకౌంట్ హ్యాక్ అయినట్టు అనుమానం వచ్చిన వెంటనే సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు చేయాలి. స్మార్ట్‌ఫోన్ వినియోగం పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాలు మరింత చాకచక్యంగా జరుగుతున్నాయని, ప్రజలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డిజిటల్ భద్రత ఇప్పుడు వ్యక్తిగత భద్రతతో సమానమని, చిన్న అజాగ్రత్త పెద్ద నష్టానికి దారి తీస్తుందని తిరుపతి జిల్లా ఎస్పీ ప్రజలకు మరోసారి గుర్తు చేశారు.

# తిరుపతి లో స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహ భూమిపూజ

## కూటమి ప్రభుత్వ సహకారంతో వడ్డెర ఓబన్న విగ్రహ స్థాపనకు ఘనంగా భూమిపూజ

ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి - తిరుపతి



తిరుపతి మహానగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో వడ్డెర జాతి మహనీయుడు వడ్డెర ఓబన్న విగ్రహం ఏర్పాటు కోసం భూమిపూజ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హస్తకళా నైపుణ్యాభివఅద్ధి సంస్థ చైర్మన్, జనసేన పార్టీ పిఎసి సభ్యులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా. పసుపులేటి హరిప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గన్నారు. యావత్ వడ్డెర కులబంధువులు, అభిమానులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రముఖ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు, మాజీ వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ దేవళ్ళ మురళీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మబ్బు దేవనారాయణ రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవళ్ళ మురళీ మాట్లాడుతూ, తాను పుట్టిపెరిగిన జిల్లాలో వడ్డెర జాతి ఆత్మగౌరవాన్ని చాటేలా మహనీయుడు శ్రీవడ్డెర ఓబన్న విగ్రహ స్థాపనకు భూమిపూజ జరగడం ఎంతో గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమం వడ్డెర జాతి మనుగడకు, ఐక్యతకు, భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిచ్చే చారిత్రక ఘట్టంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి వడ్డెర కులస్తుడు ఈ మహత్కార్యంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విగ్రహ స్థాపనకు సహాయ సహకారాలు అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు ప్రత్యేక కఅతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డా. పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ వడ్డెర ఓబన్న ఒక వ్యక్తి మాత్రమే కాదని, వడ్డెర జాతి ఆత్మగౌరవానికి, పోరాట స్ఫూర్తికి ప్రతీక అని పేర్కొన్నారు. సామాజిక వివక్షలు, అన్యాయాల మధ్య వడ్డెర సమాజ హక్కుల కోసం నిర్భయంగా పోరాడిన మహనీయుడు ఓబన్న అని గుర్తుచేశారు. ఆయన చేసిన త్యాగాలు, ఉద్యమాలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ఓబన్న జీవితం అధికారాల కోసం కాదు, సమాజ అభ్యున్నతి కోసం సాగిన పోరాట చరిత్ర అని చెప్పారు. తిరుపతి వంటి మహానగరంలో ఓబన్న విగ్రహం స్థాపించడం వడ్డెర సమాజానికి శాశ్వత గుర్తింపుగా నిలుస్తుందని తెలిపారు. ఈ భూమిపూజ కార్యక్రమం వడ్డెర జాతి ఐక్యతకు, చైతన్యానికి నాంది అని పేర్కొన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో వెనుకబడిన వర్గాల అభివఅద్ధికి పెద్దపీట వేయబడుతోందని హరిప్రసాద్ తెలిపారు. ప్రభుత్వ సహకారం, మద్దతుతో వడ్డెర సమాజ అభివఅద్ధికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. వడ్డెర ఓబన్న విగ్రహం శంకుస్థాపన, నిర్మాణం, ఆవిష్కరణ అన్నీ అత్యంత ఘనంగా, చారిత్రక ప్రాముఖ్యతను ప్రతిబింబించేలా జరగాలని ఆకాంక్షించారు. తిరుపతి జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు గుంజి మదన్మోహన్ మాట్లాడుతూ, సమయాభావం కారణంగా భూమిపూజ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరికి ముందుగా తెలియజేయలేకపోయినందుకు విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి హాజరైన వారందరికీ హఅదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంజి మదన్మోహన్, దేవళ్ళ శ్రీనివాసులు, విడగొట్టి రమణ, బిజెపి సీనియర్ నాయకులు మల్లకుప్పం శేఖర్, దేరంగుల బాలాజీ, సీనియర్ పాత్రికేయులు తురక అమరనాథ్, వల్లెపు యోగానంద్, వేముల నాగరాజు, తోకల పురుషోత్తం, ఉప్పు మదన్, కుంచపు రామాంజనేయులు, టి. రవేంద్ర, సి చంగాలరాయులు, వల్లెపు సుబ్బారాయుడు, గుర్రప్ప, బత్తల వేంకటాద్రి, చంద్రశేఖర్, యమాల జగన్నాథం, మునేశ్వర్, జనసేన పార్టీ తిరుపతి జిల్లా కార్యదర్శి ఆనంద్, నగర నాయకులు పురుషోత్తం, శిరీష, గోపి, ధరణి తదితరులు పాల్గొన్నారు.



# మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

## -ఉజ్వల భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దు ఎస్సై మల్లికార్జున్ రెడ్డి



ప్రజాభూమిప్రతినిధి - వరదయ్యపాలెం

ప్రజల సంక్షేమమే పోలీసు వారి ప్రధాన లక్ష్యం అంటూ స్నేహ పూర్వక పోలీసుగా వరదయ్యపాలెం ఎస్సై మల్లిఖార్జున్ సేవలు అందిస్తున్నారు. అందులో భాగంగా వరదయ్యపాళ్యెం శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పోలీసు శాఖ పనిచేస్తుందని, స్నేహ పూర్వక పోలీసుగా , తమ భాద్యతలు ను అమలు వరుస్తూ సేవలను అందిస్తున్నామని వరదయ్యపాళెం ఎస్సై మల్లిఖార్జున్ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలపై తమ సిబ్బంది తో కలిసి ప్రత్యేక చర్యలు చేపట్టిన ఆయన, ఆదివారం మీడియాతో మాట్లాడుతూ, పలు సూచనలను తెలియపరిచారు. మద్యం సేవించి వాహనాలు నడవడం వలన జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చేపడుతున్న ప్రత్యేక చర్యలులో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ముమ్మరంగా చేశామని అన్నారు. యువత, వాహన దారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ఉజ్వల భవిష్యత్తు ను కలిగిన యువత వారి కుటుంబాలను, వారి పై ఉన్నటువంటి భాద్యతలను దఅష్టిలో పెట్టుకుని మసలుకోవాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపుతూ పట్టుబడితే కఠినచర్యలు చేపడుతామని హెచ్చరించారు. అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన వారి కోసం సిఫార్సులు చేయడం మానుకోవాలని ఈ సందర్భంగా ఎస్సై మల్లిఖార్జున్ విజ్ఞప్తి చేస్తూ, డ్రంక్ అండ్ డ్రైవ్ నియంత్రణకు పోలీసు వారి సూచనలు పాటిస్తూ మండల ప్రజలు సహకరించాలని కోరారు.



# మాట తప్పని మడమ తిప్పని ప్రజా నాయకుడు జగనన్న

**- జన్మదిన వేడుకల్లో వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కేటీ హరిశ్చంద్రారెడ్డి**

**- 2029లో మళ్లీ ముఖ్యమంత్రి జగనన్నే హరిశ్చంద్రారెడ్డి ధీమా**

ప్రజాభూమి ప్రతినిధి - పిచ్చాటూరు :



మాట తప్పని, మడమ తిప్పని ప్రజా నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కేటీ హరిశ్చంద్రారెడ్డి స్పష్టం చేశారు. బైపాస్ వద్ద ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం సమీపంలో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆయన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హరిశ్చంద్రారెడ్డి మాట్లాడుతూ.. పేదల పెన్నిధిగా, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా, సంక్షేమ పథకాల ప్రతినిధిగా జగనన్న నిలిచారని కొనియాడారు. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటమే ఆయన రాజకీయ జీవన లక్షణమని తెలిపారు. అధికారంలో లేకపోయినా ప్రజల్లో జగనన్నకు ఉన్న ఆదరణ ఏమాత్రం తగ్గలేదని, 2029లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్మోహన్ రెడ్డే అవుతారని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కే.జీ. రోస్ రెడ్డి, మండల నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్‌మోహన్ రెడ్డి 54వ జన్మదిన వేడుకలు

ప్రజాభూమిప్రతినిధి - తిరుచానూరు



తిరుపతి జిల్లా తిరుచానూరులో వైఎస్ఆర్సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 54వ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గన్న నాయకులు వైయస్ జగన్‌మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకొచ్చాయని అన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా సాగిన ఆయన పాలన చిరస్మరణీయమని, ఆయన నాయకత్వం పార్టీ కార్యకర్తలకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆంధ్ర రాష్ట్రాన్ని పోలియో రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుదాం

## - ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి

ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి - తిరుపతి



రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమం వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా చంద్రగిరి నియోజకవర్గం పాకాలలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్ లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి ముఖ్యాతిథిగా పులివర్తి సుధా రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమానికి విచ్చేసిన పులివర్తి సుధా రెడ్డి కి కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, ఆరోగ్య శాఖ సిబ్బంది ఘనస్వాగతం పలికారు.అనంతరం పులివర్తి సుధా రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పులివర్తి సుధా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ప్రతి గ్రామంలోనూ ఈ కార్యక్రమానికి ఆరోగ్య శాఖ ఏర్పాట్లు చేసిందన్నారు. దానిలో భాగంగ ఆదివారం పాకాల పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్ లో నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందిని పులివర్తి సుధా రెడ్డి తెలిపారు. అప్పుడే పుట్టిన బిడ్డనుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరూ ఖచ్చితంగా పోలియో చుక్కలు వేసుకుంటే ఆంధ్ర రాష్ట్రాన్ని పోలియో రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దవచ్చు అని అన్నారు. రాష్ట్రంలో ఐదేళ్ల లోపు వయసున్న 54,07,663 మంది పిల్లలకు... ఆరోగ్య శాఖ రాష్ట్రవ్యాప్తంగా 38,267 పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపిన పులివర్తి సుధా రెడ్డి గారన్నారు. కూటమి ప్రభుత్వం చిన్నారుల కోసం 98,99,300 డోసులను అందు బాటులో ఉంచింది. రెండు రోజుల క్రితం ఈ పోలియో డోసులను అన్ని జిల్లాలకు పంపించింది జరిగింది అని సుధా రెడ్డి తెలిపారు. కొన్ని కారణాల వలన పిల్లలకు చుక్కలు వేయించలేకపోతే...... డిసెంబర్ 22, 23వ తేదీల్లో ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓజిలిలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధిఓజిలి:-



తిరుపతి జిల్లా మండల కేంద్రమైన ఓజిలి లో ఆదివారం నాడు సులూరుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో మండల వైసీపీ కన్వీనర్ పాదర్తి హరినాథ్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ పాదర్తి హరినాథ్ రెడ్డి, ఎంపీపీ గడ్డం అరుణ రెడ్డి, వైస్ ఎంపీపీ లెక్కల ప్రసాద్ నాయుడు ,మండల కో ఆప్షన్ నెంబర్ ఖాదర్బాషా, నాయకులు దేశ రెడ్డి మధుసూదన్ రెడ్డి, కొండూరు వెంకట సుబ్బరాజు కొండూరు దామోదర్ రాజు, పిండుకూరు మధుసూదన్ రెడ్డి , సర్పంచ్లు సురేష్ రెడ్డి, గోపాలయ్య, మహేందర్ రెడ్డి దిలీప్ కుమార్ రెడ్డి,బట్ట పఅథ్వి కఅష్ణ యాదవ్, అనిల్ యాదవ్, గెడి శ్రీధర్ రెడ్డి, బట్టికాయల కఅష్ణయ్య, మాజీ మహిళా అధ్యక్షురాలు పాకనాటి ప్రవీణ, సురేష్ గౌడ్, కుమార్, పరస శంకర్, వేణు రెడ్డి, మొక్కపాటి ప్రసాద్, సురేష్ రెడ్డి,పరంగి ప్రసాద్, దాసరి సాయి, మహేష్, తదితరులు పాల్గన్నారు

# పోలియో కేంద్ర్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిపిఎమ్ఓ డాక్టర్ చత్ర ప్రకాష్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి - వరదయ్యపాలెం



తిరుపతి జిల్లా డిపిఎమ్ఓ డాక్టర్ చత్ర ప్రకాశ్ రెడ్డి ఆదివారం పల్స్ పోలియో సందర్భంగా కెవిబిపురం బి ఎం కండిగ వరదయ్యపాలెం మండలాలలో పర్యటించారు. ఇందులో భాగంగా ఆయన వరదయ్యపాలెం మండలం పెద్ద పాండూరు పల్స్ పోలియో కేంద్రాన్ని సందర్శించారు. ఓ చిన్నారికి ఆయన పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవీబి పురం, బి ఎన్ కండిగ, వరదయ్యపాలెం మండలాలలోని పీహెచ్సీలలో రికార్డులను తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు. పల్స్ పోలియో చుక్కలు వేసుకోకుండా తప్పిపోయిన వారికి 22, 23 తేదీలలో ఆరోగ్య సిబ్బంది ఇంటి వద్దకు వచ్చి టీకాలు వేస్తారని తెలిపారు. ఐదేళ్ల లోపు వయసు ఉన్నవారు తప్పక పోలియో చుక్కలు వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, చిన్న పాండు రు డాక్టర్ పవన్ కుమార్, శ్రీనివాసులు రెడ్డి, తదుపరులు పాల్గన్నారుతదుపరులు పాల్గన్నారు.

# పాకాలలో ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు

ప్రజాభూమిప్రతినిధి- పాకాల.



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సదర్భంగా ఆదివారం పాకాల మండలంలో పెద్ద ఎత్తున సంబరాలు చేశారు. మండలంలో ముఖ్యనేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి జగనన్న జన్మదినం వేడుకల్లో పాల్గొన్నారు. చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆ వేడుకల్లో పాలు పంచుకున్నారు. పాకాల ఆర్టీసీ బస్టాండు వద్ద ముందుగా అంభేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆ తరువాత వైఎస్ రాజశేఖర్ రెడ్డికి గజ మాలతో నివాళులు అర్పించారు. అనంతరం జగనన్న పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు తినిపించారు. ఆ తరువాత అక్కడే ఏర్పాటు చేసియున్న భోజనంను అందరికీ వడ్డించి ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు జగనన్నను దీవించాలని విజ్ఞప్తి చేశారు. చివరగా జగనన్నపై అభిమానంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంను ప్రారంభించారు. అంతకు ముందు పాకాల మండలం కే.వడ్డేపల్లికి వెళ్లిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అక్కడి యువతతో కలసి జగనన్న జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సదర్భంగా పలువురు ఆటో డ్రైవర్లకు యూనిఫాం పంపిణీ చేశారు.

# పాకాలవారిపల్లెలో ఘనంగా వైయస్ జగన్ జన్మదిన వేడుకలు..!

ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి :



ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను చంద్రగిరి మండలం, పనపాకం పంచాయతి,పాకాలవారి పల్లెలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని యువకులు,పెద్దలు అందరూ కలిసి పండుగాల కేకును కట్ చేసి వైయస్ జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పేద, బడుగు,బలహీన వర్గాల ప్రజలకు అనేక సంక్షేమఫలాలు అందాయన్నారు.పంచాయతీలో గ్రామ గ్రామాన సిమెంట్ రోడ్లు,నాడు -నేడులో పాఠశాల భవనాలు,అనేక అభివఅద్ధి కార్యక్రమాలను నిర్వహించారు. రాబోయేది వైయస్సార్సీపి ప్రభుత్వమే అని ,ప్రజలందరికీ మంచి జరుగుతోందనిఅన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పాశం చెంగల్రాయశెట్టి అమాస నాగేశ్వరరావు, హరికఅష్ణ, ఉమాపతి, కుమార్ ,డి మోహన్, దాము ,గిరి,తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరాలపై శ్రీసిటీ పోలీసుల దాడులు

## ఏడుగురు ను అదుపులోకి తీసుకున్న పోలీస్

ప్రజాభూమిప్రతినిధి - వరదయ్యపాలెం



పోలీసుల అదుపులోకి ఏడుమంది పేకాట రాయుళ్లను పట్టుకొని 4500 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకెళితే తిరుపతి జిల్లా చిన్నపాండూరు వడ్డిపాళెం వద్ద శ్రీసిటీ ఎస్సై తరుణ్ ఆధ్వర్యంలో మరో ఎస్సై ప్రియాంక, సిబ్బంది తో కలిసి పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఏడు మంది పేకాట రాయుళ్ళను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 4500 స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై తరుణ్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మాకు అందిన సమాచారం ఆధారంగా పేకాట స్థావరాలపై దాడులను చేపట్టడం జరిగిందన్నారు. పేకాట రాయుళ్ళపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరుగుతుందన్నారు. అనంతరం అలాగే ఎస్సై ప్రియాంక మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శ్రీసిటీ హైటెక్ పోలీస్టేషన్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు.

# బీజేపీ యువమోర్చ జిల్లా కార్యదర్శిగా బోను అవినాష్

ప్రజా భూమి ప్రతినిధి నూజివీడు,



భారతీయ జనతా పార్టీ యువమోర్చ జిల్లా కార్యదర్శిగా నూజివీడు పట్టణానికి చెందిన బోను అవినాష్ నియమితులయ్యారు. ఈ మేరకు యువమోర్చ జిల్లా అధ్యక్షుడు నాగ సురేష్ ఆదివారం ఆయనకు నియామక పత్రం అందజేశారు. తనకు ఈ బాధ్యత అప్పగించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు చౌటపల్లి విక్రమ్ కిషోర్, యువమోర్చ జిల్లా అధ్యక్షుడు నాగ సురేష్, జిల్లా ఉపాధ్యక్షుడు బోను అప్పారావులకు అవినాష్ కృతజ్ఞతలు తెలిపారు. యువమోర్చ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అవినాష్ నియామకంపై సీనియర్ నాయకులు జి.ఆర్.కె. రంగారావు, ఎం. రాజశేఖర్, జిల్లా బీజేపీ కోశాధికారి మాటూరి రవికాంత్, పట్టణ అధ్యక్షురాలు మల్లెపూడి నాగరాణి, మాటూరి ప్రసాద్, దళిత మోర్చా నాయకులు రాజేంద్ర ప్రసాద్ మాస్టారు తదితరులు అభినందనలు తెలిపారు.

# 100 డేస్ ప్రోగ్రాం లక్ష్యంగా శత శాతం ఉత్తీర్ణత

ప్రజా భూమి ప్రతినిధి ఆగిరిపల్లి



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించాలనే లక్ష్యంతో 100 డేస్ ప్రోగ్రాం అమలు చేయాలని మంత్రి కొలుసు పార్థసారథి సూచించారు. నూజివీడులో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. హాజరు, చదువు, క్రీడలు, శానిటేషన్ అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. విద్యార్థుల ప్రోగ్రాస్‌పై నిరంతర పర్యవేక్షణ అవసరమని చెప్పారు. అవసరమైన మౌలిక సదుపాయాలు తక్షణమే అందిస్తామని తెలిపారు. తల్లిదండ్రులతో చర్చించి విద్యార్థుల చదువుపట్ల ఆసక్తి పెంచాలని సూచించారు. పబ్లిక్ పరీక్షలు పూర్తయ్యే వరకు సెలవులు మంజూరు చేయవద్దని ఆదేశించారు. ఈ సమావేశంలో నాలుగు మండలాల విద్యాశాఖ అధికారులైన ఎస్ హేబేలు, ఆనంద్ కుమార్, ప్రసాద్, జమలయ్య, సుభాషిణి, సుబ్బారావు, శ్రీను బ్రహ్మాచారి పాల్గొన్నారు.

# నేడు మన్యం బంద్ జయప్రదం చేయండి

బంద్ కి సిపిఎం సంపూర్ణ మద్దతు

ప్రజా భూమి కుక్కునూరు



పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గంలోని ఆదివాసి గ్రామాలను చేర్చాలని సిపిఎం కుకునూరు మండల కమిటీ డిమాండ్ చేసింది ఆదివారం నాడు స్థానిక సుందరయ్య ప్రజాసంఘాల కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎర్రంశెట్టి నాగేంద్రరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయాలని పోలవరం జిల్లాను ఏర్పాటు చేస్తానని చెప్పి గిరిజన జిల్లాకు పోలవరం పేరు పెట్టి పోలవరం నియోజకవర్గంలోని ఆదివాసి గ్రామాలను చేర్చకపోవడం ఏమిటని విమర్శించారు నేడు పోలవరం జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో జరిగే మన్యం బందుకు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ పాల్గొంటుందని ఈ బంద్ కు విద్యాసంస్థలు ప్రవేట్ సంస్థలు వర్తక వ్యాపారస్తులు ప్రజలు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి ఎర్నం సాయికిరణ్ మండల కమిటీ సభ్యులు మేడిపల్లి బాబు పట్ల లక్ష్మయ్య శ్యామల లక్ష్మణరావు సీతమ్మ వీరస్వామి పి రమేష్ శ్రీను మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు

# పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి.

ప్రజా భూమి ప్రతినిధి, జీలుగుమిల్లి



పోలవరం మండలం చేగొండిపల్లి , మామిడి గొంది గ్రామంలో ఆదివారం చేపట్టిన పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పాల్గొని ఐదు సం,, లోపు చిన్నపిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శాప్ డైరెక్టర్ జగదీశ్వరి మాట్లాడుతూ ఐదేళ్ల లోపు చిన్నారుల అందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఒక్క పిల్లవాడు కూడా పోలియో చుక్కలు మిస్ కాకూడదనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాన ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాల్లో, అంగన్వాడి సెంటర్లు ,బస్ స్టాండ్లు, ప్రధాన కూడలిలలో ప్రజలకు మరింత అందుబాటులో ఉండే విధంగా పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.రెండు పోలియో చుక్కలు నిండు జీవితానికి భరోసా ఇస్తుందని అన్నారు.పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసి సమాజం నుంచి పోలియోను శాశ్వతంగా నిర్మూలించేందుకు సమిష్టిగా కృషి చేద్దామన్నారు.ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించి భావితరాలకు పోలియో రహిత బంగారు భవిష్యత్తును అందిద్దామని సూచించారు . ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లు, ఆశ వర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## జగన్ పుట్టినరోజు సందర్భంగా కార్యకర్తల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



ప్రజాభూమి కుక్కునూరు

మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా వైసీపీ కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ జన్మదిన కార్యక్రమానికి పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజును ఆహ్వానించడంతో ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన లంకాలపల్లి గ్రామం నుండి తెల్లం బాలరాజును తీసుకుని వైసిపి కార్యకర్తలు జై జగనన్న అంటూ నినాదాలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముందుగా రోజానే వైసీపీ మండల అధ్యక్షుడు తాండ్ర రాజేష్ ఇచ్చిన పిలుపుమేరకు ఈ జన్మదిన వేడుకలకు భారీ ఎత్తున కార్యకర్తలు ముందుకు వచ్చారు ఈ మధ్యకాలంలో ఎన్నడూ లేని రీతిలో ఇంత భారీ ర్యాలీ నిర్వహించడంతో అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది ఈ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి అందరికీ పంచారు అనంతరం వచ్చిన వారందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల నాయకులు కే కృష్ణంరాజు కే నరసింహారాజు ఎం వెంకన్న బాబు మాగంటి శ్రీనివాసరావు మల్లెల చంటి నాయుడు మరియు ప్రతి గ్రామం నుండి వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు

# పోలియో రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

సబ్ కలెక్టర్ వినూత్న

ప్రజా భూమి ప్రతినిధి, నూజివీడు:



నూజివీడు మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్నంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వినూత్న మాట్లాడుతూ, పోలియో రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఐదు సంవత్సరాల లోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా మాత్రమే ఈ వ్యాధిని పూర్తిగా నిర్మూలించగలమని అన్నారు. తల్లిదండ్రులు ఎలాంటి అపోహలు లేకుండా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని సబ్ కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వీరయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, రోటరీ సభ్యులు యార్లగడ్డ రాజగోపాల్, బోయపాటి ముళ్ళి, మలిశెట్టి శ్రీనివాస్, మండా శ్రీను, పి.డి. వెంకటరత్నం, పి.సి.హెచ్. వెంకటేశ్వరరావు, జి. సత్యనారాయణ, ఎల్. మురళి, ఏ. నరసింహారావు, డాక్టర్ గొల్లపూడి రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య పరీక్షకు విశేష స్పందన

కంటి వైద్య పరీక్షలను ప్రారంభించిన శ్రీకాంత్ రెడ్డి



ప్రజాభూమి పులివెందుల

పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 54వ జన్మదిన పురస్కరించుకొని వైకాపా నాయకులు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షలను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సింహాద్రిపురం మండలం వైకాపా అధ్యక్షుడు దేవి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, అరవింద నాథ్ రెడ్డి, తదితర వైకాపా నాయకులు హాజరై ఉచిత వైద్య కంటి పరీక్ష కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జననేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి 54వ జన్మదిన పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా నే కాకుండా ఇతర దేశాలలో కూడా జగనన్న జన్మదిన వేడుకలు జరుపుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో ఒక పండుగ వాతావరణంలో జగనన్న జన్మదిన వేడుకలు జరిగాయన్నారు. కూటమి నాయకుల కుట్రలు ఇక చెల్లవని, ప్రతి నాయకుడు, కార్యకర్తలలో ఉత్సాహం పెరిగిందన్నారు. జగనబోయే ఎన్నికల్లో ఇదే ఉత్సాహంతో ప్రతి నాయకుడు, కార్యకర్త పనిచేసి గెలిపే ధ్యేయంగా ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. అంతకుముందుగా జగన్ జన్మదిన కేకును కట్ చేసి కార్యకర్తలకు నాయకులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రఘునాథ్ రెడ్డి, సీతారాం రెడ్డి, అంకాల్రెడ్డి, రమణారెడ్డి, ప్రసాద్ రెడ్డి ,మహేశ్వర్ రెడ్డి, సుబ్బారెడ్డి, మధుర రెడ్డి ,గోవర్ధన్ రెడ్డి, శివకుమార్ రెడ్డి, రిషికేశవరెడ్డి,దాసరి ఈశ్వరయ్య, ముల్లా బిలాల్, తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ం

## పోలియో రహిత సమాజం కోసం రెండు పోలియో చుక్కలు

ప్రజాభూమి,పులివెందుల



పోలియో రహిత సమాజం కోసం చిన్నారులకు రెండు పోలియో చుక్కలు వేయించాలని మున్సిప ల్ చైర్మన్ డా వల్లెపు వరప్రసాద్ అన్నారు. ఇస్లాం పురంలోని పాఠశాలలో 0-5 ఏళ్ల లోపు చిన్నారు లకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాని కి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ వైస్ చైర్మన్ హాఫీజ్ లు హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు . ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ మొదలు ఐదేళ్ల వయస్సు పిల్లల భవిష్యత్తు కోసం అలాగే పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం పిల్లల తల్లిదండ్రులు చుక్కల మందు వేయించేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాజశేఖరరెడ్డి, మాహీరా, జహీర్, చోటు,మాభాష వైకాపా నాయకులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేద మహిళలకు చీరలు పంపిణీ

పంపిణీ చేసిన మండల వైకాపా అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 54వ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా చేనేత ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో చీరలు పంపిణీ, కేక్ కట్ చేసే కార్యక్రమాన్ని ఆదివారం సింహాద్రిపురం లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైకాపా మండల అధ్యక్షుడు దేవి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి హాజరై జగన్ జన్మదిన కేక్ కట్ చేసి పేద మహిళ లకు,అనాథలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న జన్మదిన వేడుకలు ఒక పండుగ వాతా వరణంలో జరుపుకోవడం జరుగుతుందన్నారు. కూటమి నాయకులు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చకపోవడంలో విఫలమయ్యా రన్నారు. కూటమి ప్రభుత్వంపై ఇప్పటికే ప్రజలకు నమ్మకం పోయిందని, జగనన్న మళ్ళీ ముఖ్యమం త్రి అయితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఆయన అన్నారు. రైతులను విస్మరించిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారు అన్నారు. జననేత జగన్ అన్న ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు సుఖ సంతోషాల తో,అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో ఉండాల ని దేవుని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు బ్రహ్మానందరెడ్డి, కిషోర్ రెడ్డి, రిషికేశవరెడ్డి, నీలవర్ధన్ రెడ్డి, ముల్లా బిలాల్, రామ్మోహన్ రెడ్డి, తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# నిరుపేదల పాలిట ఆశాకిరణం జగన్

ఊడవగండ్ల గ్రామంలో ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి,పులివెందుల



ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మ దినాన్ని పురస్కరించుకొని ఊడవగండ్ల గ్రామంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షుడు డివి శశికాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉత్సాహంగా సాగింది. గ్రామంలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి, గ్రామ ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్య లో పాల్గొని వేడుకలకు మరింత శోభను చేకూర్చా రు. ఈ సందర్భంగా డివి శశికాంత్ రెడ్డి మాట్లాడు తూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిరుపేదల సంక్షే మమే లక్ష్యంగా పాలన సాగించారని అన్నారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి, రాష్ట్రంలో సామాజిక సమానత్వానికి బాటలు వేశారని కొనియాడారు. అమ్మఒడి, రైతు భరోసా, ఆరోగ్యశ్రీ, విద్యా దీవెన, వసతి దీవెన వంటి పథకాల ద్వారా కోట్లాది కుటుంబాలకు భరోసా కల్పించారని తెలిపారు. సంక్షేమ పాలనతో పాటు, పరిపాలనలో పారదర్శకత, ప్రజలకు నేరుగా లబ్ధి చేకూరే విధంగా పాలనను అమలు చేసిన నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. గ్రామస్తులు కూడా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పట్ల తమ అభిమానాన్ని వ్యక్తం చేస్తూ, ఆయన ఆయురారోగ్యాలతో ఉండి మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజ న విభాగ సభ్యులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ జన్మదిన వేడుకలు గ్రామంలో రాజకీయ ఉత్సాహాన్ని నింపుతూ, పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని కలిగించాయి.

## పోలియో రహిత సమాజం కోసం రెండు పోలియో చుక్కలు

ప్రజాభూమి, వేంపల్లె

పోలియో రహిత సమాజం కోసం చిన్నారులకు రెండు చుక్కలు పోలియో చుక్కలు వేయించాలని సిహెచ్ఓ శంకరమ్మ అన్నారు. స్థానిక పట్టణంలోని పుల్లయ్య తోట వీధిలో ఆదివారం పోలియో చుక్కల కార్యక్రమం ఉదయం 6 గంటల నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శంకరమ్మ, ఏఎన్ఎం కుమారి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిహెచ్ఓ



శంకరమ్మ మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలు పోలియో చుక్కలని, ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, పోలియో చుక్కల ద్వారా వారి ఆరోగ్యాన్ని కాపాడవచ్చని ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. తల్లిదండ్రులకు ఐదు సంవత్సరాల లోపల ఉన్న చిన్నారులకు ప్రతి ఒక్కరికి టీకాలు వేయించాలని ఆమె సూచించారు.


ప్రజాభూమి

జనరల్

11

సోమవారం 22 ,డిసెంబర్ 2025


# ఐక్యంగా సమస్యలు పరిష్కరించుకుందాం

-ఉమ్మడి జిల్లా సిరి ఏపీఎన్జీవో నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టు పరిశ్రమ శాఖ లో పనిచేస్తున్న ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను అందరూ ఐకమత్యంగా పోరాడి సాధించుకుందామని విభాగం ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు జగన్నాథ్ రెడ్డి, కార్యదర్శి విజయ్ కుమార్, కోశాధికారి చంద్రశేఖర్, వి.ఎస్.ఏ రాష్ట్ర అధ్యక్షులు బెల్లం కమ్మన్న పేర్కొన్నారు. ఆదివారం ఏపీ ఎన్జీవో సిరి అసోసియేషన్ ఆధ్వర్యంలో హిందూపురంలో సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశానికి ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పట్టు పరిశ్రమ శాఖ సంబంధించిన ఉద్యోగులు పాల్గొన్నారు. ప్రస్తుతం ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల గురించి చర్చించారు. ఉద్యోగులందరూ ఏకతాటిపై కొచ్చి సమస్యల సాధనకు కృషి చేద్దామని నిర్ణయించారు. అనంతరం ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యవర్గ కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా బాబా ఫక్రుద్దీన్, అసోసియేట్ అధ్యక్షులుగా టీవీ పార్థసారథి, ఉపాధ్యక్షులుగా డాక్టర్ లావణ్య లత, రెడ్డప్పలు ఎన్నికయ్యారు. అదేవిధంగా రాష్ట్ర కమిటీ లో కార్యదర్శిగా జి.ఎం.శ్రీనివాసులు, మహేష్ లకు స్థానం కల్పించారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు

-హిందూపురంలో పల్స్ పోలియో విజయవంతం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



చిన్నారులు పుట్టినప్పటి నుండి ఆరోగ్యంగా పెరిగేందుకు పల్స్ పోలియో చుక్కలు తప్పకుండా వేయించాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ధర్మపురం లో ఆయన ప్రారంభించారు. పట్టణంలోని ఎంపిక చేసిన పోలియో కేంద్రాల్లో చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలియో రహిత సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డనుండి ఐదేళ్ల లోపు చిన్నారులందరికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. కాగా పల్స్ పోలియో సేవల్లో బాలయేసు డిగ్రీ కళాశాల ఎన్. ఎస్.ఎస్. విద్యార్థులు నింకంపల్లి, బోయపేట, సత్యనారాయణ పేట, కసంస పేట, కోట, విద్యా నగర్ పాండురంగ, అంబేద్కర్, ఫణి నగర్, ఇందిరా నగర్ లలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాల్లో పాల్గొని 5 సంవత్సరాలు నిండిన పిల్లలకు "నిండు జీవితానికి రెండు చుక్కలు" వేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రోగ్రాం అధికారులు అశ్వర్థ నారాయణ, హరీష్ లు పర్యవేక్షించారు. చిన్నారులకు సమస్త సరిగా పోలియో చుక్కలు అందించాలని అవగాహన కల్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత సహాయకులు వీరయ్య, బాలాజీతో కలిసి పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మంజుల, నాయకులు నాని, అశ్వర్థ షబ్బీర్. అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పాట క్యాసెట్ ను ప్రారంభించిన ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని ఆయనకు సంబంధించిన పాటను మాజీ డైరెక్టర్ మరక శివకృష్ణారెడ్డి ఏర్పాటుచేసిన పాటను ఆదివారం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న పాట చాలా అద్భుతంగా ఉందన్నారు. రాష్ట్రంలో జగన్ పై అభిమానం రోజురోజుకు ప్రజలలో పెరుగుతుంద న్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాకుండా ఇతర దేశాలలో కూడాజగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పండుగ వాతావరణంలో జరుపుకోవడం జరిగిం దన్నారు. కార్యకర్తల ఉత్సాహాన్ని చూస్తూ ఉంటే చాలా సంతోషాన్ని కలిగిస్తుంది అన్నారు. 2029 లో జరిగే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ మనోహర్ రెడ్డి, మండల కన్వీనర్ సాంబశివరెడ్డి, మున్సిపల్ చైర్మన్ వర ప్రసాద్, మాజీ చైర్మన్ చిన్నప్ప, పట్టణ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కోడి రమణ ,కనక తదితరులు పాల్గొన్నారు.

# జగన్ అంటే జనం - జనం అంటే జగన్

విశ్వసనీయతకు మారుపేరు వైఎస్ జగన్మోహన్ రెడ్డి

జగన్ జన్మదిన వేడుకలు ఒక పండుగలా జరిగాయి

రక్తదానం చేసిన నాయకులు, కార్యకర్తలు

జగన్ జన్మదిన కేకును కట్ చేసిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 54వ జన్మదిన వేడుకలను జగన్ క్యాంపు కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. జగన్ జన్మదిన 54 కేజీల కేకును కౌన్సిలర్ కోడి రమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ చైర్మన్ చిన్నప్ప, రసూల్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్లపల్లె కిషోర్, రాష్ట్ర కార్యదర్శి దేరంగుల చంద్రమౌళి లు పాల్గొని ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సర్వమత ప్రార్థనలలో పాల్గొన్నారు. అనంతరం కోడి రమణ ఏర్పాటుచేసిన 54 కేజీల కేకును ఎంపీ అవినాష్ రెడ్డి కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం మెగా రక్తదాన శిబిరంలో రక్తదానం చేస్తున్న నాయకులకు, కార్యకర్తలను, ఆయన పేరుపేరునా పలకరిస్తూ వారిని అభినం దించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా కాకుండా దేశవ్యాప్తంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ప్రజాధరణ కలిగిన నాయకు డు జగన్మోహన్ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్ని కుట్రలు పన్నిన రాష్ట్ర ప్రజలు మళ్ళీ జగన్ వైపు చూస్తున్నారన్నారు. ఇచ్చిన హామీలను నెర వేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అందరికీ సక్రమంగా అందడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన పథకాలు అందక ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమం త్రి చేసుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్లు రాజశేఖరరెడ్డి, లక్ష్మీ ప్రసన్న, లక్ష్మీ భార్గవి, గుల్జార్, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి,నాయకులు కదిరియాల లక్ష్మీనారాయణ,అంబక పల్లె నారాయ ణస్వామి, చెన్నకేశవులు, అంజప్ప, వీరారెడ్డి, రమేష్ నాయుడు, పద్మనాభరెడ్డి, శ్రీరా ములు, రామ్ లక్ష్మణ్ రెడ్డి ,ప్రతాప్ రెడ్డి, కనక, రాయుడు , మోట రాజశేఖర్ , తదితర వైకాపా నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు ఆదారం.



**తల్లిదండ్రులు విధిగా పోలియో చుక్కలు వేయించాలి.**

**కాజులూరు ఎంపీడీవో రాంబాబు.**

**కాజులూరు, ప్రజాప్రజా భూమి ప్రతినిధి.**

ప్రభుత్వం 0 నుండి 5 సంవత్సరాల చిన్నారుల కోసం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసినచోట్ల చిన్నారుల నిన్ను జీవితాల కోసం తల్లిదండ్రులు ప్రతి ఒక్కరు రెండు పోలియో చుక్కలు విధిగా వేయించాలని కాజులూరు ఎంపీడీవో జె రాంబాబు కోరారు. ఈ మేరకు ఆయన మండల పరిధిలో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కేంద్రాల వద్ద పలుచోట్ల వెళ్లి చిన్నారులకు పోయేసకులు ఆయన చేతుల మీదుగా వేశారు . అలాగే పల్స్ పోలియో నిర్వహించే ప్రదేశాలలో ముందుగానే ఎంపీడీవో ఆదేశాల మేరకు ఆయా గ్రామాల్లో క్లీనింగ్ ,సానిటైజేషన్ ను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించారు. దుగ్గుదురు పిహెచ్సి పరిధిలో 27 బూతులలో 2400 పిల్లలకు, గొల్లపాలెం పిహెచ్ సి పరిధిలో 22 బూతుల నందు 1964 పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని ఈసందర్భంగా పేర్కొన్నారు.ఈసందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె. రాంబాబు మండల పరిధిలో జగన్నాధగిరి, ఆర్యవటం, గొల్లపాలెం గ్రామాల్లో పర్యటించి పల్స్ పోలియో కార్యక్రమాన్ని పరిశీలించి రాంబాబు చేతుల మీదుగా పిల్లలకు పోలియో చుక్కలు వేసారు. ప్రతి గ్రామంలో సచివాలయ సిబ్బంది, వైద్య అధికారులు, స్వచ్ఛంద సేవకులు, అంగన్ వాడి కార్యకర్తలు, ఎఎన్ఎమ్ లు,ఆశా వర్కర్ లు తదితరులు పాల్గొని విజయవంతంగా పూర్తి చేసినట్లు ఎంపీడీవో రాంబాబు పేర్కొన్నారు.

## లక్ష్మీపురం పిహెచ్సి ఆధ్వర్యంలో పల్స్ పోలియో విజయవంతం

**ప్రజాభూమి ప్రతినిధి ఏటపాక**



లక్ష్మీపురం పిహెచ్సి ఆధ్వర్యంలో పంచాయతిలో గల అన్ని సబ్ సెంటర్స్ , ప్రాధమిక వైద్యశాల , బస్టాండ్ సెంటర్ మరియు అంగన్వాడి సెంటర్స్ లో పల్స్ పోలియో విజయవంతంగా జరిగినది. లక్ష్మీపురం వైద్యాధికారులు డా.మురలీకృష్ణ ,డా.ప్రసన్నలక్ష్మి పోలియో చుక్కలు వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంబించారు. కార్యక్రమంలో హెచ్వీ , ఎంఎల్హెచ్పీలు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, అంగన్వాడి టీచర్స్ , ఆశా వర్కర్లు ,పీహెచ్సీ సిబ్బంది మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కిడ్నీ మార్పిడి బాధిత యువకుడికి యువ శెట్టి బలిజ సేవా సంస్థ ఆర్థిక సాయం



**ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట.**

కొత్తపేట – కొత్తపేట మండలం బిల్లకుర్రు శివారు శ్రీనివాసపురం గ్రామానికి చెందిన దూనబోయిన వెంకటేశ్వరావు (35) కిడ్నీ వ్యాధితో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నారు. రెండు కిడ్నీలు పూర్తిగా పాడైపోవడంతో అత్యవసరంగా కిడ్నీ మార్పిడి చేయాల్సి ఉందని వైద్యులు తెలిపారు. ఇందుకు సుమారు రూ.18 లక్షల వరకు ఖర్చవుతుందని పేర్కొన్నారు. నిరుపేద కూలీ కుటుంబానికి చెందిన వెంకటేశ్వరావు పరిస్థితిని తెలుసుకున్న కొత్తపేట మండల యువ శెట్టి బలిజ సేవా సంస్థ మానవతా దృక్పథంతో స్పందించి రూ.20,000/– ఆర్థిక సహాయాన్ని కుటుంబానికి అందించింది. మిగిలిన చికిత్స ఖర్చుల కోసం దాతలు ముందుకు వచ్చి సహకరించాలని సంస్థ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు ముషిని వెంకట రమణ, సెక్రటరీ దంగేటి సాయి, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాభూమి ప్రతినిధి కూనవరం:–** మండలంలోని వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మండలంలో మర్రిగూడెం గ్రామంలో 53 పుట్టినరోజు వేడుకను వైయస్ ఆర్ పార్టీ సీనియర్ యువత ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు చేయడం జరిగింది. మండల కేంద్రంలో కూడా రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద అలాగే ప్రతి గ్రామములోనూ ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాయం రంగమ్మ జెడ్పిటిసి గుజ్జా విజయ మాజీ వైస్ ఎంపీపీ గుజ్జా బాబు మండల ప్రెసిడెంట్ ఆలూరి కోటయ్య మహిళా సంఘం అధ్యక్షులు కొమ్మాని సునీత యూత్ ప్రెసిడెంట్ పాపారావు సురేష్ కొమ్మని వీర్రాజు గాజుల రమేష్ భరత మూర్తి ఇంటి పూర్వయ్య మాజీ సర్పంచ్ చిచ్చిడి మంజుల,యూత్ నాయకులు. బత్తుల వెంకటేష్, నోముల సత్యనారాయణ, కట్టబోయిన వెంకటేశ్వరరావు, బేత ముత్తయ్య, చిలకం లక్ష్మణరావు,నస్సూరి వెంకటాద్రి, అరవ వెంకట రామారావు,గొర్ల నాగబాబు, ముంజప్ప, గణేష్. గొర్ల నాగేంద్రబాబు, గౌరవరపు సాయి, దారా ఉదయ్ కుమార్, పెద్ద ఎత్తున మహిళలు అభిమానులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కవిసమ్మేళన నిర్వహణకు కవి "బాలార్జున"కు ఘన సన్మానం

**అమలాపురం ప్రజాభూమి ప్రతినిధి**



అమలాపురం రెడ్డి కమ్యూనిటీ హాల్ నందు జరిగిన శ్రీ శ్రీ కళా వేదిక అక్షరాలు స్వరాలు కవితోత్సవ వేడుకలలో కవి, వ్యాసకర్త, వ్యాఖ్యాత,ప్రశంసా పత్రాల రచయిత, తెలుగు భాష ఉపాధ్యాయులు బాలార్జున సత్యనారాయణ మాకే ను ఘనంగా సత్కరించారు. శ్రీ శ్రీ కళావేదిక సియిఓ కత్తిమండ ప్రతాప్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో ముఖ్య అతిథి ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాజమహేంద్రవరం ఎస్పీ కొండా నరసింహారావు ప్రశంసా పత్రం, అభినందన జ్ఞాపిక అందించి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. నూట అరవై మూడు మంది కవులు గాయ కులతో కవి సమ్మేళనం అత్యంత అద్భుతంగా ఆహ్లాదకరంగా నిర్వ హించి తన కవితా గానంతో అలరించి నందుకు తెలుగు భాషకు చేస్తున్న సేవలకు గాను బాలార్జునను ఘనంగా సత్కరించారు. ప్రతి ఏటా తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థు లలో సాహిత్య సాంస్కృతిక సౌర భాలతో కార్యక్రమాలను నిర్వహిస్తూ భాషా అభ్యున్నతికి భాషా వికాసానికి తెలుగు భాషోపాధ్యాయుడుగానే కాకుండా కవిత్వం ద్వారా సామాజిక రుగ్మతల పై కలంతో తన గళంతో సామాజిక స్పూర్తిని చైతన్య పరుస్తూ, సామాజిక అంశాలపై తనదైన శైలిలో నూతన దృక్కోణంలో విశ్లే షణాత్మక వ్యాసాల రచయితగా,స్ఫూర్తిని రగిలించే వక్తగా,సభా కార్యక్రమాలను సమర్థవంతంగా నడిపించే వ్యాఖ్యాతగా, విద్యార్థులకు నృత్యాలు,అభిన యాలు,నాటికలు, మహనీయుల పాత్రధారణలు,కళలు, సాంస్కృతికకార్యక్రమాల దర్శకుడిగా తెలుగు భాషావికాసానికి కృషి చేస్తూ జాతీయ సాహితీ, కవి సమ్మేళనాలలో తన ప్రతిభను చాటుతూ రెండు వందలకుపైగా కవితా సన్మానాలను స్వీకరించి ,రెండు వందల ఎనభైకు పైగా ప్రశంసా పత్రాలను రచించిన రచయిత గా,పలు కవితా పోటీలలో 18 సార్లు ఉత్తమ విజేతగా తన ప్రతిభతో రాణిస్తున్నారు. అనేక కార్యక్రమాలకు వ్యాఖ్యాతగా వ్యవ హరిస్తూ అలరిస్తు న్నారు.అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహిస్తూ శ్రీ శ్రీ కళావేదిక సియిఓ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా అమలా పురం అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో జాతీయస్థాయిలో తెలుగు భాషా దినోత్సవ సంబరాలను వివిధ రాష్ట్రాల నుండి 175 మంది కవులతో కవి సమ్మేళనం ఘనంగా నిర్వహించి సాహిత్య సాంస్కృతిక కార్య క్రమాలతో తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రతిబింబించే విధంగా అద్భుతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ కార్యవర్గ సభ్యులు పలువురు సాహితీవేత్తలు మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## బొబ్బర్లంకలో పల్స్ పోలియో కేంద్రాన్ని సందర్శించిన ఎంపిడిఓ

**ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట**



ఆత్రేయపురం – బొబ్బర్లంక గ్రామ హెల్త్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన పల్స్ పోలియో చుక్కల పంపిణీ కేంద్రాన్ని ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోలియో కేంద్రంలో చేపట్టిన ఏర్పాట్లను ఎంపిడిఓ పరిశీలించారు. పిల్లలకు పోలియో చుక్కలు వేయుటకు అవసరమైన నమోదు పుస్తకాలు, సిబ్బంది హాజరు తదితర అంశాలను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. చిన్నారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సిబ్బంది బాధ్యతతో పనిచేయాలని, ప్రతి అర్హత గల చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ, పల్స్ పోలియో కార్యక్రమంపై తల్లిదండ్రులకు విస్తృత అవగాహన కల్పించాలని సిబ్బందిని కోరారు. పోలియో చుక్కల ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు వివరించి, పిల్లల ఆరోగ్య భద్రత కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. పోలియో రహిత భారతదేశ లక్ష్యాన్ని సాధించేందుకు సమాజంలోని అన్ని వర్గాల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరాల శెట్టి సుబ్బలక్ష్మివెంకన్న, ఎంపీటీసీ సభ్యురాలు చల్లపూడి కుమారి, పంచాయితీ కార్యదర్శి వై. యశ్వంత్‌తో పాటు వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**రక్తదానం చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి.**

**రక్తదాన శిబిరం, దుప్పట్ల పంపిణీ, రైతులకు యూరియా, పిల్లలకు ఉయ్యాలలు, కేక్ కటింగ్ ఏర్పాటు చేసిన జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి.**

**ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట.**



కొత్తపేట – డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం, కొత్తపేట గ్రామాలలో ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముందుగా రావులపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయం వద్ద ప్రత్యేక ప్రతిభావంతుల సమక్షంలో కేక్ కటింగ్ నిర్వహించి, వారికి దుప్పట్లు, విందు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కొత్తపేట గవర్నమెంట్ ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం, రైతులకు యూరియా, కేక్ కటింగ్, పిల్లలకు ఉయ్యాలల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అమలాపురం పార్లమెంట్ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు పాటి శివకుమార్, ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చికిత్స కంటే నివారణ మేలు.

**పల్స్ పోలియో కార్యక్రమంలో డాక్టర్ చప్పిడి.**

**రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.**



చికిత్స కంటే నివారణ మేలు అని ప్రతి ఒక్కరు అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ చుక్కలు వేయించాలని హెల్త్ అవేర్ సంస్థ అధ్యక్షులు రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు కరప మండలం కరప ఎలిమెంటరీ స్కూల్ నందు తదుపరి కరప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా చప్పిడి మాట్లాడుతూ 1972లో ఈ పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభమైందని ప్రభుత్వం పూర్తిస్థాయిలో పోలియోని నిర్మూలించడం జరిగిందని 2011 –2014లో పూర్తిగా ఈ పోలియో మహమ్మారిని నిర్మూలించడంజరిగింది. అలాగే ప్రస్తుత%శీ% చికిత్స కంటే నివారణ మేలు అన్నట్టు ఈ పల్స్ పోలియో కార్యక్రమం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరంతరాయంగా జరుపుతుండటం వలన ఈ పోలియో మైలిటిస్ వ్యాధి రాకుండా కాపాడగలిగారని దీనికి ప్రభుత్వానికి మోడీ, చంద్ర బాబు, పవన్,లోకేష్ గార్లకు ధన్యవాదములు తెలియజేశారు కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ఏంజిలినా వైద్య సిబ్బంది కరప మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దేవ్ వెంకటేశ్వరరావు మహిళా అధ్యక్షులు కోన వెంకటలక్ష్మి జనసేన నాయకులు యాళ్ల పండు బిజెపి నాయకులు కొటికలపూడి దుర్గారావు, రాజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్య రక్షణకు పల్స్ పోలియో

**కార్యక్రమం పరిశీలించిన ఆర్డీఓ పి.శ్రీకర్, పర్యవేక్షించిన ఎంపీడీఓ ఏ.రాజు**



ఆలమూరు – డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం, ఆలమూరు మండలం గుమ్మిలేరు గ్రామంలో పల్స్ పోలియో టీకా కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గున్నం రాంబాబు, పిఏసిఎస్ సొసైటీ చైర్మన్ ఈదెల వీర్రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్తపేట ఆర్డీఓ పి. శ్రీకర్ పల్స్ పోలియో కేంద్రాన్ని సందర్శించి టీకా కార్యక్రమాన్ని పరిశీలించారు. చిన్నారులకు టీకాలు వేయబడుతున్న విధానం, నమోదు రికార్డుల నిర్వహణను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఒక్క చిన్నారి కూడా టీకా మిస్ కాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో భాగంగా ఆలమూరు ఎంపీడీఓ ఏ.రాజు పోలియో కేంద్రంలో జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పల్స్ పోలియో కార్యక్రమాన్ని సమిష్టి కృషితో విజయవంతం చేయాలని ఆయన సూచించారు. పిల్లల ఆరోగ్య భద్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, పంచాయతీ కార్యదర్శి కాశీ రాకేష్ కుమార్, వీఆర్వో ఎస్. వినాయకుడు, హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు.

## గౌరీదేవిపేటలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**ప్రజాభూమి ప్రతినిధి ఏటపాక**

గౌరీదేవిపేట గ్రామపంచాయతీలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు వైయస్ఆర్సిపి మండల అధ్యక్షుడు ఆకుల వెంకట రామారావు , గ్రామ కమిటీ అధ్యక్షులు కొ ం కా న ు ల న ా ర ు ప్ర కా ష్ ఆధ్వర్యంలో స్టీల్ వాటర్ బాటిల్లు , స్వీట్స్ పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కోడూరు నవీన్ కుమార్ , దారా రమేష్ , దారా రవి , ఆకుల దయాకర్ , వీరప్రకాష్ ,మల్యాలలక్ష్మణరావు , ములకలపల్లి విజయ్, కురుసం రాజశేఖర్ , దారా సూరిబాబు మల్యాల సాగర్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.





## హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోండి

**యు. కొత్తపల్లి ప్రజా భూమి**



ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలు కోల్పోకుండా దోహదపడతాయని పిఠాపురం సీఐ శ్రీనివాసరావుతెలిపారు.సిబ్బందితో కలిసి, ఉప్పాడ బీచ్ రోడ్డు వద్ద ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించడంపై అవగాహన కల్పించేందుకు హెల్మెట్ అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలు, ప్రాణరక్షణలో హెల్మెట్ పాత్ర, అలాగే ట్రాఫిక్ నిబంధనలు, సేఫ్ డ్రైవింగ్, రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలుప్రికాషనరీ మెజర్స్ గురించి వివరంగా అవగాహన కల్పించడం జరిగింది. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల్లో తలకు గాయాలు కావడం వల్లనే ఎక్కువమంది ప్రాణాలు కోల్పోతున్నారని, అందువల్ల ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరం ఉందని తెలియజేయడం జరిగింది.అలాగే ప్రజలు వినోదం కోసం మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని, కాబట్టి డ్రంక్ అండ్ డ్రైవ్ చేయరాదని, అలా చేసినట్లయితే భారీ జరిమానాలు మరియు జైలు శిక్షలు విధించబడతాయని హెచ్చరించడం జరిగింది. ఒక రోడ్డు ప్రమాదం జరిగితే గాయపడిన వ్యక్తి మాత్రమే కాకుండా, అతనిపై ఆధారపడిన కుటుంబ సభ్యుల జీవితం కూడా తీవ్రంగా ప్రభావితమవుతుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.కావున వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ పూర్తి జాగ్రత్తలు పాటించాలని, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని, డ్రైవింగ్ లైసెన్స్ వాహన ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు.

## విద్యార్థులు ఒత్తిడిని జయించాలి

**అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి.**

**విద్యార్థులు గ్రీవెన్స్ సెల్లో మంత్రి సుభాష్**

**రామచంద్రపురం, ప్రజా భూమి ప్రతినిధి.**



రామచంద్రపురంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదివారం విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా గ్రీవెన్స్ సెల్ నిర్వహించారు. శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు కళాశాల ప్రాంగణంలో జరిగిన విద్యార్థుల గ్రీవెన్స్ సెల్ కువివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు తమ విద్యా సంబంధిత సమస్యలు, ఫీజులు, స్కాలర్‌షిప్‌లు, హాస్టల్ వసతులు, ఉద్యోగ అవకాశాలు, ఫీజు రియంబర్స్మెంట్, హాస్టల్లో త్రాగునీటి సమస్యలు, బస్సు సౌకర్యం తదితర అంశాలపై వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ ప్రతి సమస్యను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర అభివృద్ధికి మూలాధారమని, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని తెలిపారు. అవసరమైన చోట విధానపరమైన మార్పులు కూడా చేపడతామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా విద్యార్థుల ఒత్తిడిని జయించి , అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ పేదరికం కారణంగా ఏ ఒక్కరు చదువుకు దూరం అవ్వకూడదనే ఉద్దేశంతో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. విద్యకు సంబంధించి ఏ సమస్య ఉన్న తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులకు సీడాప్ ద్వారా ఉచిత వసతి భోజనం కల్పించి శిక్షణ ఇస్తామని జేడీఎం కిరణ్ మంత్రి కు తెలియజేశారు. ఈ అవకాశాన్ని అమలాపురం, కాకినాడ, రాజమండ్రి, సామర్లకోట, ముమ్మిడివరం ప్రాంతాల వారు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి రఘువీర్, ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ పేపకాయల భాస్కరరావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రామకృష్ణ, స్కిల్ డెవలప్మెంట్ అధికారి హరి, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవెల్లి శివ, ఉపాధి ప్రాజెక్ట్ డైరెక్టర్ రామ్ కుమార్, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజమే ప్రభుత్వం లక్ష్యం.

**పోలియో మహమ్మారిని తరిమికొడదాం.**

**రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ పిలుపు**

**రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.**

రాష్ట్రంలో పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం పల్స్ పోలియో కార్యక్రమాన్ని అమలు చేస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు.



ఐదేళ్లలోపు వయస్సు గల ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం రామచంద్రపురంలోని పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జరిగిన జాతీయ పల్స్ పోలియో నిర్మూలన కార్యక్రమంలో పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూపోలియో ఒక ప్రమాదకరమైన వ్యాధి అయినప్పటికీ, సమయానికి పోలియో చుక్కలు, టీకాలు వేయించడం ద్వారా పూర్తిగా నివారించవచ్చని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు తదితర ప్రాంతాల్లో 38,267 పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.తల్లిదండ్రులు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా తమ 5 సంవత్సరాల లోపు పిల్లలను దగ్గరలోని పోలియో కేంద్రాలకు తీసుకువెళ్లి టీకా వేయించాలని కోరారు. అలాగే 22,23 తేదీల్లో ఇంటింటికి వెళ్లి ఆరోగ్య సిబ్బంది, వాలంటీర్లు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి సూచించారు.పోలియో రహిత రాష్ట్రం మన అందరి బాధ్యత అన్నారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయడం ద్వారా ఆరోగ్యవంతమైన భవిష్యత్తును అందిద్దామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి తండ్రి సత్యం, మున్సిపల్ చైర్పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ రాజు, ఐసిడిఎస్ సిడిపిఓ వరహాలక్ష్మి, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవల్లి శివ, డాక్టర్ సుధీర్, కౌన్సిలర్ పాలపర్తి శ్వేతా పావని, గొల్లపల్లి కృష్ణ, బక్కి రవీంద్ర, అల్లం శ్రీనివాస్, సంపత్ సత్యనారాయణ, కూటమి పార్టీ నాయకులు, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677

## పోలియో రహిత భారత్ చేద్దాం



**వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ రెడ్డి**
**ఆరోగ్య అధికారి డిఎన్ వెంకటేశ్వర్లు**
**ప్రజాభూమిప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ**

తిరుపతి జిల్లా బి ఎన్ కండ్రిగ మండలంలో భారతదేశము నుండి పోలియో జబ్బును తరిమికొట్టాలని పల్స్ పోలియో జాతీయ కార్యక్రమం డిసెంబర్ 21 వ తారీఖున దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతున్నదిఅందులో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రము బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో 30 పోలియో కేంద్రాల ద్వారా మండలంలోని గ్రామాలలో పోలియో కేంద్రంలోని ఏర్పాటు చేసి పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరంలోపు పిల్లలందరికీ రెండు చుక్కలు పోలియో మందు అందించారు. అంతేకాకుండా22, 23వ తారీఖున ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు మండలంలోని ప్రతి ఇంటికి తిరిగి పోలియో కేంద్రం నందు వేసుకొనని పిల్లలకు ఇంటి వద్ద వేయడం జరుగుతుంది. అలాగే ఇటుక బట్టీలు, భవన నిర్మాణాల వద్ద, వలస వచ్చిన వారు, సుదూర ప్రాంతాలలో, మారుమూల ప్రాంతాల్లో నివసించే పిల్లలందరికీ కూడా ఈ పోలియో చుక్కలు వేయించబడుతుంది వైద్య అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ సుధాకర్ నాయుడు, మహిళా అధ్యక్షురాలు ఉషారాణి బుచ్చినాయుడు కండ్రిగ ఉపసర్పంచ్ రాజా , సమన్వయ కమిటీ చైర్మన్ ముని సుబ్బయ్య పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేయడమైనది. ఈ కార్యక్రమము ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ రెడ్డి డాక్టర్ ఉదయ్ కుమార్, ఆరోగ్య అధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆరోగ్యశాఖ, శిశు సంక్షేమ శాఖ, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.ద

## సమాజంలో పోలియో లేకుండా చేద్దాం!

**– మిన్నల్ రవి,భగత్**

**ప్రజాభూమిప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్**



చిన్నపాటి నిర్లక్ష్యానికి పోలియో వంటి ప్రాణాంతక వ్యాధి బారిన పడకుండా చిన్నారులను రక్షించి, పోలియో రహిత సమాజంగా తీర్చిదిద్దడానికి పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొనాలని తెలుగుదేశం పార్టీ నాయకులు మిన్నల్ రవి, గాజుల భగత్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పోలియో రహిత రాష్ట్రంగా తీర్చిదిద్ది మంచి లక్ష్యంతో, చిన్నారుల ఆరోగ్య భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పల్స్ పోలియో కార్యక్రమాన్ని చంద్రబాబు నాయుడు తను అధికారంలో ఉన్న ప్రతీసారి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరుకుంటున్నాను.ఇది ఒక సామాజిక ఉద్యమంగా చంద్రబాబు నాయుడు పాలనలో కొనసాగుతుందని, గత ఐదు సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి పాలనాకాలంలో ఎప్పుడూ కూడా పల్స్ పోలియో కార్యక్రమాన్ని చేపట్టిన దాఖలాలు లేవని గుర్తు చేశారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘం, 18 వ వార్డు సచివాలయ పరిధిలో పసి పిల్లలకు పోలియో చుక్కలు వేసే పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆదివారం నుండి మంగళవారం వరకు మూడు రోజులపాటు పల్స్ పోలియో కార్యక్రమం జరుగుతుందని, కాబట్టి తల్లిదండ్రులు ఎవరూ మిస్ కాకుండా తమ పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించడం మరచిపోవద్దని విన్నవించారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకులు సయ్యద్ చాంద్ బాషా,గాజుల భగత్,నూర్ మహమ్మద్, భరత్,కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో అలరించిన శివ నాట్య కళా నిలయం

**భరతనాట్య ప్రదర్శనలు**




**ప్రజాభూమిప్రతినిధి – తిరుచానూరు**

స్థానిక శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం సాయంత్రం నిర్వహించిన శివ నాట్య కళా నిలయం తిరుచానూరు ఆధ్వర్యంలోని భరతనాట్య నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.శ్రీమతి సంధ్య శిష్యులు ప్రదర్శించిన సంప్రదాయ భరతనాట్య నృత్యాలు కళాభిమానులను మంత్ర ముగ్ధులను చేశాయి.ఈ కార్యక్రమంలో ప్రార్థన పాట తాండవ గణపతి, మూషిక వాహన, పుష్పాంజలి, శబ్దం, జగడపు మహాగణపతి, రావే! కోడల జతీశ్వరం, శ్రీమన్నారాయణ, నటేష్ కౌత్యం, తిరు తిరు జవరాల, శ్రీ విష్ణు రాజం భజే, ఒకపరి ఒకాపరి వంటి నృత్యాంశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ నృత్య ప్రదర్శనల్లో రంజిత్, వినోద్, యువశ్రీ, మహాలక్ష్మి, తనయ, యువవధృతి, తన భవిష్య, చంద్రి, మోక్షశ్రీ, తేజేష్, భాను కార్తికేయ, అక్షయ, పండిత, ధన్విక, చాతుర్య, చైత్రిక, యక్షిత తదితర చిన్నారులు పాల్గొని తమ ప్రతిభతో ప్రేక్షకులను అలరించారు.అనంతరం ప్రతిభ కనబరిచిన చిన్నారులను శిల్పారామం ఏ.వో. బి. సుధాకర్, ఏఈ రాధాకృష్ణ సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. కార్యక్రమం చివర్లో నిర్వాహకులు గురువులకు, కళాకారులకు, ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రక్త మోడుతున్న రహదారులు

**శ్రీకాళహస్తి శ్రీ సిటీ రహదారిలో నిత్యం ప్రమాదాలు**
**ప్రజాభూమిప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ**



తిరుపతి జిల్లా బి ఎన్ కండ్రిగ మండలంలోని నెరిణి కండ్రిగ మలుపు వద్ద శ్రీకాళహస్తి%–%శ్రీసిటీ ప్రధాన రహదారి తీవ్ర ప్రమాదాలకు కేంద్రంగా మారింది. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా రహదారిపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. అదేవిధంగా నిత్యం భారీ వాహనాల రాకపోకల వల్ల ఈ గుంతలు మరింత విస్తరించాయి. ప్రత్యేకంగా రాత్రి వేళల్లో రహదారిపై సరైన లైటింగ్ లేకపోవడంతో ద్విచక్ర వాహనదారులు గుంతలను గమనించలేక ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ క్రమంలో ఇటీవల ఒక ద్విచక్ర వాహనం గుంతలో పడిపోవడంతో వాహనదారుడు గాయపడిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించారు.ఈ రహదారిలో తరచూ జరుగుతున్న ప్రమాదాలపై ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి రహదారి మరమ్మతులు చేపట్టాలని, కోరుతున్నారు.

## హైకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో క్లబ్‌పై పోలీసుల తనిఖీలు

**ప్రజా భూమి ప్రతినిధి ఆగిరిపల్లి**



ఆగిరిపల్లి మండల పరిధిలోని మ్యాంగో రిక్రియేషన్ క్లబ్‌లో హైకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో కార్యకలాపాలు కొనసాగుతున్నట్లు సమాచారం అందడంతో జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు పోలీసులు తనిఖీలు నిర్వహించారు.ఈ మేరకు నూజివీడు డీఎస్పీ ప్రసాద్ ఆధ్వర్యంలో టౌన్, రూరల్ సీఐలు మరియు ప్రత్యేక బృందాలు క్లబ్‌పై రైడ్ చేపట్టాయి. క్లబ్ ప్రాంగణంలో పేకాట ఆడుతున్నట్లు అనుమానం రావడంతో లోతైన తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.తనిఖీల సమయంలో కొందరు వ్యక్తులు, వాహనాలను పోలీసులు అదుపులోకి తీసుకొని పంచనామా నిర్వహిస్తున్నారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు పరిశీలన అనంతరం వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి 54 వ జన్మదిన వేడుకలు

**ప్రజాభూమిప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ**



తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలో వైఎస్ఆర్సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు కే. మణి నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని భారీ కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం, స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం నందు రోగులకు బ్రెడ్లు పళ్ళు పంచారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కే. మణి నాయుడు మాట్లాడుతూ, వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలకు అమలైన సంక్షేమ పథకాలు చిరస్మరణీయమని, ఆయన నాయకత్వం పార్టీ కార్యకర్తలకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల ప్రధాన కార్యదర్శి జొన్నల గోపాల్ రెడ్డి, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఉగ్గుముడి గురునాథం, ఆర్టిఏ విభాగం నాయకులు రవి రెడ్డి, అజయ్ రెడ్డి, జై చంద్ర నాయుడు, మండలంలోని ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీసెస్, సి ఎస్ ఐ చర్చి సభ్యులకు దుప్పట్లో చీరలు పంపిణీ

**ప్రజాభూమిప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్**




శ్రీకాళహస్తి పట్టణంలోని బృందమ్మ కాలనీలో యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీస్ సంస్థ అధ్యక్షులు, సభ్యులు బృందమ్మ కాలనీ నందుగల సి ఎస్ ఐ చర్చి వద్ద ప్రార్థనలు హాజరై అక్కడ ఉన్నటువంటి నిరుపేద భక్తులకు, చర్చి నిర్వాహకులకు ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారికి యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీస్ సంస్థ తరపున దుప్పట్లు, చీరలు పంపిణీ కార్యక్రమం చేసారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు సేవలందించడానికి ఎస్ సంస్థ ఎల్లవేళలా ముందడుగులో ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు షరీఫ్, అభిలాష్, నారాయణ, ప్రదీప్ కుమార్, లలిత ,తేజ చంద్రకాంత్ ,రాజా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు ప్రశంసనీయం

**బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్**
**ప్రజాభూమిప్రతినిధి – శ్రీకాళహస్తిటౌన్**



శ్రీకాళహస్తిలో గత ఏడు రోజులుగా జీడ్పి బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న బేసిక్ స్కౌట్స్ మాస్టర్ల శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కూడా చిన్న తనంలో స్కౌట్ విద్యార్థి అని, చాలా సార్లు తిరుమలకు స్కౌట్స్ తరపున వెళ్లి శ్రీవారికి సేవలు అందించినట్లు చెప్పారు. స్థానికంగా తన మిత్రుడు రమేష్ సారధ్యంలో సేవాకార్యక్రమాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ చురుగ్గా పాల్గొంటున్నారని ప్రశంసించారు. అలాగే ప్రస్తుతం శిక్షణ పొందిన స్కౌట్ మాస్టర్లు వారి పాఠశాలలోని విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని కొరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రైనింగ్ కమీషనర్ జి. వెంకటేశ్వర్లు, ఇంచార్జి కార్యదర్శి జి. విజయ్ కుమార్, స్కూల్ గేమ్ జిల్లా కార్యదర్శి కిషోర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, స్కౌట్ మాస్టర్లు సత్యనారాయణ, మణి, షేక్ అజారుద్దీన్, మహేంద్ర, మణికంఠ, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమంలో గాలి మురళి నాయుడు

**ప్రజాభూమిప్రతినిధి – తొట్టంబేడు**



తొట్టంబేడు మండలం కొణతనేరి గ్రామపంచాయతీలో మొదటి విడత పల్స్ పోలియో కార్యక్రమంలో గాలి మురళినాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు,శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనల మేరకు చిన్నపిల్లల జీవితానికి ఐదు సంవత్సరాలలోపు పిల్లల నిండు జీవితానికి రెండు చుక్కలు అని అన్నారు. కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో ప్రజా సేవలో తరిస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు గోగినేని భాస్కర్ నాయుడు , చిన్నపిల్లలకు రెండు చుక్కలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ అమ్మణమ్మ,సువార్త,కొణతనేరి అంగన్వాడీ టీచర్ గాలి దివ్యభారతి,అరుణ,సంధ్య ఆశా వర్కర్,గాలి సుధాకర్ నాయుడు, వసంతం ప్రకాష్ నాయుడు,గాలి బాలాజి, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల ఆరోగ్య భవిష్యత్తుకు పల్స్ పోలియో రెండు చుక్కలు

**కోపరేట్ టౌన్ బ్యాంకు చైర్మన్ ఖాదర్ భాష**
**ప్రజాభూమిప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్**



పోలియో వంటి ప్రాణాంతక వ్యాధిని పూర్తిగా నిర్మూలించడంలో పల్స్ పోలియో కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోందని, ప్రతి తల్లిదండ్రుడు తమ 5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోపరేట్ టౌన్ బ్యాంకు చైర్మన్ ఖాదర్ భాష కోరారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రజలందరూ సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖాదర్ బాషా, అస్మత్ టిడిపి నాయకులు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా జగనన్న జన్మదిన వేడుకలు

**ముఖ్య అతిథిగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి**
**ప్రజాభూమిప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్**



శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీ (ఎస్టీ కాలనీ )నందు జగనన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి ని ఆహ్వానించి వారిచే కేక్ కట్ చేసి పండ్లు వితరణ కార్యక్రమం నిర్వహించారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు శ్రీకాళహస్తి స్వామి, అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బావులూరు అంకయ్య, శ్రీకాళహస్తి మండల ఉపాధ్యక్షులు మావిళ్ళపల్లి వెంకటేష్ నాయుడు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పసల కృష్ణయ్య, మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, సిల్వనురూ రాజారెడ్డి, ఐ టీ జనరల్ సెక్రెటరీ వేదంశివ, రవి, వసంత్, కాలనీవాసులు తులసి రాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పల్స్ పోలియో..



**ప్రజాభూమి ప్రతినిధి కూనవరం**

మండలంలోని కుటూరు టూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 0టి5 ఇయర్స్ చిల్డ్రన్స్ కి పోలియో చుక్కలు వేయడం జరిగింది ఈ రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో సుమారు 1723 మంది పిల్లలకు, 280 మంది సిబ్బంది ద్వారా ఈ పోలియో చుక్కలు వేయడం జరిగింది,60 బూతులు ద్వారా 0–5 పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడం జరిగింది అదేవిధంగా హైరిస్క్ గ్రామాలైన కన్నాపురం, రామచంద్రపురం, గండి కొత్తగూడెం, టేకులోద్ధి, మరియు గుట్టలలో గలకొండ రెడ్డి గ్రామాల్లో కూడా పోలియో చుక్కలు వేయటం జరిగింది, ఈ కార్యక్రమాన్ని గ్రామ బస్టాండ్ దగ్గర గౌరవ సర్పంచ్ హేమంత్ ప్రారంభించారు. కొండ్రాజు పేట గ్రామంలో గౌరవ ఎంపీపీ పాయం రంగమ్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్.శ్రీనివాస్ మూర్తి దొర,డాక్టర్. రాజీవ్,ఏ. రవి టీడీపీ నాయకులు, ఎంపీడీవో సత్యనారాయణ, సిడిపిఓ ఆరోగ్య సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచ్చిల రవి ఆధ్వర్యంలో జగన్ జన్మదిన వేడుకలు

**అమలాపురం ప్రజాభూమి ప్రతినిధి**



వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జల్లా వైసీపీ సీనియర్ నాయకుడు ఉచ్చిల రవికుమార్ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజి గిరి కిసర మండలం నాగారం అంబేద్కర్ చౌరస్తా లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. అభిమానుల మధ్య కేక్ కట్ చేసి వృద్ధులకు పాలు పండ్లు పంపిణీ చేశారు.ఈకార్యక్రమం లో ఉచ్చిల రవి, మేడ్చల్ అధ్యక్షులు సురేష్ రెడ్డి, బీజేపీ లీడర్ బై రెడ్డి మల్లా రెడ్డి, సోమన్న, బిల్డర్ సి హెచ్ విజయ్ కుమార్, యాకోబు, నందు స్వామి, గుబ్బల శ్రీనివాస్, నాగయ్య, ఉచ్చిల వినయ్, జక్కరయ్య, నరేష్ రాజు, పల్లె కృష్ణ, కడలి గోపాల కృష్ణ, పెనుమాల రవి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు ,

## పార్టీలో అభివృద్ధికి పాటు పడదాం.



**జనసేనపార్టీ ఇంచార్జి పోలిశెట్టి.**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ అభివృద్ధికి మనమంతా పవన్ కళ్యాణ్ సిద్దాంతాలనతో ఆయన పిలుపు మేరకు పార్టీ అభివృద్ధికి పనిచేద్దామని రామచంద్రపురం జనసేన పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ అన్నారు. మేయర్ కు రామచంద్రపురం పార్టీ కార్యాలయంలో ఆయన మంగళగిరిలో జరగనున్న పదవి– బాధ్యతపై జరిగే సమావేశంపై జనసేన జెనసేన శ్రేణులుతో సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ మంగళగిరిలో జరగబోయే "పదవి – బాధ్యత" కార్యక్రమం పై మాట్లాడుతూ జనసేన పార్టీ రాష్ట్ర వ్యాప్త అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా అధినేత , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ జనసేన నాయకులను ఉద్దేశించి ప్రసంగించి పార్టీ భవిష్యత్తు ప్రణాళికలు కార్యకర్తల సంక్షేమం ,రాబోయే స్థానిక ఎన్నికల వ్యూహాల్ని తెలియజేస్తారని వాటి పట్ల మనం అవగాహన పొంది పార్టీ ఆశయాలను కార్యాచరణ రూపంలో స్థానికంగా ఆచరించి జనసేన పార్టీ అభివృద్ధికి తోడ్పడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## వరదయ్యపాలెంలో మాజీ సీఎం జన్మదిన వేడుకలు

**ఘనంగా జరిపిన వైసీపీ శ్రేణులు**
**ప్రజాభూమిప్రతినిధి – వరదయ్యపాలెం**



తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని మహానేత స్వర్గీయ డా.వై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం నందు సత్యవేడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నూకతోటి రాజేష్ ఆదేశాల మేరకు,మండల పార్టీ అధ్యక్షులు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ దేవాంగ కార్పొరేషన్ అధ్యక్షులు తిలక్ బాబు మాట్లాడుతూ ఈ రోజు జనం మెచ్చిన జగనన్న జన్మదినాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పండగ వాతావరణం నెలకొంది అదేవిదంగా మండలంలో అయన జన్మదినా నా పేద ప్రజలకు దుప్పట్లు పంపిణి చేయడం చాలా ఆనందం వ్యక్తం అవుతుంది అని అయన అన్నారు. తదుపరి ఎంటెక్ బాబు మాట్లాడుతూ ప్రజలు రాముడు పాలనానుండి రావణాసురుడు పాలనలో ఉన్నారని గడిచిన రోజులు నరకవేదనతో ఉన్న ప్రజలకు మాజీ ముక్యమంత్రి జగనన్న జన్మదిన వేడుకలు ఈ ఒక్క రోజు ఓ పండగలా జరుగుతుంది అని ప్రజలు అభిప్రాయ పడుతున్నారని అయన అన్నారు. మునుముందు రాష్ట్రా ప్రజలకు ప్రజా నాయకుడు జగనన్న ప్రజల మధ్యకు వస్తారని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. తదుపరి మండల అధ్యక్షులు నాయుడు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజానాయకుడు జనం మెచ్చిన జననేత జన్మదిన మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు ఇలా అందరు తరలి జగనన్న జన్మదిన వేడుకను పండగలా మండలం లో జరుపుకోవడం నా చాలా ఆనందం వేస్తుంది అని మరియు పేద ప్రజలకు దుప్పట్లు మరియు అన్నదానా కార్యక్రమం చేయడం ఇంకా ఆనందాన్ని ఇచ్చింది అని అయన అన్నారు.ప్రజానాయకుడు మాజీ ముఖ్యమంత్రి జగనన్న ఇలానే మరెన్నో జన్మదిన వేడుకలు ఆదేవుళ్లను కురుంటున్నానని అయన ఈ సందర్బంగా కొనియాడారు.తదుపరి కార్యక్రమంలో సుమారు 500 పేదలకు దుప్పట్లు అన్నదానం మండలం నాయకులు కార్యకర్తల నడుమ వితరణ చేసారు. కార్యక్రమంలో మండల నాయకులుఎంపీపీ దామోదర్ రెడ్డి రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ తిలక్ బాబు సత్యవేడు సోషల్ మీడియా కో అర్డినేటర్ శోభన్ యాదవ్, మండల అధ్యక్షులు నాయుడు దయాకర్, వైస్సార్సీపీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ రెడ్డి ఎంటెక్ బాబు, పెద్దిరెడ్డి మల్లికార్జున రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి ఓడూరు ఉజ్జ్వల్ రెడ్డి చిలమత్తూరు భాస్కర్ రెడ్డి నాని రెడ్డి చిన్న మండల ఎస్ సి సెల్ అధ్యక్షులు రెడ్డి హరి రెడ్డి మరదవాడ శివ బి సి సెల్ అధ్యక్షులు మునిశేఖర్ యాదవ్ మురళి రెడ్డి జిల్లా ఎస్ సి సెల్ ఉప అధ్యక్షులు తొండూరు సర్పంచ్ రమణయ్య బీసీ నాయకులు వైసీపీ మండల కార్యదర్శి తొండూరు దీనిష్ సుబ్రహ్మణ్యం యాదవ్ మండల సోషల్ మీడియా కో కన్వీనర్ బత్తులవల్లం గజేంద్ర రాచకండ్రిగ రమేష్ చిలమత్తూరు విజయ్ లోకేష్ కుమార్ కాంబాకం చర్పంచ్ దీపా నరేంద్ర సునీల్ వినోద్ యాదవ్ సిద్దిక్ దుడ్డు వేణు వెంకటేష్ ముస్లిం మైనారిటీ కన్వీనర్ అబ్దుల్ చంద్రారెడ్డి శివ రెడ్డి గజేంద్ర సుబ్రహ్మణ్యం రెడ్డి చేదులుపాకం బి సి నాయకులు సురేష్ రెడ్డి శేఖర్ మరియు మండల వైసీపీ ప్రధాన నాయకులు కార్యకర్తలు పాలొన్నారు